# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 24, 2015

**TUESDAY, THE 24th MARCH, 2015**

14వ శాసన సభ 4వ సమావేశం, వాల్యూం-8 నంబరు-1

**14TH L.A. IV SESSION, VOL-8 NO.-1**

శక సంవత్సరం-1936, చైత్రం-4

**4- Chaitra, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : పన్నెండవ రోజు )**

**మంగళవారం, మార్చి 24, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం–తిరస్కృతి<br>(పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి) | ..... | 5 |
| 3. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానాలు<br>మరియు సభా కార్యక్రమం | ..... | 6–26 |
| 4. | ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట | ..... | 26 |
| 5. | 338వ నిబంధనపై చర్చ | ..... | 27–89 |
| 6. | ఆర్థిక ప్రతిపాదనలు | ..... | 90 & 91 |
| 7. | సభ వాయిదా – (మ.2 గంటల 48 ని.లకు ) | ..... | 91 |

**<u>అనుబంధం</u>**

I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(81–136)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 4వ సమావేశం

## మంగళవారం, 24వ తేది మార్చి, 2015

* * *

**(సభ ఉదయం సమయం గం.09.00లకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

**వాయిదా తీర్మానం**

**మిస్టర్ స్పీకర్ః పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని శ్రీ ఎస్.అమరనాథ్‌రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

Let us go to the Question Hour.

(ఈ సమయంలో వైఎస్సార్‌సీపీ సభ్యులందరూ, ఒక్కసారిగా తమ తమ స్థానాల్లోనే లేచి నిలబడి 'సార్, important issue sir, ప్రతిపక్షాన్ని సభలో లేకుండా చూసి రూ.1000 కోట్ల పన్నుల భారాన్ని ప్రజలపై వేశారు. ముఖ్యమంత్రిగారు కరెంటు ఛార్జీలను పెంచబోమని చెప్పి, విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని ప్రభుత్వం కూడా అంగీకరించింది' అంటూ తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించవలసిందిగా గౌరవ సభాపతిని కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి)ః అధ్యక్షా, మన శాసనసభ సమావేశాలు జరిగే సందర్భంలో విద్యుత్ ఛార్జీల గురించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెగ్యులేటరీ కమీషన్ ఇచ్చిన దానిని ప్రభుత్వం కూడా అంగీకరించింది. **The Government is going to give a statement after Question Hour.**

('ఒక్క రూపాయి కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పారు' అంటూ 'విద్యుత్ ఛార్జీల పోటు, పేద ప్రజలపై వేటు', ' పెంచిన విద్యుత్ ఛార్జీల మోత తగ్గించాలి', 'ప్రజలపై విద్యుత్ కోతల పిడుగులు,

మీ అథఃపాతాళానికి అడుగులు', 'కరెంటు ఛార్జీల భారం, పేద బ్రతుకుల ఛిద్రం' అని రాసివున్న ప్లకార్డులను పట్టుకుని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, ఒక్క రూపాయి కరెంటు ఛార్జీలు పెంచమన్నారు.

మిస్టర్ స్పీకర్ః శ్రీధర్‌రెడ్డిగారూ ప్లీజ్, దయచేసి వినండి. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడం జరిగింది. క్వశ్చన్ అవర్ తరువాత దానిపైన స్టేట్‌మెంట్ ఇస్తామని మంత్రిగారు మాట్లాడారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

Let us go to the Question Hour. Question No.652, Minister for Irrigation.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిన దానిని తిరస్కరించిన తరువాత దాని మీద చర్చ లేదండి. దయచేసి మీరందరూ తెలిసిన వాళ్లు. Adjournment Motion reject అయిన తరువాత, క్వశ్చన్ అవర్ తరువాత, గవర్నమెంటు స్టేట్‌మెంట్ ఇస్తామన్న తరువాత మాట్లాడేది ఏమి ఉంటుంది?

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి కూర్చోండి. Minister for Irrigation.

**ప్రశ్న నెం.652 (91)** **డా. దేశాయ్ తిప్పారెడ్డి ఎమ్మెల్యే,**

**గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) రాష్ట్రంలోని అనేక నదులు, కాలువలు, చెరువులు ఆక్రమణకు, అన్యాక్రాంతానికి గురవుతున్నాయన్న విషయం వాస్తవమేనా; అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న, తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

ఆ) మదనపల్లిలోని కోమటివాని చెరువు, బహుద కాలువ, కురువంక, ఇంకా అనేక అట్టి నీటి వనరులు ఆక్రమణకు గురయ్యాయా ;

ఇ) అట్టి ఆక్రమణలను గుర్తించి, వాటిని ఖాళీ చేయించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు) :**

అ) అవునండీ, కొన్ని చిన్నతరహా సాగునీటి చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. ఆక్రమణలు మా దృష్టికి వచ్చినప్పుడు వాటిని రెవెన్యూ, పోలీసు శాఖల సహాయంతో తొలగించడమవుతున్నది.

ఆ) అవునండీ, కోమటివాని చెరువు, బహుద కాలువ, కురువంక ఆక్రమణాలకు గురయ్యాయి.

ఇ) రెవెన్యూ శాఖ సహకారంతో కోమటివాని చెరువులో ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది. మదనపల్లి పట్టణం నుండి ప్రవహిస్తున్న బహుద కాలువ, కురువంక పొడవున ఆక్రమణలన్నింటినీ గుర్తించవలసిందిగా రెవెన్యూ అధికారులను కోరడమయింది. రెవెన్యూ, పోలీసు శాఖ అధికారుల సహాయంతో తొలగింపు ప్రక్రియను పూర్తి చేయడమవుతుంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. మీకు నిబంధనలు అన్నీ తెలుసు. The Government is prepared to give a statement. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. మీరు అడిగిన సమస్యపైన ప్రభుత్వం క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తుంది. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు clarification అడగవచ్చు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీ జ్యోతుల నెహ్రూ:(మైకు లేకుండా) క్లారిఫికేషన్ ఇవ్వమనండి సార్.
మిస్టర్ స్పీకర్: దీనిపై క్లారిఫికేషన్ ఏమి ఉంటుంది?

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మీకు తెలిసీ ఇట్లా అంతరాయం కలిగిస్తే చెప్పలేను. మీకు తెలిసే చేస్తున్నారు ఇది కరెక్ట్ కాదు. దయచేసి కూర్చోండి.

(తగ్గించాలి పెంచిన కరెంటు ఛార్జీలు వెంటనే– తగ్గించాలి అంటూవైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాలు.)

ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, Legislative Affairs, Minister మాట్లాడిన తరువాతైనా మీరు కూర్చోవాలి. దయచేసి కూర్చోండి, ఎజెండాను నడవనివ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

ప్లీజ్ దయచేసి కూర్చోండి. Please go back to your seats. ఎంజెడాకు నష్టం కలిగిస్తే, అందరికీ నష్టం జరుగుతుంది. మీరు కనుక అంతరాయం కలిగిస్తే ఎజెండాకు నష్టం, మీరు లేవనెత్తిన అంశంపై, నెహ్రూ గారూ,మీరడిగిన అంశంపైన ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. క్వశ్చన్ అవర్ తరువాత, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీ డౌట్స్ మీరు అడగవచ్చు, మీ సూచనలు మీరు చెయ్యవచ్చు, మీ అనుమానాలు మీరు చెప్పవచ్చు. దానికి సమాధానం ప్రభుత్వం చెబుతుంది. ఇంకా ఏమి కావాలి చెప్పండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

అవును, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత అడగండి. ప్లీజ్ ఇది కరెక్టు కాదు. Please go back to your seats.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

మీ అవకాశాన్ని మీరు పోగొట్టుకుంటున్నారు, కరెక్టు కాదు, దయచేసి కూర్చోండి. స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి.

శ్రీ జ్యోతుల నెహ్రూః(మైకు లేకుండా, పోడియం వద్ద నిలబడి ) అధ్యక్షా, మాకు చర్చకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి.

శ్రీ జ్యోతుల నెహ్రూః(మైకు లేకుండా, పోడియం వద్ద నిలబడి ) అధ్యక్షా, స్టేట్‌మెంట్‌తో సరిపోదండి.

మిస్టర్ స్పీకర్‌ః నెహ్రూ గారూ స్టేట్‌మెంట్ మీద మాట్లాడడానికి ఎంతవరకు అవకాశాలు ఉంటాయో అంతవరకు ఇస్తాం. అందుకనే కదా మీరు అడగగానే స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. Please go back to your seats. ఎంతవరకు స్కోప్ ఉంటుందో అంతవరకు ఇద్దాం. నేను కొత్తగా సృష్టించేది కాదు కదా. అనేక సాంప్రదాయాలు ఉన్నాయి. దాని ప్రకారం చేద్దాం. వెళ్లండి దయచేసి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

నెహ్రూగారు, మీరు మొదటిసారి వచ్చిన వాళ్లకి చెప్పాలి కానీ, మీరు మొదటిసారి కాదు. స్టేట్‌మెంట్‌లపై ఎంతవరకు చర్చ జరగాలో మీకు తెలుసు, అంతవరకూ చర్చ చేద్దాం. దయచేసి కూర్చోండి. స్టేట్‌మెంట్ పైన ఎంతవరకూ స్కోప్ ఉంటే అంతవరకూ ఇద్దాం. ముందే మీరు ఊహించుకుంటే ఎట్లా?

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

SRI YANAMALA RAMAKRISHNUDU(FINANCE MINISTER): I appeal and request all the Members to participate in the discussion. గవర్నమెంటు ముందుకు వచ్చింది, గవర్నమెంటు స్టేట్‌మెంట్ ఇస్తుంది. స్టేట్‌మెంట్ మీద మీరు డిస్కషన్ చేస్తే చెయ్యవచ్చు. We are ready to answer everything. అందుచేత హౌస్ స్టాల్ చేసుకోవలసిన అవసరం ఏమి ఉంది? I request the Opposition Leader to ask their Members to take their seats. ఎందుచేత అంటే హౌస్ యొక్క సమయాన్ని వృథా చెయ్యడం మంచిది కాదు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు డిస్కషన్‌లో పార్టిసిపేట్ చెయ్యండి, తరువాత అవసరమైతే మీరు క్లారిఫికేషన్ అడగండి. ఎందుచేత అంటే అది గవర్నమెంటు responsibility. ఒక ఆర్గనైజేషన్ ఒక నిర్ణయం తీసుకున్నారు కాబట్టి, దానిని ప్రభుత్వం అంగీకరించింది కాబట్టి, హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అందుచేత ప్రభుత్వమే వాలంటీర్‌గా వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. . ఆ స్టేట్‌మెంట్ మీద మాట్లాడండి, మాట్లాడిన తరువాత satisfy కాకపోతే అప్పుడు it is left to you, what you have to do.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్‌ః నెహ్రూ గారూ, మీరు చర్చ అని అడిగారు. స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ అని మినిస్టర్ గారు అన్నారు. మీకు ఇంకా ఏమి కావాలి? డిస్కషన్ అన్నా, చర్చ అన్నా ఒకటే

కదా. దయచేసి కూర్చోండి. మీరు చర్చ అన్నారు. వారు డిస్కషన్‌కి అవకాశం ఇస్తామన్నారు. దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

అమర్‌నాథ్ రెడ్డిగారు మీరు ఎంజెడాను నిర్దేశించడం కరెక్టు కాదు. ఎజెండా, ఎజెండా ప్రకారం వెళుతుంది. మీరు నిర్దేశించడం కరెక్టు కాదు. దయచేసి రూల్స్ ఫాలో అవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

శ్రీ కింజరాపు  అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, సభ్యులందరినీ రిక్వస్ట్ చేస్తున్నాను. ఇంత పాజిటివ్ గవర్నమెంటు మనం ఎప్పుడూ చూడలేదు.

(ప్రతిపక్షసభ్యులు 'ఆహా..' అని  రాగాలు తీశారు. )

అధ్యక్షా, వీళ్ల గురించి కాదు, ప్రజలందరికీ జవాబుదారీతనంగా పనిచేస్తున్న ప్రభుత్వం. అందుకే వీళ్లు అడగకముందే ముఖ్యమంత్రిగారు  స్టేట్‌మెంట్ ఇస్తారని ఆల్‌రెడీ నిర్ణయించాము. మీకు అనుమానాలు ఏవైనా ఉంటే మీరు పార్టిసిపేట్ చెయ్యండి. గతంలో జరిగిన పరిణామాలు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్‌పైన జరిగిన పరిణామాలు అన్నీ రెండు మూడు గంటల పాటు చర్చిద్దాం. గతంలో ఏరకంగా పవర్ (విద్యుత్) ఈ రాష్ట్రంలో ఉండేది. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈరాష్ట్రంలో పవర్ పొజిషన్ ఏ రకంగా ఉండేది. గతంలో 10 సంవత్సరాలు ఇన్‌డైరెక్ట్‌గా, డైరెక్ట్‌గా ఎన్ని వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపారు. గత రెండు సంవత్సరాలలో ఎంత భారం మోపారు అనేది ప్రతి ఒక్క విషయం చర్చిద్దాం. దయచేసి సహకరించండి.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

మూడు రోజులు బైట ఉన్నారు.  కొంత మార్పు వస్తుందనుకున్నాం.  కాని వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. ఇదొక ఇంపార్టెంట్ ఇష్యూ.  రాష్ట్ర ప్రజలకు విద్యుత్ మీద వాస్తవ పరిస్థితులన్నీ తెలియాలి. తెలుసుకోవలసిన అవసరం కూడా ఉంది. దయచేసి సభ్యులు సహకరించాలి. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం ప్రతిపక్షం అడగకముందే వాలంటరీగా స్టేట్‌మెంట్ ఇవ్వడమనేది  గత శాసనసభలో ఎన్నడూ లేదు. ఇవాళ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఒకవేళ మేం తప్పు చేస్తే ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు.  ప్రజలపై మేమేమైనా  అదనపు భారం మోపితే ప్రజలతో మేమే ఇబ్బంది పడతాము. కాబట్టి దయవుంచి మీరు సభా చర్చల్లో పాలు పంచుకోండి. సభ సజావుగా నడవడానికి

సహకరించండి. మూడు రోజులు మీరు లేకపోవడం వల్ల సభ సజావుగా, చాలా చక్కగా సాఫీగా జరిగిందనుకోకుండా మీరు కూడా చర్చల్లో పార్టిసిపేట్ చేసి మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి. విద్యుత్ వ్యవస్థను ఏ రకంగా మెరుగుపచుకోవాలన్న అంశంపై ప్రభుత్వం మీ సలహాలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. దయచేసి సభ్యులు సహకరించి ఈ చర్చల్లో పాల్గొనాలని కోరుతున్నాను.(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలంటూ గట్టిగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: నెహ్రూ గారూ, మీరు పెంచిన పవర్ ఛార్జీల మీద చర్చ అడిగారు. క్వశ్చనవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం తరఫున వారు చెప్పారు. స్టేట్‌మెంట్‌పైన చర్చకు అనుమతిస్తారా అని మీరడిగారు. ఇస్తామని వారు చెప్పారు. ఇంకేం కావాలి మీకు? ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.

శ్రీ జ్యోతుల నెహ్రూ(మైకు లేకుండా): విద్యుత్ ఛార్జీలను పెంచడాన్ని సమర్థించుకోవడానికే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తానంటున్నది సార్......

మిస్టర్ స్పీకర్: పెంచారా తగ్గించారా అవన్నీ చర్చల తరువాత తేలుతాయి కదా? ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్...... చర్చల్లో పాల్గొనే అవకాశం ఉంది కదా? దాన్ని మీరు ఉపయోగించుకోండి... సభను ఈ విధంగా స్టాల్ చేయడం వల్ల నష్టం జరుగుతుంది మీకు. ఎస్.....విష్ణు కుమార్ రాజు గారూ....

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష నాయకులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారితో సహా ప్రధాన ప్రతిపక్షం సభ్యులు సభకు హాజరవడం చాలా ఆనందాన్ని కలిగిస్తున్నది. ఎందుకంటే గత రెండు మూడు రోజులుగా సభ ఉప్పూకారం లేనట్లుగా జరిగిపోతున్నట్లుంది. ఇప్పుడు వీళ్లు వచ్చిన తరువాత సభ సజావుగా కనస్ట్రక్టివ్ క్రిటిసిజంతో ప్రభుత్వం దగ్గర ఏవైనా లోటుపాట్లుంటే తప్పనిసరిగా వాటిని ఎత్తి చూపి మనం సభను నడిపించుకోవలసిన కొత్త సాంప్రదాయాన్ని ఈ నూతన తెలుగు సంవత్సరమైన మన్మథ నామ సంవత్సరం నుంచి మొదలు పెడదాము. ప్రధాన ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారిని, అందర్నీ నేను కోరేదేమంటే అందరూ దయచేసి సహకరించి ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే డిబేట్ చేసుకొని అభివృద్ధికి అందరూ తోడ్పడాలని భారతీయ జనతా పార్టీ తరఫున మరొకసారి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గించాలంటూ పదే పదే తమ నినాదాలు కొనసాగించారు. కొంతమంది వైఎస్సార్సీపీ సభ్యులు కరెంట్ ఛార్జీలు పెంచడానికి మీరు అనుకూలమా లేక వ్యతిరేకమా చెప్పాలని బిజెపి సభ్యులు శ్రీ పి.విష్ణు కుమార్

రాజు గారిని డిమాండ్ చేసినపుడు ఆయన స్పందించి తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని గౌ.సభాపతిని కోరారు.)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, కరెంట్ ఛార్జీలు పెంచటానికి మేం వ్యతిరేకం. అయితే ఏ పరిస్థితులను బట్టి పెంచాల్సి వచ్చిందనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కాబట్టి దయచేసి సభ కొనసాగేందుకు తోడ్పడాలని నేను కోరుతున్నాను. విద్యుచ్ ఛార్జీల భారం వంద కోట్లవండి, వెయ్యి కోట్లవండి, ఎందుకు పెంచాల్సివచ్చిందనేది గౌరవ ముఖ్యమంత్రివర్యులు చెబుతారు. డిబేట్‌కు అవకాశమిచ్చారు కాబట్టి ఈ నూతన తెలుగు సంవత్సరమైన మన్మథ నామ సంవత్సరంలో.......

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

అధ్యక్షా, ఈ సభలో రెండే టీవీలున్నాయి. ఒకటి ప్రతిపక్షనేతనే చూపిస్తారు. రెండోది ప్రభుత్వ నేత ముఖ్యమంత్రినే చూపిస్తారు. మధ్యలో మమ్మల్ని అసలు చూపరు. ఈ నూతన తెలుగు సంవత్సరం మన్మథ నామ సంవత్సరం. ఇది ప్రేమాభిమానాలతో కూడుకున్న సంవత్సరమని పంచాంగంలో కూడా ఉంది. అందువల్ల తప్పనిసరిగా ఈ సంవత్సరంలో రెండు పక్షాలు కూడా ప్రేమాభిమానాలు పంచుకొని సభను సజావుగా కొనసాగించడానికి సహకరించాలని జగన్మోహన్ రెడ్డి గారిని మరొకసారి కోరుతున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం నినాదాల కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ దయచేసి వెళ్లి కూర్చోండి..... సభను నడవనీయండి..... దయచేసి సహకరించండి.... ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్......

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే వద్దు వద్దు కరెంటు ఛార్జీలు పెంచొద్దు అంటూ గట్టిగా నినాదాలు.)

(అంతరాయం)

శ్రీ డి.ఉమా మహేశ్వర రావు(మైలవరం): అధ్యక్షా, విద్యుత్ ఛార్జీల పెంపుదల అంతా కూడా ఎపిఈఆర్సీ ఆధ్వర్యంలో జరిగింది. ఏపీఈఆర్సీ రాష్ట్రంలో ఐదు ప్రాంతాలలో విచారణ జరిపితే వైఎస్.జగన్మోహన్ రెడ్డి కాని, ఆయన పార్టీ సభ్యులు కాని ఏపీఈఆర్సీ ముందు విచారణ నిమిత్తం ప్రజల తరఫున విద్యుత్ ఛార్జీలు పెంచొద్దని ఏమైనా నోరు తెరిచారా? ఎక్కడైనా విచారణలో పాల్గొన్నారా? ఏ మాత్రం కూడా ప్రతిపక్షం బాధ్యత నిర్వర్తించకుండా గత నాలుగు రోజులుగా శాసన సభ సమావేశాలు ప్రశాంతంగా జరుగుతూ వుంటే ప్రభుత్వం ఈ రోజు సభలో

స్టేట్‌మెంట్ ఇచ్చి, దానిపై ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతామని ముందుకొస్తే వినే ఓపిక లేక చర్చ జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఈ రోజు విలువైన ప్రశ్నలు సభ ముందు చర్చకొచ్చాయి. గౌరవ సభ్యులు ఆ ప్రశ్నలపై జరిగే చర్చల్లో పాల్గొని ప్రభుత్వం నుండి సమాధానాలు రాబట్టాలనుకుంటుంటే దానిని అడ్డుకుంటున్నారు. దీనికి ప్రతిపక్ష నాయకులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరియు ఆయన పార్టీ సభ్యులు ప్రజలకు సమాధానం చెప్పాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు.......)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, మాట్లాడండి. (ఆ సందర్భంగా వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వద్ద నుండి వెళ్లిపోయారు)

మిస్టర్ స్పీకర్ (వైఎస్సార్సీపీ సభ్యులనుద్దేశించి)ః ఏమండీ జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడడానికి లేస్తేనే మీరంతా వెనక్కి వెళ్లిపోతారు. వాటీజ్ దిస్?..... ఏమిటండీ ఇది?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఎన్నికలప్పుడు ఇదే చంద్రబాబు నాయుడు గారు అన్నమాట విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తా.....( అంటూ ఒక పేపర్ క్లిప్పింగ్ సభలో చూపించారు.) (మైకు ఆగిపోయింది.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ లిజన్..... జగన్మోహన్ రెడ్డి గారూ, నేను ఇందాకే చెప్పాను. నో డిస్కషన్ ఆన్ ది సబ్జెక్ట్ ప్లీజ్... రాజు గారికి అవకాశమిచ్చింది ఎందుకంటే ప్రభుత్వం చర్చకు ఒప్పుకుంది కాబట్టి ఆ చర్చలో ప్రతిపక్షనాయకుని పాల్గొని కోఆపరేట్ చేయమని అపీల్ చేయడానికి.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

మీరు రూల్స్ తెలుసుకొని పాటించాలి. సంప్రదాయాలు కనుక్కోవాలి. అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్ట్ అయ్యింది. ప్రభుత్వం చర్చకు ముందుకొచ్చింది కాబట్టి మీరు చెప్పదలచుకున్నది ఆ చర్చ సందర్భంగా చెప్పవచ్చు. దయచేసి కూర్చోండి....

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు....)

దయచేసి వినండి......అడ్జర్న్‌మెంట్ మోషన్ ఒకసారి రిజక్ట్ చేసిన తరువాత దాని మీద చర్చ చేస్తామంటే ఏమిటర్థం? మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసును తిరస్కరించడమైనది. ప్రభుత్వం ముందుకొచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

...

తరవాత మీరు ఇప్పుడు చెప్పదలచుకొన్న విషయాన్ని అప్పుడు చర్చలో పాల్గొని చెప్పవచ్చు. అలా కాకుండా ఇప్పుడు చెప్పాలంటే సాధ్యం కాదు. మీరు వాయిదా తీర్మానం మీద మాట్లాడుతున్నారు. తిరస్కరించిన వాయిదా తీర్మానంపై మాట్లాడడం ఎంతవరకు సమంజసమో మీరు చెప్పండి. ఆ అంశం మీద మరలా చర్చించడానికి వీలులేదు.

(నీటిపారుదల శాఖ మంత్రికి ఎందుకు అవకాశమిచ్చారని ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

అప్పీల్ చేయడానికి మంత్రిగారికి అవకాశమిచ్చాను. మీకు కూడా ఎందుకిచ్చానంటే ఎందుకు మీరు వాయిదా తీర్మానం అడిగారో చెప్పాలి తప్ప తిరస్కరించిన అంశం మీద చర్చించడానికి కాదు. మీరు ఆ అంశంలోకి వెళ్లకుండా ఏమి చెబుతారో టెక్నికాలిటీ మీద చెప్పండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

ఎంతో విలువైన సమయాన్ని మీరు కోల్పోతున్నారు. ఒకసారి మీరు ఆలోచించండి. You are missing the most valuable time. దయచేసి కూర్చోండి.

(వద్దు వద్దు, కరెంట్ ఛార్జీల భారం అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

దయచేసి ఎవరు కూడా సబ్జెక్ట్‌లోకి వెళ్లవద్దు. ఏదైనా విజ్ఞప్తి చేయాలనుకుంటే చెప్పండి. టెక్నికాలిటీస్ మీద మాట్లాడండి. శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక, శాసన వ్యవహారాల శాఖామంత్రి)ః అధ్యక్షా, ప్రభుత్వం చాలా స్పష్టంగా కరెంట్ ఛార్జీల పెంపుపై ప్రకటన చేస్తుందని చెప్పినా కూడా వినకపోవడంతో వారు ఒక పథకం ప్రకారం సభకు వచ్చినట్లు అర్థమవుతుంది. ఏదో ఒక విధంగా సస్పెండ్ చేయించుకొని బయటికి వెళ్లాలని వారున్నారు. ఆ పనిని మాత్రం ప్రభుత్వం చేయదు. It is a serious issue. మేం ఈ సభలో చర్చించాలనుకుంటున్నాం. అందుకోసం ప్రకటన కూడా చేయదలచుకొన్నాం. ఇటువంటి మేజర్ ఇష్యూస్ వచ్చినపుడు ప్రభుత్వం సభలో ప్రకటన చేస్తుంది.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం నినాదాల కొనసాగింపు)

ప్రకటన మీద ప్రతిపక్షం మాట్లాడవచ్చు. వారికి అవకాశం ఉంటుంది. మేం మాట్లాడం, సభను స్తంభింపజేస్తాం అంటే మేమేమీ చేయలేం.

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, విద్యుత్ రంగంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సంస్కరణలు తీసుకొచ్చారు.

MR.SPEAKER: Kindly do not go into the subject.

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, నేను దళితవర్గానికి చెందిన మంత్రిగా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు పేదవారి గురించి మాట్లాడుతున్నారు. పేద ప్రజలపై మాట్లాడుతున్నప్పుడు దయచేసి సంయమనంతో, ఓర్పుతో, నేర్పుతో, సహనంతో సభ్యులందరూ ఉంటే అన్ని విషయాల గురించి కూలంకషంగా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దయచేసి మీరు అందుకు సిద్ధపడాలి, వినాలని కోరుతున్నాను. చర్చ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మీరు సహకరించాలని కోరుతున్నాను. నిజంగా పేదవారి మీద మీకు ప్రేమ ఉంటే దయచేసి కూర్చోండి. పేదవారి మీద ఎవరికి ప్రేమ ఉందో సమూలంగా చర్చిద్దాం. విద్యుత్ రంగం మీద అన్ని విషయాలు చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. దయచేసి వారిని కూర్చోవలసిందిగా కోరుతున్నాం. పేదవారి మీద అభిమానం, ప్రేమ ఉంటే దయచేసి కూర్చోండి. ఆ అంశం మీద చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, సభ్యులందరికీ మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ ప్రభుత్వం అయినా నిర్ణయాన్ని దొడ్డిదారిన చేయాలనే ప్రయత్నం చేస్తుంది. 27వ తేదీన శాసనసభ సమావేశాలు ముగుస్తాయి. ఒకవేళ ఈ సభలో చర్చకు రాకుండా చేయాలనుకుంటే 27వ తేదీ తర్వాత ఛార్జీలు పెంచవచ్చు.

(తగ్గించాలి, తగ్గించాలి, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

రాష్ట్ర ముఖ్యమంత్రిగారు శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడే మనం ఒక నిర్ణయం తీసుకోవాలని, శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి తెలియజేయాలని 27వ తేదీతో శాసనసభ సమావేశాలు ముగుస్తున్నందున విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రకటన చేయదలచారు.

(నినాదాల కొనసాగింపు)

ప్రస్తుత విద్యుత్ ఛార్జీల పెంపు అంశం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం కావున ఈ రోజున సభలో ప్రభుత్వం ప్రకటన చేసేందుకు సిద్ధపడింది. దయచేసి సభ్యులందరూ కూడా చర్చలో పాల్గొనండి. ప్రభుత్వం చేసిన ప్రకటన మీద ఏమైనా అభ్యంతరాలుంటే, అనుమానాలుంటే తెలియజేయండి, ప్రభుత్వం ప్రతి విషయాన్ని కూడా చర్చించడానికి సిద్ధంగా ఉంది. దయచేసి ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది కానీ చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నందున సభ్యులందరూ సహకరించి చర్చలో పాల్గొనాలని కోరుతున్నాను. విద్యుత్ సమస్యల మీద ప్రతిఒక్కరూ మాట్లాడి మీకున్న అనుమానాలు చెబితే వాటిపై ప్రభుత్వం చర్చించేందుకు సిద్ధంగా ఉంది కాబట్టి దయచేసి ప్రభుత్వం పక్షాన పదేపదే సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. సభ్యులందరూ సహకరించి సభ సజావుగా జరగడానికి సహకరించాలని మరోసారి ప్రతిపక్షసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: సభ్యులందరూ సభ సజావుగా జరగడానికి సహకరించాలి. (శ్రీమతి ఆర్.కె.రోజాను ఉద్దేశించి) మీరు చర్చలో పాల్గొని విద్యుత్ ఛార్జీలు తగ్గించమనిచెప్పి కోరవచ్చు అమ్మా. ప్రకటన తరవాత చర్చించవచ్చు. దయచేసి కూర్చోండి.

(నినాదాల కొనసాగింపు)

The House is adjourned for 10 minutes.

(**The House then adjourned at 9.27 a.m. for 10 minutes)**

…

* * *

**(స్వల్ప విరామం తరువాత సభ తిరిగి ఉదయం 10.02 నిమిషాలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR.SPEAKER: Now, we will go the question hour. Question No. 652

(సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలలో నిలబడి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ గౌరవ సభాపతికి విన్నవించసాగారు.)

what is the problem. చెప్పండి.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి: (మైకు లేకుండా) అధ్యక్షా, 5శాతం పెంచిన విద్యుత్ చార్జీలను withdraw చేసుకోండి. విద్యుత్ చార్జీలు పెంచబోమని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ చేసుకోవచ్చు, డిస్కషన్ తరువాత నిర్ణయం తీసుకుంటారు.

శ్రీమతి ఆర్.కె.రోజా(నగరి)ః (మైకు లేకుండా) అధ్యక్షా, విద్యుత్ చార్జీలపైన స్పష్టమైన హామీ ఇవ్వమనండి. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పారు. సామాన్య ప్రజల మీద వెయ్యి కోట్ల భారం పెంచారు. సామాన్యుడి గురించి ఒక్కసారి ఆలోచించండి.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "ప్రజలపై విద్యుత్ కోతలు–మీ అధఃపాతాళానికి అడుగులు", "కరెంటు చార్జీల భారం, పేద బ్రతుకులు ఛిద్రం" అని రాసి ఉన్న ప్లకార్డులను గౌరవ సభాపతికి చూపిస్తూ వెల్‌లోకి వచ్చారు)

(ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Yes, Chief Whip garu............

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ః అధ్యక్షా, సాధారణంగా బడ్జెట్ సమావేశాలలో వాయిదా తీర్మానాలను అనుమతించబోరు. మామూలుగానే వాయిదా తీర్మానాలను అనుమతించబోరు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసలు అనుమతించరు. నిబంధనలు తెలిసి కూడా వాయిదా తీర్మానం ఇచ్చారు. సంతోషమే, ప్రజాసమస్యల పట్ల ప్రతిపక్షానికి నిజంగా ఉన్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే విషయం మీద ఒక ప్రకటన చేస్తారు. ప్రకటన చేసిన తరువాత చర్చించే అవకాశం ఉన్నప్పటికీ కూడా, కావాలనే సభా సమయాన్ని వృథా చేయాలనే ధ్యాస తప్ప వేరే ఆలోచన ఉన్నట్టు లేదు. దయచేసి మీ ద్వారా ప్రతిపక్ష నాయకులకు, ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే " పెంచిన విద్యుత్ చార్జీలను విత్‌డ్రా చేసుకోవాలి, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి" అంటూ నినాదాలు కొనసాగింపు)

సభా సమయాన్ని వృథా చేయకండి. ప్రభుత్వానికి చర్చించాలనే ఆలోచన ఉంది. కాబట్టి దయచేసి చర్చలో పాల్గొనండి. మీ అభిప్రాయాల్ని చెప్పండి. ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. మీరు ఆ సమయాన్ని ఉపయోగించుకోండి. సద్వినియోగం చేసుకోండి, తప్ప ఇట్లా సభా సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు, మంచి పద్ధతి కాదు. దయచేసి ఆలోచన చేయమని ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది సభా సంప్రదాయం కాదు. నిబంధనలకు విరుద్ధంగా, నియమాలకు భిన్నంగా ఇట్లా చేయడం అనేది గౌరవ ప్రతిపక్ష సభ్యులకు సరైనది

కాదు. దయచేసి మీ స్థానాలలో కూర్చోండి. ఈ అంశం మీద చర్చిద్దాం. మీ అభిప్రాయాలను చెప్పండి. ప్రభుత్వం నుంచి ఏదైనా తప్పు జరిగితే దానిని కూడా మీరు నిలదీయండి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని చెప్పినా కూడా ఇలా సభా సమయాన్ని వృథా చేయడం అనేది కరెక్టు కాదు సార్. దయచేసి ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీ మీ స్థానాలలోకి వెళ్లండి. సభలో సభా కార్యకలాపాలు సజావుగా జరగనివ్వండి. ముఖ్యమంత్రిగారు వస్తారు. ప్రకటన చేస్తారు. ప్రకటన చేసిన తరువాత మీకు ఉన్న సంశయాలు గానీ, మీకు ఉన్న అభిప్రాయాలు గానీ, మీరు స్వేచ్ఛగా ఈ సభలో వ్యక్తం చేసే దానికి ఉంటుంది. దయచేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని పదే పదే గౌరవ ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీ స్థానాలలో మీరు కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, మనకు కొన్ని రూల్స్ ఉన్నాయి. రూల్స్ ప్రకారమే చట్ట సభలు జరగాల్సిన అవసరం ఉంది. వాయిదా తీర్మానంలో చర్చకు అవకాశమే లేదు. Unless otherwise మీరు అంగీకరించి, అన్ని Business లను ఆపి, అంగీకరిస్తేనే చర్చకు అవకాశం ఉంది. కానీ, ప్రతిపక్షం ఈవిధంగా రోజూ వాయిదా తీర్మానాలు చర్చకు అనుమతించాలని పట్టుబట్టడం, సభని స్తంభింపచేయడం న్యాయం కాదు. ముఖ్యంగా నేను మొదట నుంచీ చెబుతున్నాను. క్వశ్చన్ అవర్ అనేది it is privilege for every Member. దీని వలన ఒకవేళ అధికార పక్షంలో తప్పొప్పులు ఉన్నా దానిని సరిచేయడానికి అధికారంలో ఉన్న వారి తప్పొప్పులను ఎండగట్టి సరిచేసేందుకు అవకాశమున్నా, క్వశ్చన్ అవర్ రోజూ లేకుండా పోతోంది. అనేక సమస్యల మీద అధికార, ప్రతిపక్ష సభ్యుల యొక్క హక్కులు హరించుకుపోతున్నాయి. మొన్న జరిగిందే మళ్లీ ఈ రోజు same repetition. "కుక్క తోక వంకరను ఎలా సరిచెయ్యలేమో, మరి ప్రతిపక్ష పాత్ర యొక్క విధానాన్ని కూడా మార్చలేకపోతున్నామనేది చాలా దురదృష్టకరం. ఎందుకంటే సాక్షి ప్రింటింగ్ ప్రెస్ ఉంది. ఈ మధ్య కొంచెం ఖాళీ అయిందనుకుంటా. రోజూ ప్రింట్ చేయడం, ప్లకార్డులు పంపించడం, అల్లరి చేయడం ఒక fashion గా మారిపోయింది. సాక్షి ప్రింటింగ్ ప్రెస్ అంతా ప్లకార్డులు కొట్టడానికి సరిపోయేలాగా ఉంది. దయచేసి విజ్ఞప్తి చేస్తున్నాం. (వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు) తప్పకుండా పవర్ మీద డిబేట్ చేద్దాం. పవర్ చార్జీల మీద కూడా డిబేట్ చేద్దాం. ఎంత పెరిగింది. సామాన్యుడికి నష్టమా? ఉన్నవాడికి నష్టమా? అన్నీ డిబేట్ చేద్దాం. అసలు ప్రభుత్వం ఎంత సబ్సిడీ భరిస్తుంది. పరిణామాలు ఏంటనేవి కూడా డిబేట్ చేద్దాం. మీకు ఓపిక ఉండాలి, మీరు కూర్చోవాలి. మీకు ఓపిక లేదు. ఇప్పుడే అంటే ఎలా అవుతుంది? ముఖ్యమంత్రిగారు వస్తారు. మంత్రులందరూ సమాధానం చెబుతారు. డిబేట్ చేద్దాం. But, this is not the way. మరలా అదే విధానం ఎన్నుకోవడం సరైనది కాదు. సభను

స్థంభింపచేయడం సమంజసం కాదు. మా హక్కులు హరించకుండా చూడమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "తగ్గించాలి.. తగ్గించాలి.. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి". అంటూ నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Go back to your seats.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహనరెడ్డిగారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

...

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి' అంటూ నినాదాలను చేయసాగారు)

గౌరవ సభాపతి : ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో గౌరవ మంత్రివర్యులు శ్రీ రావెల కిషోర్‌బాబు తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

(పోడియంవద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం -నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్‌రెడ్డి గారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. ప్లీజ్..

(సభలో అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Now, the House is adjourned for 15 minutes.

**(The House then adjourned at 10.12. A.M. for 15 minutes)**

* * *

**(విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.11.14 ని.లకు సమావేశమైంది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

శ్రీ డి. రాజ (తుని): (మైకు లేకుండా ) పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి.....

**MR SPEAKER: Remaining Questions are deemed to have been answered.**

**L.A.Q.No. 675 (92)**
**Sri Dhulipalla Narendra Kumar**

**Will the Chief Minister be pleased to State:**

(a) whether it has been brought to the notice of the Government that the workers in Kakinada Anchorage Port are struggling for livelihood;

(b) If so, whether there is any proposal to provide employment to such workers; and

(c) The steps being taken for the development of the said port and promotion of exports and imports through the said port?

**MINISTER FOR ENERGY INFRASTRUCTURE & INVESTMENT (SRI P. NARAYANA** (**ON BEHALF OF THE CHIEF MINISTER):**

a) No Sir.

b) Does not arise.

c) Steps are being taken for the development of the Anchorage Port and for promotion of export and imports by improving infrastructure facilities at the Anchorage Port and by renovating the dry dock facility and putting it to use which is dormant for the past 15 years.

**L.A.Q.No.688 (93)**
**Sri Kakani Govardhana Reddy**

**Will the Chief Minister be pleased to state:**

a) Whether it is a fact that a non-fishermen package has been announced for the people in the surrounding villages of Krishnapatnam, Muthukuru Mandal during the time of Krishnapatnam port construction;

b) If so, the amount of funds sanctioned till now; the amount yet to be spent;

**MINISTER FOR ENERGY, INFRASTRUCTURE & INVESTMENT (SRI P. NARAYANA (ON BEHALF OF THE CHIEF MINISTER):**

a) Yes Sir.

b) Amount sanctioned is Rs.8.61 crore and amount to be spent is Rs.6.87 crore.

**L.A.Q.No.856(94)**

**Sri Modugula Venugopala Reddy**
**Sri Bonda Uma Maheswara Rao**

**Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:**

a) Whether it is a fact that the citizens are facing hardships to solid waste in Municipal and Urban areas in the State;

b) If so, the details thereof; and

c) the action being taken by the Government in the matter.

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (Dr.P.NARAYANA):**

a) No Sir.
b) Does not arise.

L.A.Q.No. 822 (Starred) Sri Chevireddy Bhaskar Reddy,

Will the Minister for Water Resources be pleased to state:

a) Whether the Government is aware that compensation has not been paid even to a single person for their lands submerged under Challampalli Project constructed eight years ago; and

b) Whether the Government is also aware that about 3 crore have to be paid to about 100 ryots towards compensation; and

c) If so, the time by which the compensation will be paid?

Minister for Water Resources (Sri Devineni Umamaheswara Rao)

a) Yes Sir.

b) Yes Sir.

c) The revised estimate of the work along with the Land Acquisition component is under scrutiny. Steps will be taken for payment of compensation as per rules.

c) Government have taken steps to collect municipal solid waste generated in households/ commercial establishments. More than 85% is being lifted in all ULBs and remaining 15% is also being deposited in bins and the same is being collected next day morning hours.

**Starred Question No. 779 (96)**

**Sri V. Prabhakar Chowdary, M.L.A.**

**Will the Deputy Chief Minister (Home) be pleased to state:**

a. Whether the government has noticed the illegalities of Akshaya Gold and Agri Gold in the State; and

b. If so, the action being taken by the Government?

**MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT (SRI N. CHINARAJAPPA ):**

a. Yes sir,

b. i) 2 (two) cases were registered on Agri Gold at SPS - Nellore and West Godavari Districts.

ii) 5 (five) cases were registered on Akshaya Gold in Krishna, Prakasam, Guntur and Visakhapatnam Districts. Government, vide G.O.Ms. No. 160, Home Department, dated 05.12.2014 have issued Ad-interim orders for attachment of properties (57 crores worth of land, 10 crores of cash was already frozen) in respect of Akshaya Gold Company.

**L.A.Q.No.841 (Starred) (97)** **Sri.Gottipati Ravikumar, MLA**
**Sri Audimulapu Suresh, MLA**
**Sri Pothula Rama Rao, MLA**

**Will the Minister for Panchayat Raj be pleased to state**:

a. The total no. of CPWS Schemes completed, under progress and not yet started in Prakasam District; Stage wise details with physical & financial progress;

b. Whether those projects have complied with the targets set during the execution stage for supply of drinking water to problematic villages; and the details of the envisaged villages and also the actual villages being covered; and

c. The annual maintenance cost of these projects;

**MINISTER FOR PANCHAYATI RAJ & RURAL DEVELOPMENT (SRI CH.AYYANNAPATRUDU)**

a) 64 CPWS Schemes were sanctioned under NRDWP,NABARD, World Bank assistance programme, $12^{th}$ and $13^{th}$ Finance Commission Grants with an estimate cost of Rs.434.60 Crores duly covering 1220 habitations. Out of which the total expenditure incurred on these schemes is Rs.270.53 Crores covering 507 habitations duly completing 27 schemes and 18 schemes are in progress. The balance 19 schemes are yet to be started. The details are as mentioned below:

| S.No. | Constituency | Total works sanctioned | Status of Works | | |
|---|---|---|---|---|---|
| 1 | Kandakur | 05 | 03 | 02 | -- |
| 2 | Parchur | 12 | 05 | -- | 07 |
| 3 | S.N.Padu | 10 | 02 | 04 | 04 |
| 4 | Kondepi | 05 | 04` | 01 | -- |
| 5 | Addanki | 11 | 03 | 05 | 03 |
| 6 | Chirala | 02 | -- | -- | 02 |
| 7 | Giddalur | 02 | 01 | -- | 01 |
| 8 | Kanigiri | 04 | 04 | -- | -- |
| 9 | Darsi | 05 | 03 | 02 | -- |
| 10 | Markapur | 04 | -- | 03 | 01 |
| 11 | Y.Palem | 04 | 02 | 01 | 01 |
| | TOTAL | 64 | 27 | 18 | 19 |

b) Yes. The envisaged villages for target are 1220 and villages being covered upto date are 507. The balance 713 villages will be covered in 2015-16.

c) The annual maintenance cost is Rs.24.27 Crores sanctioned for the 2014-15 financial year and so far an amount of Rs.13.77 Crores released. The balance amount of Rs.10.50 Crores will be released before March ending by the Commissioner of Panchayat Raj.

**L.A.Q.No.711 (Starred) (98) Sri Gollapalli Surya Rao, MLA**

**Will the Minister for Social Welfare & Empowerment and Tribal Welfare & Empowerment be pleased to State:**

a. The number of acres of agricultural lands given to dalith societies for the past 30 years in Rajolu constituency, E.G.District;

b. Whether there is any information with the Government with regard to the kind of crops being raised in the said lands;

c. If so, the details there; and

d. The action taken by the Government to get crops rasied in the said lands?

**MINISTER FOR SOCIAL WELFARE (SRI RAVELA KISHORE BABU)**

a) An extent of Ac.3230.48 cents have been given to the Dalith Societies in Rajolu Constituency in the past 30 years.

b) Yes Sir.

c) Coconut gardens, Casurina, Cashew, Paddy, Green Grass and vegetables crops etc. along with pisciculture are raised in the lands.

d) The beneficiaries were given Coconut saplings, financial assistance for Prawn culture and Pisciculture, Oil engines under CLDP for development of these lands for growing crops.

**L.A.Q.No.132 –C (Starred) (99)** **Sri S.V.S.N.Varma, MLA**

**Will the Minister for Irrigation be pleased to State:**

a. Whether the officials have submitted any technical report on modernization works of Yeluru Project stating that the works of phase I would be started after according sanction to Phase II;

b. If so, the details thereof; and

c. The steps taken by the Government to mitigate the problems of tail-end farmers of Yeluru and Suddagadda ayacut of Pitapuram Constituency?

**MINISTER FOR WATER RESOURCES (IRRIGATION & CAD DEPARTMENT) (SRI DEVINENI UMA MAHESWARA RAO)**

a. No

b. Does not arise.

c. To mitigate the problems of the tail end farmers of Yeluru and Suddagadda ayacut of Pitapuram Constitutency, the modernization of Yeluru Irrigation and Drainage system is taken up under Phase-I. The proposals for improvement of balance drainage system in Pitapuram Constituency are under consideration of Government.

**L.A.Q.No. 859 (Starred) (100)** **Sri Vasupalli Ganesh Kumar, MLA**

**Will the Chief Minister be pleased to state:**

(a) Whether the Government are aware of the erosion of sea coast in the State;

(b) Whether it has been brought to the notice of the Government that the damages have occur due to erosion of Sea Coast;

(c) If so, the reasons thereof, and

(d) The action taken by the Government to prevent the erosion?

**(ON BEHALF OF CHIEF MINISTER - MINISTER FOR ENERGY, INFRASTRUCTURE & INVESTMENT (PORTS.II) DEPARTMENT) DR. P. NARAYANA**

(a) Yes Sir.

(b) Yes Sir.

(c) The reasons as given by the National Institute of Ocean Technology, Chennai are wave climate, extreme events (cyclones, Tsunami and depressions), sand scarcity, human interventions, Sea level rise and Tectonics.

(d) Government have constituted a Committee for a detailed study to analyze the reasons for the beach erosion and to take up short and long term measures.

**MR. SPEAKER : Now, let us take up the Government Bill.**

## GOVERNMENT BILL

### The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015

DR. P. Narayana (Minister for Municipal Administration & Urban Development) : Sir, with your permission I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015..”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015..”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

**Discussion under Rule-338**

## HON'BLE CHIEF MINISTER'S STATEMENT ON POWER

HON'BLE SPEAKER: Now, statement by Chief Minsiter on Power.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈరోజున ఏదైతే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (Andhra Pradesh Electricity Regulatory Council) రెకమండ్ చేసినటువంటి పవర్ ట్యారీఫ్ గురించి ఒకసారి చెప్పేముందు గత పూర్వపరాలను గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈరోజున పవర్ అనేది చాలా క్రూషియల్. ఏ అభివృద్ధి జరగాలన్నా పవర్ అనేది చాలా ముఖ్యం. పేదరిక నిర్మూలన జరగాలన్నా, వ్యవసాయం అభివృద్ధి చెందాలన్నా, ఇండస్ట్రీ రావాలన్నా, ఉపాధికల్పన జరగాలన్నా, అదే విధంగా overall development జరగాలన్నా కూడా పవర్ అనేది చాలా కీలకం. నాగరిక ప్రపంచంలో నాగరికత మెజర్ చేసుకోవాలంటే ఎవరు ఎంత ఎక్కువ కరెంటు వినియోగిస్తే అంటే per capita consumption of power ఎవరు ఎక్కువగా వినియోగిస్తే వారికి ఎక్కువ ఆదాయం కల్గడమే కాకుండా ఎక్కువగా లాభపడే అవకాశం ఉంటుంది. అయితే, ఈ విషయంలో చాలా మంది ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులకు అపారమైన అనుభవం ఉంటుంది. 1994వ సంవత్సరానికి కంటే ముందు ఇదే శాసనసభలో గానీ, ప్రక్క రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో గానీ సంవత్సర ఆరంభంలో అంటే మార్చి మాసంలో బడ్జెట్ సమావేశాలు జరిగే సమయంలో సగం సభా సమయం కరెంటు పైనే చర్చ జరిగేది. కరెంటు కొరత కారణంగా పంటపొలాలు ఎండిపోతున్నాయని, కరెంటు సరఫరా కావడం లేదని డెమాన్‌స్ట్రేషన్లు, ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలకందరికీ గ్రామాల నుంచి కరెంటు విషయమై ఫోన్లు రావడం గానీ, ఎమ్మెల్యేల వత్తిడి కారణంగా సభలో సగం సమయం "కరెంటు సరఫరా లేదు, కరెంటు సరఫరా చేయండి, మా పంటలను కాపాడండి" అనే నినాదాలతో సభ హోరెత్తిపోయే పరిస్థితి ఉండేడిది. తద్వారా ప్రభుత్వంపైన తీవ్ర వత్తిడి ఉండేది. అయితే, 1995వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పవర్ సెక్టార్ యొక్క ఇంపార్టెన్స్‌ను గుర్తుపెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లో పవర్ సెక్టార్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పవర్ సెక్టార్ నందు రిఫార్మ్స్ తీసుకురావాలని ప్రయత్నించడం జరిగింది. ఒక మాటలో చెప్పాలంటే భారత దేశంలో మొట్టమొదటిసారిగా పవర్ సెక్టార్ నందు రిఫార్మ్స్‌ను తీసుకువచ్చిన ఘనత ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కింది.

(సభలో చప్పట్లు)

అది ఆనాటి చరిత్ర. ఆ చరిత్రను ఎవరు కూడా కాదనలేని సత్యం. అదే విధంగా పవర్ సెక్టార్ నందు రిఫార్మ్స్ తీసుకువచ్చిన తరువాత ఎక్కడికక్కడ బాధ్యత ఉంచడానికి గాను ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో నాలుగు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు రెండు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు మన దగ్గర ఉన్నాయి. అందులో ఒకటి జనరేషన్ కంపెనీ కాగా మరొకటి ట్రాన్స్‌మిషన్ కంపెనీ.

...

ఈ నాలుగు సంస్థలు ఒక బాధ్యత తీసుకొని సమర్థవంతంగా పనిచేయడానికి రెగ్యులేటరీ కమీషన్‌ను కూడా సెటప్ చేయడం జరిగింది. ఆ రెగ్యులేటరీ కమీషన్ కాన్సెప్ట్ వచ్చిన తరువాతనే దేశమంతా టెలికాం వంటి ఇతరత్ర రెగ్యులేటరీ వ్యవస్థలొచ్చాయి. ఆరోజు ఈ వ్యవస్థను ఎక్కడికక్కడ ప్రక్షాళన చేయడం మొదలుపెట్టాం. 1994-95వ సంవత్సరంలో పవర్ షార్టేజ్, ఫైనాన్షియల్ క్రైసిస్‌లో ఉండే ఏపీ.ఎలక్ట్రిసిటీ బోర్డ్‌ను 2003-04కు మిగులు విద్యుత్, రెవెన్యూ మిగులును కూడా తీసుకువచ్చాం. ఆ ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. )

మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. చరిత్రను ఎవరూ తిరగరాయరు కానీ, చరిత్ర గురించే మాట్లాడుకుంటుంటాము. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) విషయంలో చూస్తే అంటే ఏదైనా సమర్థవంతంగా పనిచేయాలంటే, నూరు శాతం కెపాసిటీ ఎంతవరకు రన్ చేశారో దానిని మెజర్ చేసుకుంటాం. అలాంటిది 68శాతం నుండి 86శాతంకు పెంచాం. అదేవిధంగా ఎనర్జీ డెఫిషిట్‌ను 14.4శాతం నుండి 1.05శాతానికి తగ్గించాం. అదేవిధంగా డిస్కమ్స్ అన్నీ చూస్తే ఏ A రేటింగ్ వచ్చింది, మరోపక్క 14శాతం లాసెస్ ఏవైతే ఉన్నాయో, ఆ లాసెస్‌ను కూడా తగ్గించాం. క్రిసిల్ రేటింగ్ 2003లో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీబోర్డ్‌కు నెంబర్‌వన్ రేటింగ్ ఇచ్చారంటే, అదే తెలుగుదేశం పార్టీ తీసుకున్న చర్యలు, దాని ఫలితాలు.

అధ్యక్షా ఇక్కడొక కంపేరిజన్‌ను మీకు ఇస్తున్నాను. ఇవన్నీ రాష్ట్ర ప్రజానీకానికి అర్థం కావల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ప్రతి ఒక్కరికీ సంబంధించిన విషయం కాబట్టి రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియాల్సిన అవసరం ఉంది. కాబట్టే కంపారిజన్ మీముందు పెడుతున్నాను. ఇంతకు మునుపే నేను చెప్పినట్లు 1994-95వ సంవత్సరంలో 5,634 మెగాయూనిట్స్ పవర్ ఉంటే, 10,695కు పెంచాం. 90శాతం ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ప్రకారం పీఎల్ఎఫ్ ఎచ్చీవ్ చేశాం. అదే కాంగ్రెస్ పార్టీ హయాం 2004-14కు 10,695 నుండి 16,914కు పెంచారు కానీ, 56శాతం పీఎల్ఎఫ్ ఉంది. 90శాతం ఎక్కడ 56శాతం ఎక్కడ అన్నది ఈ ప్రభుత్వాలను పరిపాలించిన వ్యక్తులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంకో ప్రక్కన థర్మల్ పవర్ స్టేషన్స్, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ హయ్యస్ట్ నంబర్ ఆఫ్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్స్ మనదగ్గర ఉన్నాయి. అయితే 68.7 నుండి 86శాతం మనం పెంచితే, అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 86 నుండి 78 శాతానికి తగ్గిపోయింది. అంటే ఆరోజు మేము చేసిన అభివృద్ధిని కూడా సస్టైన్ చేయలేకపోయారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేదానికి దీనికంటే మరొకటి లేదు.

కోల్ విషయం చూస్తే ఎవరైనా ముందు జాగ్రత్తగా కోల్‌అంతా పవర్ స్టేషన్‌లో స్టాక్ ఉంచుకుంటాం. ఎక్కడా కోల్ లేదు అనకుండా పవర్ జనరేట్ చేసే పరిస్థితి ఉంటుంది. ఎప్పుడూ బఫర్‌స్టాక్ ఉంచాం. 30 రోజులకు బఫర్‌స్టాక్ పెట్టి వర్షాలొచ్చినా, స్ట్రైక్‌లొచ్చినా ఎక్కడా కోల్‌కు ఇబ్బంది లేకుండా చేశాం. 2004–14కు ఒకే ఒకరోజు అధ్యక్షా.. ఒకరోజు కోల్ వ్యాగన్ రాకపోతే అక్కడ నుండి క్రైసిస్ వచ్చేది. అన్నీ సమస్యలు, సుడిగుండంలో నెట్టే పరిస్థితిని తెచ్చారు.

ఎనర్జీడెఫిసిట్‌ను 14.4 శాతం నుండి 1.5శాతానికి తగ్గించాం. అదే ఆల్‌ఇండియా లెవెల్‌లో 2003–04వ సంవత్సరంలో 7.1శాతం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1.5నుండి 17.6శాతానికి పెంచారు. ఆల్ ఇండియా లెవల్‌లో 11.02నుండి 4.05శాతానికి తగ్గించారు. ఆల్ ఇండియా లెవల్‌లో తగ్గింది, ఇక్కడ మాత్రం పెరిగింది. ఒకప్పుడు 1.5 ఉంటే విపరీతంగా 17.6శాతానికి పెరిగే పరిస్థితి వచ్చింది. మరోకపక్క పీక్ డెఫిషిట్ 18.6 నుండి జీరోకు తీసుకువచ్చాం. ఆల్ ఇండియా లెవల్‌లో 11.2 శాతం ఉంది. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 6.47శాతానికి పెరిగింది. ఆల్ ఇండియా లెవల్‌లో మాత్రం 11.2 నుండి 4.5కు తగ్గింది. మరోప్రక్క ఎక్కడ చూసినా క్రిసిల్ రేటింగ్ గురించి కూడా నేను చెప్పాను. 2003వ సంవత్సరంలో ఏపీ.డిస్కమ్స్ ''ఏ'' రేటింగ్ ఉంటే వీరు వచ్చినాక బీ, బీ+ రేటుకు పడగొట్టారు.

ఎప్పుడైతే, రేటింగ్ తగ్గిపోతుందో ఆటోమేటిక్‌గా మనకు డబ్బులు రావాలంటే, రేటాఫ్ ఇంట్రస్ట్ పెరుగుతుంది. ఇచ్చేవారు కూడా సందేహిస్తారు. అలాంటి కార్యక్రమాలు చేసే పరిస్థితికి వచ్చారు. ఫైనాన్షియల్ పొజిషన్‌కు వస్తే, 2004వ సంవత్సరం వరకు ఒక్కపైసా కూడా ఎక్కడా బకాయిలు లేకుండా డిస్కంలను మేనేజ్ చేశాం. ఎక్కడన్నా కరెంట్ కొంటే ఇమ్మీడియట్‌గా డబ్బులు కట్టేవాళ్లం. ఎవరు కరెంట్ ఇవ్వాలన్నా 10పైసలు తక్కువకే ఇచ్చేవారు. వీళ్లొచ్చిన తరువాత రూ.17,200కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి విపరీతంగా ఈ డిపార్ట్‌మెంట్‌ను భ్రష్టు పట్టించారు, దివాళా తీయించారు తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

ఫైనాన్షియల్ సపోర్ట్ ఇవ్వడంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 7.8శాతం నాన్ ప్లాన్‌కు కానీ, ప్లాన్‌కు కానీ ఖర్చుపెడితే వీరు వచ్చిన తరువాత 5శాతం తగ్గించారు. ఎన్నోసార్లు చెప్పాం ఇదొక క్రూషియల్ సెక్టార్ దీనికి డబ్బులు తగ్గించొద్దు, తగ్గిస్తే ఇబ్బందులు వస్తాయి, ఉత్పత్తి పడిపోతే చాలా ఇబ్బందులొస్తాయంటే పట్టించుకొన్న పాపాన పోలేదు. టారిఫ్ విషయంలో అనాడు 30శాతంతో ఒక్కసారిగా పెంచారు. ఆనాడు నేనొక మాట చెప్పాను, ఈసారి పెంచుతున్నాం భవిష్యత్‌లో పెంచే పరిస్థితి ఉండదు, సమర్థత పెంచుతాం, అవసరమైతే కరెంట్ ఛార్జీలు తగ్గించే దిశగా చర్యతీసుకుంటామని ఆరోజు అసెంబ్లీలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆవిధంగా సమర్థత పెంచాం. పెంచింది ఒకేసారి 30శాతం అంటే రూ.1500కోట్లు పెంచితే ఎంతో గొడవ చేసిన ఈ కాంగ్రెస్‌పార్టీ హయాంలో 10సంవత్సరాలు రూ.28,835కోట్లు పెంచారు. సమాధానం ఏమి చెబుతారు అని అడుగుతున్నాను. ఈరోజు రూ.940కోట్లు పెంచితే మాట్లాడే మీరు...

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే నవ్వులు )

లెక్కలున్నాయి, వచ్చిచూసుకోవచ్చు. మీరు చేసిన పనులు చూస్తే, కాంగ్రెస్ పార్టీని అంటే వీళ్లెందుకు ఎందుకు ఉలిక్కిపడతారు అధ్యక్షా? 2004 నుండి 2014వ సంవత్సరం వరకు రూ.28,835కోట్లు పెంచారు. దీనిలో టారిఫ్ ఇంక్రీజ్ రూ.16000కోట్లు, ఎఫ్‌సీ రూ.12,700కోట్లు మొత్తం కలిసి డొమెస్టిక్‌కు 93శాతం పెంచారు. ఇండస్ట్రీకి 94శాతం పెంచారు. వాణిజ్యానికి 86శాతం పెంచారు. మరోప్రక్క డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ చూస్తే, అంతకు మునుపు ఒక పద్ధతి ప్రకారం పెట్టి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా, కరెంట్ అంటే టైం చూసుకుంటే కరెంట్ వచ్చేటట్లు చేస్తే, ఎక్కడా ఇన్‌ఫ్రాస్టక్చర్ లోటు రాకుండా, పవర్ షార్ట్స్ లేకుండా చూశాం.

అదే వీరొచ్చిన తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైన ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, చివరికి ఎక్కడ చూసినా వైర్లు కిందికి తగులుతూ, ఈ పది సంవత్సరాలలో విద్యుత్ షాక్‌తో 7,388మంది చనిపోయారంటే, అది ఎవరి పాపమో ఒక్కసారి ఆలోచించుకోవల్సిన అవసరం ఉంది. లైన్స్ అన్నీ తగులుతున్నాయి, షాక్‌లు కొట్టి మనుష్యులు చనిపోతున్నారని ఎన్నోసార్లు చెప్పాం. రాత్రి సమయాల్లో మనుషులు తిరుగుతున్నారు, చనిపోతున్నారంటే, ఎక్కడా మీరు చర్యలు తీసుకోలేదు. 7,388మంది చనిపోయారు.

అదేవిధంగా ట్రాన్స్‌మిషన్ లాసెస్. ఇంతకు మునుపు ఎనర్జీ ఆడిటింగ్ లేదు. అటువంటిది చరిత్రలో మొదటిసారిగా ఎనర్జీ ఆడిటింగ్ పెట్టాం. ఎక్కడికక్కడ వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నాం, 37 శాతం నుండి 23శాతానికి ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను తగ్గించాం. 14శాతానికి తగ్గిస్తే కాంగ్రెస్ హయాంలో తగ్గింది 8శాతం మాత్రమే. 9గంటలు నాణ్యమైన

విద్యుత్‌ను వ్యవసాయానికి ఇచ్చాం. జనవరి 2003లో కొన్ని ఇబ్బందులు వస్తే ఆ ఒక్క సంవత్సరం తప్ప మిగిలిన సమయంలో 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇచ్చాం.

...

అదేవిధంగా గృహాలకు కూడా ఎక్కడా కరెంటు కొరత పెట్టలేదు. గృహాలకు 24 గంటలు, పరిశ్రమలకు 24 గంటలు, వాణిజ్యానికి 24 గంటలు కరెంటు ఇచ్చాం. మీరు వచ్చిన తర్వాత ఏమి జరిగిందంటే మునిసిపల్ కార్పోరేషన్‌లలో 4 గంటలు, మునిసిపాలిటీలలో 6 గంటలు, మండల హెడ్ క్వార్టర్స్‌లలో 8 గంటలు, గ్రామాలలో 12 గంటలు చొప్పున కరెంటు కోతను విధించారు. ఇంకొక వైపు కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. లో క్వాలిటీ వలన ఎక్కడ చూసినా పంపుసెట్లు, బల్బులు కాలిపోయాయి. అన్నివిధాలా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. పరిశ్రమలకు వారంలో మూడు రోజులు కరెంటు కోతను విధించారు. 40 శాతం కరెంటు కోత పెడితే, 1,05,000 small scale industries sick అయిపోయాయి. వాటి మూలాన 11,25,000మంది ఉద్యోగాలను కోల్పోయారు. ఇది ఎంత దుర్మార్గమో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా కొన్ని స్టాండర్డ్స్ పెట్టాం. అప్పట్లో SoP పెట్టి, APERC అనే ఒక రెగ్యులేటరీ కమీషన్‌ను పెట్టి, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడైనా రిపేరు వస్తే, 24 గంటల లోపల ఎక్కడికక్కడ డిస్కమ్ ఖర్చు పెట్టేవిధంగా ఈ ప్రభుత్వం చేసింది. కానీ, గత 5 సంవత్సరాలలో పట్టించుకున్న నాథుడే లేడు. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) ఈరోజు రైతులే చందాలేసుకుని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తెచ్చుకునే పరిస్థితి వచ్చిందంటే, ఆనాటి పరిస్థితి చాలా దుర్మార్గంగా ఉంది.

అదేవిధంగా Renewable Energy ని కూడా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. 5.43 మెగావాట్లు ఉంటే, అది 533 మెగావాట్లు చేశాం. CAGRను 66 శాతానికి పెంచాం. వీళ్లు వచ్చిన తర్వాత 12 శాతం మాత్రమే పెంచారు. ఇంకోవైపు మీరు చూస్తే NTPC, Visakhapatnam లో ఉన్న సింహాద్రి ప్లాంటుకి సంబంధించి అప్పటి ప్రధానమంత్రి శ్రీ దేవగౌడ, కర్నాటక నుంచి మరియు తమిళనాడు నుంచి ఆర్థిక శాఖమంత్రి శ్రీ చిదంబరం గారిని కలిసి, మేము మీకు కోల్ లింకేజీ, నీళ్లు, ల్యాండ్ ఇస్తున్నాం కాబట్టి 100 శాతం కరెంటు మాకే ఇవ్వాలని కొట్లాడి, NTPC ద్వారా 100 శాతం కరెంటును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదే. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) అంతకుముందు ఆనవాయితీ ఎలా ఉండేదంటే, ఎక్కడైనా South India లో ఒక ప్రాజెక్టు వస్తే, నాలుగు రాష్ట్రాలకు వాటాలవారీగా పంచేవాళ్లు. ఆ ఆనవాయితీని పాటించకుండా, మీరు వచ్చిన తర్వాత అదే NTPC లో 500X2=1,000 మెగావాట్లు ఇస్తే, 46 శాతం మన రాష్ట్రానికి తీసుకుని, 54 శాతం వేరే రాష్ట్రాలకు ఇప్పించారంటే, తెలుగుదేశం పరిపాలనకు, కాంగ్రెస్ పరిపాలనకు చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా గత 9 సంవత్సరాలుగా పవర్ సెక్టార్‌ని స్ట్రీమ్‌లైన్ చేసి, దానిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో  ఆవిధంగా ప్రక్షాళన చేసి భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీస్‌గా తీసుకొచ్చి అన్నీ సమర్థవంతంగా నిర్వహిస్తే, 10 సంవత్సరాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ పది సంవత్సరాలు వెనుకకు తీసుకుపోయింది.  ఎక్కడా కరెంటు ఉండే పరిస్థితి లేదు. నేను ముఖ్యమంత్రిగా అయినరోజు డెఫిసిట్ చూస్తే 22 మిలియన్ యూనిట్లుగా ఉంది.  ఎక్కడ చూసినా కరెంటు కోసం గొడవలు, ఆందోళనలు, ధర్నాలు. ఇదీ పరిస్థితి అధ్యక్షా.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, నాకున్న అనుభవంతో అంతకుముందు ఆ శాఖలో చేసిన విధానం చూసిన తర్వాత  దానిని ప్రక్షాళన చేసి, నెల రోజుల లోపలే మళ్లీ కరెంటు కొరత లేకుండా చేసిన ఘనత కూడా ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదే. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) 22 మిలియన్ యూనిట్ల డెఫిసిట్ నుంచి రివర్స్ చేయగలిగాం.  కొంతమంది మిరాకిల్ చేశారా అని కూడా అన్నారు.  అవును మిరాకిల్ చేశాం . అసాధ్యం అనుకున్నదానిని సుసాధ్యం చేయగలిగామంటే, అదీ తెలుగుదేశం పరిపాలనకు, అంతకుముందు పాలించిన పరిపాలకుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మీకు తెలియజేస్తున్నాను.

NTPC Hedger ద్వారా 304 మెగావాట్స్ కరెంటును మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్నారని మంత్రిగారు నిన్న స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. రూ. 5.50 నుంచి రూ.6 ల చొప్పున 1170 మెగావాట్ల కరెంటును కొన్నాం.  రూ.4,957 కోట్లు ఖర్చు పెట్టాం.  నేను ఒకే మాట చెప్పాను.  ఎక్కువైనా ఫర్వాలేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరెంటు కొరత అనే మాట రాకూడదు, డెఫిసిట్ ఉండకూడదు, కరెంటును సకాలంలో ఇవ్వాలనే ఉద్దేశంతో రూ.6 లు చొప్పున రూ.4,957 కోట్లు ఖర్చు పెట్టాము.

అదేవిధంగా ఈరోజు 10,648 ఫీడర్ల నుంచి real time monitor చేస్తున్నాం. కృష్ణపట్నం యూనిట్-1 నుంచి 800 మెగావాట్లు కరెంటు వచ్చింది.  అదేవిధంగా ఇంకోవైపు మొన్ననే ఫిబ్రవరి 2015 లో యూనిట్-2లో 800 మెగావాట్లకు గాను 300 నుంచి 400 మెగావాట్లు కరెంటు వచ్చింది.

ఇంతే కాకుండా కోల్‌కు సంబంధించి మీరు చూస్తే, ఇంతకు ముందంతా కోల్ అనేది ఇష్టానుసారంగా వినియోగించుకున్నారు. మహానది నుంచి 49 శాతం కోల్ వస్తుంటే, దానిని 67 శాతానికి లింకేజిని పెంచి కోల్‌ను తెప్పించగలిగాం.  Western Coal Field తో Tie up చేసి మినిస్టరుగారితో మాట్లాడి, 1 మిలియన్ మెట్రిక్ టన్నులను తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుందని తెలియజేస్తున్నాను.

19 సోలార్ ప్రాజెక్టులు. 619 మెగావాట్లకు PPA లుకూడా ఫైనలైజ్ చేశాము. నేను ఢిల్లీకి వెళ్తే, నాకున్న అనుభవంతో పీయూష్ గోయల్‌గారితో మాట్లాడిన తర్వాత ఆయన ఏమి చెప్పారంటే Power for all, 24X7. ఎనర్జీ సేవింగ్‌లో గాని, దేంట్లో అయినా సరే అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబరు వన్ స్థానంలో ఉంటుందని, ఈ ప్రాజెక్టును మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ఇవ్వండి అని అడిగితే మూడు రాష్ట్రాలకు ఇచ్చారు. అవి రాజస్థాన్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్. (అధికారపార్టీ సభ్యుల చప్పట్లు) ఈ మూడు రాష్ట్రాలకిస్తే, మన రాష్ట్రం కూడా power for all లో 24X7 కింద మనం తీసుకొచ్చుకున్నాం.

అలాగే Nuclear Power Project Corporation Limited (NPPCL) నుంచి 50 మెగావాట్లను మన రాష్ట్రానికి ఇచ్చారు. 1 మిలియన్ మెట్రిక్ టన్నులను Western Coal Field నుంచి ఇచ్చారు. అదేవిధంగా మహానది నుంచి 49 శాతం నుంచి 67 శాతానికి లింకేజిని పెంచి కోల్‌ను తెప్పించగలిగాం. ఇందులో భాగంగా 400 మెగావాట్లు NTPC, Ultra Mega Super Critical Power Project ని పూడిమడక ,విశాఖపట్టణంలో ఏర్పాటు చేస్తున్నారు. మొన్ననే ల్యాండ్‌ని కూడా ఇచ్చాము, ఫేజ్-1 వర్క్ ప్రారంభమయ్యిందని కూడా మీకు తెలియజేస్తున్నాను. దీనిద్వారా ఉత్పత్తి అయ్యే కరెంటు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కే వస్తుంది తప్ప, వేరే రాష్ట్రాలకు ఇవ్వమూ అని చెప్పి హామీ ఇచ్చారు.

అదేవిధంగా Ultra Mega Solar Parks కి నాంది పలికాం. ఇందులో NTPC కి 1,000 మెగావాట్లు, అనంతపూర్‌లో MPVN కి 1,000 మెగావాట్లు, కర్నూలులో వీళ్లిద్దరూ ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. Government of India ఈ సోలార్ పార్క్‌ల కోసం రూ.500 కోట్లు గ్రాంటుగా ఇస్తున్నారు. ఇప్పటికే రూ.124 కోట్లు ఇచ్చారు. మిగిలిన డబ్బులు కూడా తొందర్లోనే వస్తాయి. దీనివల్ల సోలార్ పార్క్‌లకు సంబంధించి ప్రారంభ దశలో కొంచెం ధర ఎక్కువ అవుతుంది. Conventional energy మనకు కావాలి. Government of Indiaను ఒప్పించి కోల్ బ్లాక్ కూడా ఒకటి తీసుకుని, ఒరిస్సాలోనో, మధ్యప్రదేశ్‌లోనో తీసుకుంటే గనుక రూ.3.50 పైసలకే కరెంటు వచ్చే పరిస్థితి వస్తుంది. అక్కడ నుంచి ట్రాన్సిమిషన్ ద్వారా మన రాష్ట్రానికి తీసుకొస్తాం. మనం ఇక్కడ విద్యుత్ కోసం ఎక్కువ ఖర్చు పెట్టినా కూడా, ఇతర రాష్ట్రాలైన ఒరిస్సా, మధ్యప్రదేశ్ నుంచి తక్కువ ఖర్చులో విద్యుత్ తీసుకొచ్చి, ఆ రెండిటినీ బ్యాలెన్స్ చేసుకున్నట్లయితే, one of the best price తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యుత్‌ను అందించగలమనే ఉద్దేశంతో tie up చేశామని మీకు తెలియజేస్తున్నాను.

Power Grid Corporation వారు అనంతపూర్‌లో సోలార్ పార్క్ కోసం 765 KV Double Circuit Line and Transmission Linesని ఫైనలైజ్ చేస్తున్నారు. మొదటిది ఆంగోలా నుంచి వయా పలాస మీదుగా వేమగిరి వరకు, రెండవది అనంతపూర్‌లో ఫైనలైజ్ చేస్తున్నాం. ఈరోజు అనేక చర్యలు తీసుకున్నాం.

వచ్చే 5 సంవత్సరాలలో 50,000 పంపు సెట్లను పెట్టాలని Government of India రూ.110 కోట్లు ఇచ్చారు. 6,725 సోలార్ పంపులను పెట్టడం కోసం ముందుకు వెళ్తున్నాం. అదేవిధంగా రూ. 759 కోట్లు ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీమ్ కింద Deendayal Upadhaya Gram Jyoti Yojana (DDUGJY) కింద శాంక్షన్ చేశారు. దీనివల్ల 60 శాతం గ్రాంటు వస్తుంది, 40 శాతం లోను తీసుకుంటున్నాం. దేశంలో ఎనర్జీ సేవింగ్ కోసం 2.60 కోట్లు ఎల్.ఇ.డి. బల్బులు వస్తే...

...

అవన్నీ మనము తీసుకుని, ఇప్పటికే 37 లక్షల ఎల్.ఈ.డి. బల్బులను అనంతపురం, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాల్లో పెట్టాం. రాబోయే రోజుల్లో రాష్ట్రం మొత్తం స్ట్రీట్‌లైట్స్‌కు ఈ బల్బ్‌లే పెడతాం. మిగిలిన ఇళ్ళకు కూడా ఈ బల్బ్‌లు ఇచ్చి పెద్ద ఎత్తున ఎనర్జీ సేవింగ్స్ చేయబోతున్నాం. ఈవిధంగా సేవ్ అయిన కరెంటు ద్వారా వచ్చే డబ్బును, రీపేమెంట్ కొరకు ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అధ్యక్షా , డి.టి.ఆర్.లు, ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరు ఉంటే, 24 గంటల్లోపల పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో, డిస్కమ్‌ల ఖర్చుతో రిపేర్ చేయించే బాధ్యతను ప్రభుత్వం తీసుకునే విధానాన్ని మళ్ళీ ప్రవేశపెడుతున్నాం. అదేవిధంగా అధ్యక్షా, ఫ్రీ ఫోన్ కాల్స్. కంప్లైంట్ సెల్స్‌ను ఏర్పాటు చేశాం. ఐ.వి.ఆర్. సిస్టమ్‌ను ఉపయోగంలోకి తీసుకువస్తున్నాం.

ఒకప్పుడు కరెంట్ లాస్ అనేది ఎక్కువగా డిస్ట్రిబ్యూషన్‌లో థెఫ్ట్, కమర్షియల్ లాస్‌లు ఉంటే, ఈరోజు వీటిని కంట్రోల్ చేశాం. అదేమాదిరిగా ఈ లాసెస్ ఆల్ ఇండియా లెవల్లో కంటే ఈరోజు మన రాష్ట్రంలో తక్కువ లాసెస్ వచ్చేవిధంగా ప్రయత్నిస్తున్నాం. ఈరోజు ఈ లాస్ కేరళలో 10 శాతంగా ఉంది. 2013-14 సంవత్సరంలో మన రాష్ట్రంలో 12.6 శాతం ఉండగా, ఈ ఫిబ్రవ రిలో 11.5 శాతానికి తీసుకువచ్చాం. రాబోయే సవత్సరంలో కమర్షియల్ లాసెస్‌గానీ, టెక్నికల్ లాసెస్ గాని 8.9 శాతంగా ఉండాలని నిర్ణయానికి వచ్చాం. ఈ లాసెస్‌ను అంతర్జాతీయ స్థాయిలో చూసినట్లైతే, జర్మనీలో 5 శాతం ఉండగా, అమెరికాలో 5.5 శాతం ఉంది. రాబోయే సంవత్సరంలో మనం 8.9 శాతానికి ఈ కరెంట్ లాసెస్‌ను తీసుకురాగలిగితే, భవిష్యత్తులో ఈ లాసెస్‌ను 5 లేదా 6 శాతానికి తీసుకురాగలిగితే, అంతర్జాతీయ స్థాయిలో కూడా మన రాష్ట్రం ఇటువంటి కమర్షియల్, టెక్నికల్ కరెంట్ లాసెస్‌ను తగ్గించిన విషయంలో మంచి స్థానంలో ఉంటుంది.

ఈ సందర్భంగా రైతులందరికీ, ప్రజానీకానికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దొంగ కరెంటుని వాడడం మానేయండి. దానివల్ల నష్టం వస్తుంది. థెఫ్ట్, కమర్షియల్ లాసెస్ రెండూ కలిపితే ప్రస్తుతం 4 శాతంగా ఉన్నాయి. విశాఖపట్నం నెం.1 స్థానంలో ఉంది. దానికి కారణం కూడా, విశాఖపట్నంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. హెచ్.టి. ఎక్కువ ఉంది. అందువల్ల వాళ్ళు

నెం.1 స్థానంలో ఉన్నారు. ఎట్టిపరిస్థితులలోనూ థెఫ్ట్‌ను నియంత్రించాలనీ, టెక్నికల్ లాసెస్‌ను కూడా తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నాం. దీనివల్ల మనకు సమర్థత పెరిగే పరిస్థితి వస్తుంది. దానికి కూడా సహకరించాలని, తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. 2018-19 సంవత్సరాని కంతా, మన రాష్ట్రంలో 4,150 మెగావాట్ల విండ్ పవర్, 5000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తిని సాధించాలని ఒక టార్గెట్‌ను పెట్టుకున్నాం. ఈ సంవత్సరం కరెంటుని బాగా ఇవ్వగలిగాము. పోయిన సంవత్సరం 10 శాతం కోత పెట్టారు. అగ్రికల్చర్‌కు 12.5 శాతం, ఇండస్ట్రీకి 17.6 శాతం కోత విధించారు. ఈ 2014-15 సంవత్సరంలో 13.56 శాతం కరెంటుని అదనంగా వాడుకోగలిగారంటే అదీ తెలుగుదేశం పార్టీ చూపించిన చొరవ. ఇది అభివృద్ధికి సూచిక. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం అదనంగా 15 శాతం కరెంటుని కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2015-16 సంవత్సరానికి కనీసం 15 శాతం కరెంటుని అదనంగా ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇంకా ఎక్కువ వాడుకున్నా దాన్ని కూడా సరఫరా చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాం.

అదేమాదిరిగా, ఈరోజు కరెంటు చార్జీలను ఎందుకు పెంచవలసి వచ్చిందో, అదికూడా ఒకసారి చర్చించుకోవలసిన అవసరముంది. 2014-15 సంవత్సరంలో మన రాష్ట్రంలో పాపులర్ ప్రభుత్వాలు లేవు. గవర్నర్ పరిపాలనలో మన సమైక్య రాష్ట్రం ఉంది. 22.5 శాతం కరెంటు చార్జీలు పెంచాల్సిందిగా ప్రతిపాదనలు పంపుతూ, ఏ.పి.ఈ.ఆర్.సి. రికమెండ్ చేసింది. గవర్నరు పరిపాలనలో ఆ పెంపుదలను చేపట్టలేదు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత, కరెంటు చార్జీలను పెంచవలసిన అవసరం లేదు, అవసరమైతే ఫేస్ చేద్దాం, సబ్సిడీ ఇద్దామని నిర్ణయించుకుని, అక్కడి నుండి స్ట్రీమ్‌లైన్ చేసుకుంటూ వచ్చాను. దానివల్ల పోయిన సంవత్సరం ఎక్కడా కూడా ఒక్క పైసా కూడా కరెంటు చార్జీలు పెంచకుండా, మన రాష్ట్రంలో ఉన్న 22 మిలియన్ యూనిట్ల డెఫిసిట్‌ను ఈరోజుకు బ్యాలెన్స్ చేయగలిగాం. ఆవిధంగా ముందుకుపోగలిగామని నేను తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం 2015-16 సంవత్సరానికి, ఏ.ఆర్.ఆర్. అప్రూవ్ చేసిన మొత్తం రూ.25,515 కోట్లు. ఇందులో మనకు వచ్చే ఆదాయం రూ.22,329కోట్లు. రెవిన్యూ గ్యాప్ రూ.3,186 కోట్లు. బడ్జెట్‌లో రూ.3000కోట్లు కేటాయించాం. మిగిలిన రూ.186కోట్లు కూడా ఇస్తాము. ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం ఈ డబ్బులను ఇచ్చే బాధ్యత, వ్యవసాయానికి పూర్తిగా క్రాప్ సబ్సిడీ ఇచ్చే బాధ్యత, ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

అధ్యక్షా, అదేమాదిరిగా, ఈరోజు దీన్ని మేము పూర్తిగా ఆమోదిస్తున్నాం. ఎందుకంటే, మొత్తం 154.8 లక్షల వినియోగదారులుంటే, అందులో 133 లక్షల వినియోగదారులకు ఒక్క పైసా కూడా కరెంట్ చార్జీలు పెరగడం లేదు. అంటే 86 శాతం వినియోగదారులకు ఒక్క పైసా కూడా కరెంట్ చార్జీలు పెరగవు. మిగిలిన 14 శాతానికి మాత్రమే ఈ చార్జీలు పెరుగుతాయి. వివరాలు చూసినట్లైతే ఎస్సీ,ఎస్టీ ఎవరైతే 50 యూనిట్ల కంటే తక్కువ కరెంట్‌ని

వాడుకునే వాళ్ళు 8 లక్షల 50 వేల కుటుంబాలున్నాయో వారందరికీ ఉచితంగా కరెంట్‌ని ఇస్తున్నాం. అది అలానే కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. రెండవది, ఎవరైతే 200ల యూనిట్ల వరకు కరెంటుని వాడుకునే వారికి ఒక్క పైసా కూడా కరెంట్ చార్జీలు పెరగవు. వారికి కూడా యధాతథంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. 14 లక్షల 69 వేలమంది రైతులు కరెంటు మోటార్లు వాడుతున్నారు. వారికి కూడా ఒక్క పైసా కూడా పెరగదు. వారికి ఉచిత విద్యుత్‌ను యధాతథంగా ఇస్తామని తెలియజేసుకుంటున్నాను. వీళ్ళు కాకుండా, ఇంకా 9 లక్షల 50 వేల మంది ఎవరైతే 100 యూనిట్లు కమర్షియల్‌గా వాడే వారికి కూడా ఈ కరెంట్ చార్జీలు పెరగవు. దేవాలయాలు, చర్చ్‌లు, మసీదులు వీటికి కూడా కరెంట్ చార్జీలు పెరగవు. అదేమాదిరిగా, చేపల పెంపకం చేసుకునే వారికి, ప్రాన్స్ కల్చర్ చేసుకునే వారికీ ఈ చార్జీల పెంపు వర్తించదు. అదేమాదిరిగా బెల్లం తయారు చేసుకునేవాళ్ళు, చెరకు క్రషర్స్ పెడతారు... దానికి కూడా పెంచడంలేదు. పౌల్ట్రీ ఫార్మ్స్‌కుపెంచడంలేదు. మష్రూమ్ తయారీకి, ర్యాబిట్ ఫార్మ్స్‌కు, ఫ్లోరీ కల్చర్‌కు, కాటేజ్ ఇండస్ట్రీస్‌కు, దోభీ ఘాట్స్‌కు వీరందరికీ ఒక్క పైసా కూడా కరెంట్ చార్జీలు పెంచడంలేదని తెలియజేస్తున్నాను.

కరెంట్ చార్జీలు పెరిగింది కేవలం 12 లక్షల 30 వేల ఇండస్ట్రీలకి, వాణిజ్యానికి చెందిన వినియోగదారులకు మాత్రమే. అదికూడా పోయిన సారి 22.5 శాతం పెంచితే, రెండు సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచకుండా భరించి, ఈ సంవత్సరం నామినల్‌గా 5 శాతం పెంచడానికి రెగ్యులేషన్ కమీషన్ వారు ఒప్పుకున్నారు కాబట్టి, అదే 5 శాతం పెంచాము తప్ప ఒక్క పైసా కూడా ఎక్కువగా పెంచడంలేదని మీద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు, దొడ్డిదారిన విపరీతంగా వడ్డించారు. ఆరోజు చూసినట్లైతే ఫ్యూయల్ సప్లై అడ్జెస్ట్‌మెంట్–ఎఫ్.ఎస్.ఏ. పేరుతో వందల, వేల కోట్ల రూపాయలు వడ్డించారు. ఈరోజు నేను హామీ ఇస్తున్నాను. ఒక్కపైసా కూడా ఈ మధ్య కాలంలో పెంచం. ఇది ఈ ప్రభుత్వం ఇస్తున్న హామీ. మళ్ళీ పెంచేందుకు ఏమాత్రం కూడా అవకాశంలేదని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా ఒక్కొక్కసారి మిడ్ టర్మ్ కరెక్షన్ అని పెట్టేవాళ్ళు. మిడ్ టర్మ్ కరెక్షన్ అంటూ, ఇబ్బంది వచ్చిందంటూ దొడ్డిదారిన వడ్డించేవాళ్ళు. అదికూడా జరగదని నేను తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా, డొమెస్టిక్ చార్జీలు పెంచిన తరువాత మన రాష్ట్రంలో యావరేజ్‌గా రూ.3.45 పైసలు ఉంది. అదే తమిళనాడులో పాతరేటు, 2014–15 ప్రకారం రూ.4.05లు, కర్నాటకలో రూ.4.50లు, మహారాష్ట్రలో రూ.6.75లు, గుజరాత్‌లో రూ.5.62లు, మధ్యప్రదేశ్‌లో రూ.4.96లు, హర్యానాలో రూ.4.98లు. ఇళ్ళకు ఇచ్చే కరెంటులో అతి చౌకగా ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే, అది మన రాష్ట్రం, మొదటి రాష్ట్రమని గర్వంగా చెప్పగలుగుతున్నాను. అయినా ఇప్పటికి కూడా పెంచలేదు. పెంచకుండా, ఎవరైతే 200ల యూనిట్ల కంటే ఎక్కువగా వాడతారో వారికి మాత్రమే పెంచాం. ఇది కాకుండా ఈరోజు రెవిన్యూ ఫ్రమ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ మనకు

రూ.235 కోట్లు వస్తుంది. ఒక యూనిట్‌కు 6 పైసలు. వేరే రాష్ట్రాల్లో చూస్తే, మహారాష్ట్రలో దగ్గర, దగ్గర రూ.5,475కోట్లు, అంటే 81పైసలు ఒక యూనిట్‌కు వేస్తున్నారు. తమిళనాడులో రూ.1784కోట్లు, అంటే 28 పైసలు వేస్తున్నారు. మరొకపక్క గుజరాత్‌లో రూ.4,167 కోట్లు, అంటే 87 పైసలు వేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో రూ.624 కోట్లు, అంటే 19 పైసలు వేస్తున్నారు. ఆవిధంగా ఆలోచించినా, ఎలక్ట్రిసిటీ డ్యూటీ తక్కువ కలెక్ట్ చేసే రాష్ట్రం ఏదైనా ఉందంటే, అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఇంతకుమునుపే నేను చెప్పాను, లో-టెన్షన్ కనెక్షన్లలో 21.6 లక్షల కన్స్యూమర్స్‌కూ, హై-టెన్షన్‌లో ఉన్న మొత్తం 11,547 కనెక్షన్లకు మాత్రమే ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుంది.

...

అప్పట్లో తెలుగుదేశం పార్టీ చేసిన సంస్కరణల వల్ల గత ప్రభుత్వానికి కలిసివచ్చింది. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఈ రోజు వ్యవస్థ భ్రష్టు పట్టింది. ఎన్నికల సమయంలో 2008-09వ సంవత్సరంలో రూ.13లకు బయటి నుంచి కరెంట్ కొని రూ.6,000 కోట్లు బకాయిలు పెట్టారు. నేను చెప్పినట్లుగా వాళ్లు సక్రమంగా కరెంటు ఇవ్వలేకపోయారు కనుకనే చిన్నతరహా పరిశ్రమలు దెబ్బతినడం వల్ల విపరీతమైన ఇబ్బందులు వచ్చాయి. పైగా వాళ్లు కరెంటు ఛార్జీలు విపరీతంగా వడ్డించినవి ఒకసారి గమనిస్తే 2008-09వ సంవత్సరంలో ఎఫ్ఎస్ఏ మాత్రమే రూ.1139 కోట్లు, 2009-10వ సంవత్సరంలో రూ.1400 కోట్లు, 2010-11వ సంవత్సరంలో రూ.2068 కోట్లు, 2011-12వ సంవత్సరంలో రూ.3957 కోట్లు, 2012-13వ సంవత్సరంలో రూ.3645 కోట్లు, గత ప్రభుత్వం చేసిన పాపానికి వడ్డీతో సహా మొత్తం రూ.12,710 కోట్లు ఎఫ్ఎస్ఏ వినియోగదారులు చెల్లించే పరిస్థితి వచ్చింది. రూ.12,710 కోట్లు ఎఫ్ఎస్ఏ టారిఫ్ కూడా పెంచారు. 2010-11వ సంవత్సరానికి రూ.1,035 కోట్లు, 2011-12వ సంవత్సరానికి రూ.1,715 కోట్లు, 2012-13వ సంవత్సరానికి రూ.5,011 కోట్లు, 2013-14వ సంవత్సరానికి రూ.5,344 కోట్లు, మొత్తం రూ13,105 కోట్లు, వివిదాలు రూ.3,000 కోట్లు, మొత్తం కలిపి (12,710+16,105) రూ.28,815 కోట్లు పెంచారు.

ప్రస్తుతం ఐదు శాతం చొప్పున అతి తక్కువగా విద్యుత్తును ఉపయోగించే వినియోగదారులపై రూ.940 కోట్లు పెంచాం. ఈ ప్రభుత్వం పేద వారిపై భారం వేయదు. సమర్థత పెంచడానికి సంస్కరణలు తీసుకొనివస్తున్నాం. కరెంట్ కోతలు లేకుండా చూడాలనుకుంటున్నాం. ఎనర్జీ ఆడిటింగ్ పెడుతున్నాం. శాసనసభ్యులు గాని, ప్రజానీకం గాని వారు ఇంట్లో కూర్చుని డిస్ట్రిబ్యూషన్‌కు ఎంత కరెంటు వచ్చింది, ఏ సమయంలో వచ్చిందో పర్యవేక్షించుకొనే విధంగా చేస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

భవిష్యత్తులో ప్రతి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో, ఫీడర్‌లో ఎంత కరెంటు వచ్చిందో, ఎంత కరెంటు వాడారో, ఎంత డబ్బులు వచ్చాయి, ఎంత కరెంటు దొంగతనంగా వాడారో, ఎంత commercial loss అయ్యిందన్న వివరాలు కూడా అందరికీ అందుబాటులో ఉంచుతాం. పవర్ సెక్టార్ బాగుపడాలనేదే నా ఆలోచన. ప్రపంచంలో, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌పై సుముఖత చూపిస్తున్నారంటే దానికి కారణం ఇక్కడ కరెంటు, పరిపాలన బాగున్నాయని, పెట్టుబడులకు తగిన ప్రతిఫలం వస్తుందని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తే ఇంకా ఎక్కువ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లో వెళితే కరెంటు లేదని నిలదీసేవారు. ఇప్పుడు మేము కరెంటు ఇవ్వగలుగుతున్నామని ధైర్యంగా చెప్పుకొనే పరిస్థితికి తీసుకొచ్చాం.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఒక పద్ధతి ప్రకారం చేశాం. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెగ్యులేటరీ సెటప్‌ను తీసుకొచ్చాను. రెగ్యులేటరీ కమీషన్ ముఖ్య బాధ్యత ఏమంటే ప్రజలలోకి వెళ్ళి, ప్రజలతో చర్చించి, ప్రజలందరూ ఇచ్చిన అభ్యంతరాలు, విజ్ఞాపనలు తీసుకొని, ప్రభుత్వం ఎక్కడైనా తప్పుచేసి ఉంటే వాటిని సరిచేయడానికి ప్రజల అభిప్రాయాల ప్రకారం సిఫారసులు చేస్తారు. వారు చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించాల్సి ఉంటుంది.

గత ప్రభుత్వ పాలనలో రెగ్యులేటరీ కమీషన్లు కూడా సరిగా పనిచేయకుండా చేశారు. ఆ పది సంవత్సరాలు రెగ్యులేటరీ కమీషన్లు సరిగా పనిచేసి ఉంటే రూ.28,815 కోట్లు పెంచాల్సిన అవసరం లేదు. ఆ వ్యవస్థలపై ప్రభుత్వమే పెత్తనం చేసి, రెగ్యులేటరీ వ్యవస్థను డమ్మీ వ్యవస్థగా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మా ప్రభుత్వం మంచి రెగ్యులేటరీ కమీషన్‌ను వేసింది. ఈ వ్యవస్థ రాష్ట్రమంతా తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వానికి రెకమెండేషన్స్ ఇచ్చారు. అందుకే ఈ రిపోర్టు రాకమునుపే ప్రకటించాలని అనుకున్నాం. మేము దొడ్డిదారిన వ్యవహారాలు చేయాల్సిన పనిలేదు. ధైర్యంగా ప్రజలకు చెప్పగలుగుతాం, వారిని మెప్పించగలుగుతాం, కారణాలు చెప్పి ముందుకు వెళతాము తప్ప మరో ఆలోచన లేదు. కమీషన్‌కు నేను నిన్ననే చెప్పాను. మీరు ఎప్పుడు రిపోర్టు ఇచ్చినా మేము సిద్ధంగా ఉన్నాం, దానిని అమలు చేస్తామన్నాను. మీరు కొన్ని నార్మ్స్ కూడా పెట్టండని చెప్పాను. రెగ్యులేటరీ కమీషన్‌ను నియమించడంలో ముఖ్య ఉద్దేశం టారిఫ్ నిర్ణయించడానికే కాదు, దీనిని రచన చేసింది నేనే కనుక నాకు ఆలోచన ఉంది. వినియోగదారుడికి మెరుగైన కరెంట్ ఇవ్వాలి, మెరుగైన సేవలు అందించాలి, కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉండాలి, డిపార్ట్‌మెంట్ బాధ్యతతో ప్రవర్తించాలి. ఇవన్నీ రెగ్యులేటరీ కమీషన్‌లో పెట్టి ప్రమాణాలు తయారుచేయమని చెప్పాం. ఆ ప్రమాణాల ప్రకారం కరెంటు సరిగా వస్తుందా, క్వాలిటి సరిగా వస్తుందా, సర్వీస్ స్టాండర్డ్స్ ఏ విధంగా అమలుచేస్తున్నారు, ఎక్కడైనా కాస్ట్ తగ్గించే అవకాశముందా, విద్యుత్ దుర్వినియోగం అయితే ఏమి చేయాలి ఇవన్నీ

రెగ్యులేటరీ కమీషన్ స్టడీ చేసి రెకమెండేషన్లు ఇస్తే, మా డిపార్టుమెంట్, మేము చేయడానికి సిద్ధంగా ఉన్నాం. తొమ్మిది నెలలలో ఏ విధంగా పనిచేయగలుగుతారో చేసి చూపించిన డిపార్ట్‌మెంట్ భారతదేశంలో మన రాష్ట్రంలో ఉండే ఎలక్ట్రిసిటీ బోర్డ్. నేను కేంద్రమంత్రి దగ్గరకు వెళితే ఆయన ఒక మాట అనేవారు. మీరు ఒకసారి వచ్చి చెప్పి వెళుతున్నారు. మీ సభ్యులు వందసార్లు వచ్చి వెళుతున్నారని, మేము చెప్పినవన్నీ కూడా బ్రహ్మాండంగా చేయగలిగింది ఒక్క ఆంధ్రప్రదేశ్ తప్ప ఎక్కడా చేయడం లేదని మంత్రి గారు చెప్పారు. మన రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా ప్రక్క రాష్ట్రాలు తీసుకున్నారు. 24 x 7 పెట్టుకున్నారు. దాదాపు రూ.15,000 కోట్లు గ్రాంట్ రూపేణా కేంద్రప్రభుత్వం ఇవ్వడానికి ముందుకొచ్చింది. వారు ఇచ్చే గ్రాంట్ గాని, పెట్టుబడులు గాని సమకూర్చుకుంటే భారతదేశంలో నెం.1 వ్యవస్థగా దీనిని తయారుచేస్తాం. One of the best standards in the World పవర్ సెక్టార్‌గా తయారుచేయడానికి మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేస్తున్నాను.

ఐదు శాతం మాత్రమే పెంచి, 16 శాతానికి మాత్రమే భారం వేశాం. ద్రవ్యోల్బణం 5, 6 శాతం పెరుగుతుంది. దీనిని రాజకీయాలు చేయకండి ప్రజలు గమనిస్తున్నారు. దీనిని అందరూ పూర్తిగా సమర్థించి, ఈ సెక్టార్‌ను బలోపేతం చేయడానికి సహకరించమని ప్రతి ఒక్కరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి ప్రసంగం చాలా బాగుంది. చక్కటి అబద్ధాలతో చక్కటి కథలు చెప్పారు. గతం గురించి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. గతం గురించి మాట్లాడితే, చంద్రబాబు నాయుడు గారి 9 సంవత్సరాల పరిపాలనలో కరెంట్ చార్జీలు ఎనిమిదిసార్లు పెంచారు. వారి గెజిట్ 'ఈనాడు' పత్రికలో వచ్చిన కథనాలు.....

(ఈ సందర్భంలో 'ఈనాడు' దినపత్రిక ప్రతిని సభకు చూపిస్తూ అందులో విషయాలను చదవసాగారు)

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

1995-96వ సంవత్సరంలో 19 శాతం, 1996-97వ సంవత్సరంలో 32 శాతం, 1997-98వ సంవత్సరంలో 10 శాతం, 2000-01వ సంవత్సరంలో 14.8 శాతం. 2004-09 సంవత్సర కాలంలో దివంగత నేత, ప్రియతమ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఒక్క రూపాయి కరెంటు ఛార్జీలు కూడా పెరగలేదు.

...

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్త పరిచారు)

(అధికారపక్షసభ్యులచే సభకు స్వల్ప అంతరాయం)

ఇదే కిరణ్‌కుమార్ రెడ్డి సర్కారు గురించి చంద్రబాబునాయుడు గారు మాట్లాడారు. ఇదే కిరణ్‌కుమార్ రెడ్డి సర్కారులో 23,000 పైచిలుకు పెరిగాయి. అందులో రెగ్యులర్ ఛార్జీలు రూ.12,494 కోట్లు పెరిగాయని, సర్దుబాట్ల ఛార్జీల మొత్తం రూ.10,962 కోట్లు అని ఈ రెండూ కలిపితే దాదాపుగా రూ.23,456 కోట్లు పెరిగాయని ఇదే చంద్రబాబునాయుడు గారు చెబుతూ వచ్చారు. ఇదే చంద్రబాబునాయుడు గారు ఆరోజు కిరణ్ సర్కార్.... ఆరోజు కాంగ్రెస్ సర్కార్ ఇంత దారుణంగా రేట్లు పెంచుతోందని, అప్పటి ప్రతిపక్షాలన్నీ కలిసి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంలో ఉండి కూడా విప్ జారీచేసి మరీ ఎందుకు ఆ కిరణ్ సర్కారుని కాపాడారని అడుగుతున్నా.

(ప్రతిపక్షసభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

ఆ రోజు చంద్రబాబునాయుడుగారు విప్ జారీ చేసి, కిరణ్ సర్కార్‌ని కాపాడిన రోజు 294మంది శాసనసభ్యులు ఉన్న అసెంబ్లీలో, half way mark అంటే 148మంది శాసనసభ్యులు కాగా అవిశ్వాస తీర్మానం వీగిపోయే సమయానికి కిరణ్ సర్కార్‌కి కేవలం 146మంది శాసనసభ్యులు మాత్రమే మద్దతు తెలిపారు. అంటే half way mark కన్నా ఇద్దరు సభ్యులు తక్కువ. మరి ఆరోజు చంద్రబాబునాయుడు గారు విప్ జారీచేసి మరీ, కిరణ్ సర్కార్‌ని కాపాడకపోయి ఉంటే, కిరణ్ సర్కారు ఉండేదే కాదు. రాష్ట్ర విభజన కూడా జరిగుండేది కాదు అన్నది వాస్తవం కాదా అని అడుగుతున్నా.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబునాయుడుగారు విప్ జారీచేసి కిరణ్ సర్కార్‌ని కాపాడిన రోజు గుర్తుకి తెచ్చుకుంటే, ఆరోజు ఉన్నది 'తెలుగు కాంగ్రెస్' కాదా? అని అడుగుతున్నా. అధ్యక్షా, చంద్రబాబునాయుడిగారిని సైకో అంటారా, నన్ను సైకో అంటారా ఒకసారి మీ మనస్సాక్షిమీద చెయ్యివేసి అడిగితే ఎవరు సైకోలా కనపడతారో అర్థమౌతుంది. ఎవరు కళ్లని పెద్ద పెద్దవి చేసి భయపెడుతున్నారో అందరికీ అర్థమౌతుంది. కాబట్టి గుండెల మీద చేతులు వేసుకుని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

అధ్యక్షా, ఇదే చంద్రబాబునాయుడు గారు 'క్రిసిల్' రేటింగ్ గురించి మాట్లాడారు. అయ్యా, చంద్రబాబునాయుడుగారూ, 2004-09వ సంవత్సరం వరకూ ఆ దివంగతనేత, ప్రియతమనాయకుడు రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూపాయి కరెంటు ఛార్జీలు పెంచకపోగా, ఇండస్ట్రియల్ టారిఫ్ కూడా వరుసగా తగ్గించిన ఘనత ఆ దివంగతనేత, ప్రియతమనాయకుడు రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కింది.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అది ఒకటే కాకుండా 2004-09 మధ్య కాలంలో ఆ దివంగతనేత పరిపాలనలో 'క్రిసిల్' రేటింగ్ విషయంలో కూడా A.P.Transco & Genco ట్రిపిల్-ఎ రేటింగ్ (AAA rating) వచ్చింది కూడా ఆ ఐదు సంవత్సరాలలోనే అన్న సంగతి మర్చిపోవద్దండి అని చెబుతున్నాను. అవి మాత్రం చంద్రబాబునాయుడుగారు కన్వీనియెంట్‌గా చెప్పకుండా పక్కనపెడతారు.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

చంద్రబాబునాయుడు గారు, 1993-2004 మధ్య కాలంలో మొత్తంగా ఆ రోజు 23,095 మిలియన్ యూనిట్లు మాత్రం సప్లై చేసే రోజులలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత 9 సంవత్సరాలు, 2004 దాకా ఆయనే ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఆ 9 సంవత్సరాల కాలంలో చంద్రబాబునాయుడిగారి హయాంలో జరిగిన ఎనర్జీ సప్లై అంటే ఇంతకుముందు 29,095 మిలియన్ యూనిట్‌ల ఎనర్జీ సప్లై అయితే, చంద్రబాబునాయుడుగారు 10 సంవత్సరాల పాలనా కాలంలో 2004వ సంవత్సరం చివరికి 34,446 మిలియన్ యూనిట్లు అంటే పెరుగుదల కేవలం 11,000 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలుసుకోండి. అదే ఆ దివంగతనేత ప్రియతమనాయకుడు రాజశేఖర్‌రెడ్డి హయాంలో 2004లో ఆ దివంగతనేత వచ్చే నాటికి 34,446 మిలియన్ యూనిట్లు అయితే 2009 వచ్చేసరికి సప్లైడ్ ఎనర్జీ 59,119 మిలియన్ యూనిట్లుగా నమోదయ్యింది.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గుర్తు తెచ్చుకోండి. మీరు ఈరోజు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ల గురించి మాట్లాడుతున్నారు. మీ హయాంలో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లు పెరిగాయని, మీ హయాం తరువాత ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లు తగ్గాయని. నేను రాసి ఇస్తాను ఇవాళ ఏ ఛాలెంజ్‌కి అయినా సరే రెడీ నేను. మీరు ఒకవేళ అబద్ధాలు ఆడుతున్నారూ అంటే మీ ముఖ్యమంత్రి పదవికి మీరు రాజీనామా చేస్తారేమో చెప్పండి. మేము రెడీగా ఉన్నాం తీసుకోడానికి.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లను మేము చూపిస్తాం. మీరు చెబుతున్నట్టుగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లు దారుణంగా పడిపోయిన పరిస్థితి 2004 నుంచి 2009 వరకూ ఎప్పుడూ వచ్చింది కాదు అని మర్చిపోవద్దని చెబుతున్నాను. ఇదే సభలో నా మొట్టమొదట బడ్జెట్ స్పీచ్‌లో A.P.Transco ముద్రించిన పుస్తకాన్ని ఒకటి చూపించి, పేజీని కూడా ఓపెన్ చేసి మీ అందరికీ కూడా ఇదే సభలో చూపించాను. ఎవరెవరి హయాంలో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లు ఏవిధంగా ఉన్నాయి అన్న విషయానికొస్తే....

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, 2013లో ఎన్నికలకు వెళుతున్న సమయంలో చంద్రబాబునాయుడు గారు అన్న మాటలు 'సర్కారు కరెంటు రేట్లు పెంచిందా? సర్కారుపై తిరగబడండి' మీ గెజిట్ పేపరులోవి 'సర్కారుపై తిరగబడండి, 'ఛార్జీలు తగ్గిస్తాను, ఇప్పటికే కిరణ్ సర్కారు దండిగా పెంచింది, సర్కారుపై తిరగబడండి, నేను వస్తూనే ఛార్జీలు తగ్గిస్తాను' అన్న మాటలు. ఈరోజు ఎన్నికలు అయిపోయాయి. ప్రజలతో పని తీరిపోయింది. పనితీరిపోయింది కాబట్టి, వారికి ఇచ్చిన మాటను కూడా పక్కన పెట్టేసి, మళ్లీ ఛార్జీలను పెంచడం మొదలు పెట్టారు. ఇదే చంద్రబాబునాయుడుగారు తన ప్రసంగంలో మాట్లాడుతూ మేము పెంచిన ఈ కరెంటు ఛార్జీలు చాలా తక్కువ, చాలా తక్కువమందికి మాత్రమే ఎఫెక్ట్ అవుతుంది అని చెబుతూ వచ్చారు. మేము పెంచిన రేట్లు పక్క రాష్ట్రాల కన్నా చాలా తక్కువలో ఉన్నాయని కూడా చెబుతూ వచ్చారు. ఎప్పుడైనా చంద్రబాబునాయుడుగారు గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత పరిస్థితి ఏమిటంటే గతంలో ప్రభుత్వాలు వ్యవసాయ కరెంటు కనెక్షన్ల మీద వదిలేసిన ఛార్జీలను సైతం చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ రైతుల దగ్గర నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఒక్క తుని నియోజకవర్గంలోనే 40 లక్షల రూపాయల వరకూ ముక్కు పిండి రైతుల దగ్గర నుంచి వసూలు చేశారు. ఇదే చంద్రబాబునాయుడు గారు చెబుతూ మేము వర్తింపజేసింది చాలా తక్కువ మందికి మాత్రమే వర్తిస్తుందని చెబుతున్నారు. అసలు 200 యూనిట్లు అన్నది మీకు ఎప్పుడైనా తట్టిందా, ఏ పేదవాడి ఇంటికి వెళ్లినా కనీసం 200 యూనిట్లు కాలుస్తాడు అని. 3 ట్యూబ్ లైట్లు ఉంటే కనీసం 45 యూనిట్లు, 2 ఫ్యాన్లు ఉంటే కనీసం 55 నుంచి 60 యూనిట్లు, ఒక టీవీ ఉంటే కనీసం 80 యూనిట్లు ఖర్చు అవుతాయి. ఒక సెల్‌ఫోన్ చార్జర్ ఉన్నా కూడా కనీసం 40 యూనిట్లు పైనే అవుతుంది. నేనొక హీటర్ గురించి మాట్లాడడం లేదు. పేదవాడి స్నానం చెయ్యడానికి వేన్నీళ్ల కోసం గంటసేపో, రెండు గంటలసేపో వాడే హీటర్ గురించి మాట్లాడడంలేదు. Basic requirement ల ప్రకారం లెక్కలు వేసుకున్నా కూడా ఏ పేదవాడి ఇంట్లో అయినా కనీసం 200 పైచిలుకు యూనిట్లు మాత్రమే కాల్తాయని స్పష్టంగా అర్థం అవుతుంటే, మీరు ఈరోజు చేస్తున్నది ఏమిటంటే 200

యూనిట్లు దాటితే పరిస్థితి ఏమిటంటే రూ.6.70 పైసలు షాక్ కొట్టే రేట్లు ఉన్నాయి. రూ.6.70 పైసలు అనేది పక్కన కర్ణాటకలో, తమిళనాడులో లేదు. ఎక్కడా లేవు సార్ ఈరేట్లు. ఒక్క మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఇంకా ప్రైవాటి గురించి నేను ముట్టుకోలేదు సంతోషపడండి అంటున్నారు. ప్రైవాటి గురించి చూస్తే 151–200 యూనిట్లకు రూ.5.63పైసలు ఒక్క మన రాష్ట్రంలో తప్ప ఆ రేట్లు కూడా ఎక్కడా లేవు.

...

అధ్యక్షా, ఇక్కడ ఒకటి చెప్పాలి. గతంలో కిరణ్ సర్కారు మరియు కాంగ్రెస్ సర్కారు రేట్లు పెంచారు. ఎందుకయ్యా పెంచారు అంటే ప్రతి సందర్భంలోనూ వారు చెప్పిందేమిటంటే మమ్మల్నేం చెయ్యమంటారు, బయట బొగ్గు రేట్లు పెరిగాయి, ఇంటర్నేషనల్ స్థాయిలో రేట్లు పెరిగాయి కాబట్టి మేం పెంచక తప్పలేదన్నట్లు వాళ్ల దగ్గర్నుంచి అప్పట్లో వినిపించేది. ఇవాళ పరిస్థితి ఏమిటంటే ఇంటర్నేషనల్ మార్కెట్లో బొగ్గు రేట్లు 102 డాలర్ల నుండి 60 డాలర్లకు పడిపోయిన పరిస్థితి మనకు కనిపిస్తూ వుంది. ఇదొక్కటే కాదు. మనకు చాలావరకు కోల్ ఇండియా బొగ్గు సప్లై చేస్తుంది. కోల్ ఇండియా వారు మనకు సప్లై చేసిన రేట్లు ఒకసారి గమనించినట్లయితే 2010-11లో రూ.11,187/-లు ఒక టన్ను రేటుంది. 2011–12లో అది రూ.1,441/-లు పెరిగింది. అప్పట్లో కాంగ్రెస్ వాళ్లని ప్రతిసారి నిలదీసినప్పుడు, దబాయించినప్పుడు వాళ్లెప్పుడూ ఆ మాట చెప్పుకొచ్చేవారు. 2013-14లో అది రూ. 1466/లుంటే 2013-14లో అది రూ.1462/-లకు తగ్గింది. అంటే పెరుగుదల కాకుండా డొమెస్టిక్ కోల్ ధరలు కాస్తో కూస్తో తగ్గిన పరిస్థితి కనిపిస్తుంది. మరో వైపున ఇంటర్నేషనల్ మార్కెట్ ధరలు చూసినట్లయితే 140/130/102 నుంచి 62 డాలర్లకు పడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. మరి ఇంతగా పడిపోయిన పరిస్థితి కనిపిస్తున్నప్పుడు కరెంటు ఛార్జీలు ఎందుకు పెరగాలని నేను అడుగుతున్నాను. పెరిగిందంతా అప్పుడే పెంచేశారు. వరుసగా పెంచారు కాబట్టే అప్పుడు మేము అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు పోయాం. కాంగ్రెస్ వారు అప్పుడు వరుసగా నాలుగైదేళ్లు ఎడాపెడా పెంచేశారు. వాళ్లు ఆ విధంగా పెంచిన తరువాత ఇప్పుడు పెంచాల్సిన అవసరం లేకున్నా మళ్లీ మీరు కూడా అదే పద్ధతుల్లో పెంచుకుంటూ పోతున్నారు. అదే పద్ధతి కొనసాగిస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఇదే కాదు. 304 మెగావాట్లు అదనంగా మీకు ఇస్తున్నామని ఇవాళా, నిన్నా కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. కేంద్రం ఇస్తామని చెబుతున్నది చూస్తే ఇది ఎండాకాలం, ఎంతో అవసరమైన సమయంలో ఇస్తున్నారు కాబట్టి వాళ్లిస్తున్న రేటు కూడా అతి స్వల్పమైన రేటుకే కాబట్టి వాళ్లిస్తున్న అదనపు కరెంటు మనకు బోనస్‌గా వస్తున్నది కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో రేట్లు పెంచాల్సిన అవసరమేముందని నేను చంద్రబాబునాయుడిగారి సర్కారును గట్టిగా నిలదీస్తున్నాను. వీళ్లు రేట్లు పెంచడానికి ఎటువంటి హేతుబద్దతా లేదు. ఎటువంటి న్యాయ

అంగీకారమూ లేదు. వీళ్లు రేట్లు ఎందుకు పెంచుతున్నారంటే ఉన్న డిమాండు కన్నా ఎక్కువ డిమాండు చూపించి వీళ్లు ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు బయట పిపిఏలు చేసుకుంటున్నారు. పిపిఎలను జస్టిఫై చేసుకోవడం కోసం, ఆ పిపిఎల నుంచి పవర్ కొనుగోలు చేయకపోతే పెనాల్టీ కింద రూ.570 కోట్లు కట్టాలనే పెనాల్టీ క్లాజుకు కూడా వాళ్లు ఎంటర్ అవుతున్నారు. వాళ్లకు మేలు చేయడం కోసమే వీరు ప్రజలపై అదనపు భారం మోపుతున్నారన్నది ఇక్కడ క్లియర్‌గా అర్థమవుతున్న సన్నివేశం. ఇవన్నీ మీకు కనపడవు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రజలపై వడ్డన భారం విధించాలన్నదే మీ కోరిక. ఈ సందర్భంగా నేను ఒక్కటయితే చెబుతున్నాను. We will oppose this hike and we want this Government to roll back this hike అని చెప్పి నిలదీస్తూ గట్టిగా అడుగుతున్నాను. టైమ్ ఎక్కువగా లేదని మీరు చెప్పారు. మా తరఫున ఇంకొక స్పీకర్‌కు అవకాశమిస్తే మేం చాలా సంతోషిస్తాం. చంద్రబాబునాయుడుగారు 45 నిమిషాల టైమ్ తీసుకుంటే నేను కేవలం 20 నిమిషాల్లోనే ముగిస్తున్నాను. మా పార్టీ తరఫున ఇంకొక స్పీకర్‌కు కూడా మీరు అవకాశమిస్తే ఆయన కూడా ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాల మీద చెప్పగలుగుతారు. దయవుంచి ఆయనకు కూడా అవకాశమివ్వవలసిందిగా సవినయంగా ప్రార్థన చేస్తున్నాను. నేను కూడా సబ్జెక్ట్ పైనే మాట్లాడాను తప్ప ఎక్కడ కూడా సబ్జెక్ట్‌ను డీవియేట్ కాలేదన్న విషయాన్ని దయచేసి గమనికలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఎవరేమన్నారు? ఇప్పుడు ఎవరేమన్నారు మిమ్మల్ని జగన్మోహన్ రెడ్డి గారూ? సభలో ఎవరేం మాట్లాడినా వినాలి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, విద్యుత్ మీద ఎంత అవగాహన వుందన్నది ఇప్పుడు మాట్లాడిన సభ్యుల మాటలు విన్న తరువాత పూర్తిగా అర్థమయింది.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు )

వినండమ్మా వినండి.... అధ్యక్షా, ఒక పద్ధతి లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. నేను ఒక విషయం సూటిగా మీ ద్వారా అడుగుతున్నాను. రాష్ట్రంలోని సామాన్య పౌరుడికి కూడా అర్థమయ్యేవిధంగా నాలుగైదు విషయాలు సభ దృష్టికి తీసుకొస్తాను. రాజశేఖర రెడ్డి గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు, రోశయ్య గారు గత పది సంవత్సరాల్లో ఎవరు పరిపాలన చేసినా రూ.28 వేల కోట్ల రూపాయలు సర్‌ఛార్జ్ మీద పెంచి 18 గంటలు పవర్‌కట్ విధించిన ప్రభుత్వం గొప్పదా, ఒక్క పైసా పెంచకుండా...... అర్థం చేసుకోవాలి... రూ.28 వేల కోట్ల రూపాయలు పెంచి గ్రామాల్లో 18 గంటల పాటు కరెంటు లేని పరిస్థితి కల్పించిన ప్రభుత్వాలు గొప్పవా లేక ఒక్క పైసా పెంచకుండా....... అధ్యక్షా, మే నెల 7వ తారీఖున చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి పరిస్థితులు ఎలా

ఉండేవో అందరూ ఆలోచించండి. మనముండే గ్రామాల్లో 18 గంటల పాటు కరెంటు లేని పరిస్థితి వుండేది. పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ కూడా మూతపడే పరిస్థితులు రాష్ట్రంలో వుంటే చంద్రబాబు నాయుడు గారు ఒక నెల రోజుల్లోనే 24 గంటల పాటు కరెంటు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కింది. దటీజ్ చంద్ర బాబునాయుడుగారు. (అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు వినిపించాయి.) జగన్మోహన్ రెడ్డి గారు అసలు విషయాలేవీ మాట్లాడటం లేదు. సంబంధం లేని విషయాలన్నీ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ రోజు పేదవాడు కూడా 200 యూనిట్ల కంటే ఎక్కువ కాలుస్తున్నాడని సభను తప్పుదోవ పట్టించాడు. ఈ రోజు రాష్ట్రంలో 13 జిల్లాలున్నాయి. మేం లెక్కలు చెప్పామంటే ఏదో నీలాగా చదువు లేని విషయంగా కాకుండా తెలుసుకోని విషయంగా కాకుండా మేం మాట్లాడడం లేదు. ఈ రోజు రాష్ట్రంలోని 13 జిల్లాలలో 200 యూనిట్ల కంటే తక్కువ కాల్చిన కుటుంబాలు 86 శాతమున్నారని రికార్డు పరంగా మేం చెబుతున్నాం. కాని మూడు బల్బులకు ఇన్ని యూనిట్లు, ఒక సెల్‌కు ఛార్జ్ చేస్తే ఇన్ని యూనిట్లని ఇష్టానుసారంగా, ఒక పద్ధతీ పాడూ లేకుండా ప్రతిపక్షనాయకుడు మాట్లాడాడు. నేను అడుగుతున్నాను. రోశయ్య గారిని, కిరణ్ కుమార్ రెడ్డి గారినీ పక్కన పెడదాం. 2008లో రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అదైనా మీకు తెలుసా? 2008లో యూనిట్‌కు రూ.14 చొప్పున బయట కొని ఈ రాష్ట్రంలో విద్యుత్ ఇచ్చారు. రాష్ట్రంలో ఎలాగైనా సరే పీక్‌టైమ్‌లో కరెంటు కోత ఉండకూడదని మేం ఐదు రూపాయల చొప్పున కొని పవర్ ఇస్తే 13 రూపాయలకు కొన్న రాజశేఖర రెడ్డి గొప్పవాడా ఐదు రూపాయలకు కొన్న చంద్రబాబు గొప్పవాడా ఎవరు గొప్పవారో ఒకసారి ఆలోచించి తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు వినిపించాయి.)

ఆయన ఆ విషయాలన్నీ మాట్లాడడం లేదు. ఈ రోజు పవర్ ఛార్జీలు పెంచడం మాకు సంతోషం కాదు. ఈ రోజు రాష్ట్రం పరిస్థితి బాగాలేకపోయినా అన్ని ప్రయత్నాలూ చేశాం. దొంగతనాలన్నీ అరికట్టగలిగాం. లాసులన్నీ తగ్గించగలిగాం. ఇన్ని చేసినా సరే, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వేల కోట్ల రూపాయలు బడ్జెట్ నుంచి ఇచ్చినా సరే, ఇంకా మూడు వేల కోట్ల రూపాయలు వాళ్ల మీద భారం పడుతుంది. అన్ని ప్రయత్నాలూ చేశాం. ఎల్ఈడీ బల్బుల గురించి ఎవరికీ ఆలోచన రాలేదు. ఎల్ఈడీ బల్బులిచ్చి దాని ద్వారా ఆదా చేయాలన్న ప్రయత్నం చేసినా సరే, రాష్ట్రంలో పవర్ కట్ ఉండ కూడదని, ఈ సమ్మర్ సీజన్‌లో ఒక్క నిమిషం కూడా పవర్‌కట్ ఉండకూడదన్న ఆలోచనతో అన్ని ప్రయత్నాలూ చేసి విధి లేని పరిస్థితుల్లో పెంచాల్సివచ్చింది. అయినా సరే 84 శాతం మందికి ఒక్క పైసా కూడా పెంచలేదు.

...

వ్యవసాయరంగానికి, చిన్నపరిశ్రమల రంగానికి కూడా ఒక్క పైసా ధర పెంచలేదు. కానీ విధిలేని పరిస్థితుల్లో 14శాతం వినియోగదారులకు 5 శాతం విద్యుత్‌ఛార్జీలు పెంచాం. పక్కనున్న శాసనసభలో మొన్న చూశాను. అక్కడ ప్రతిపక్ష సభ్యులు అడిగినపుడు ఏమయ్యా, మీకు అసలు

తెలుసా, అయిదు శాతం అంతే ఏమిటని చెప్పిన సమాధానం చూశాను. కాబట్టి ప్రజలందరూ అర్థం చేసుకున్నారు. ప్రజలకు కావలసినది నిరంతరం నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా. ఆ విధంగా మన రాష్ట్రంలో నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని ఈ రాష్ట్ర ప్రజల తరఫున అభినందించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీకు ఏమైనా తెలివితేటలు ఉంటే ఎక్కడైనా మనం విద్యుత్ చౌర్యాన్ని నివారించగలమేమో చూడాలి. ఇటీవలే నేను ముఖ్యమంత్రిగారికి విద్యుత్ చౌర్యం విషయంలో ఒక విషయం చెప్పాను. విద్యుత్‌చౌర్యంలో అన్ని జిల్లాలను ఒకే గాటన కట్టడానికి వీలులేదని, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో విద్యుత్ చౌర్యం చాలా తక్కువ ఉందని, రాయలసీమ జిల్లాల్లో 17 నుంచి 18శాతం విద్యుత్ చౌర్యం జరుగుతున్నందున అక్కడ జరుగుతున్న విద్యుత్ చౌర్యం భారం మా మీద మోపవద్దని, జిల్లా వారీగా విద్యుత్ చౌర్యం ఎక్కడ ఎక్కువగా జరుగుతోందో అక్కడ భారం మోపి విద్యుత్ చౌర్యం లేనిచోట భారం మోపవద్దని కూడా ముఖ్యమంత్రిగారిని కోరాను. ముఖ్యమంత్రిగారు కూడా ఆ విషయంలో ఆలోచిస్తున్నారు. కాబట్టి సభ్యులందరూ విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలి. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ, రాష్ట్రంలో పరిస్థితులు బాగుంటే మరలా విద్యుత్‌ఛార్జీలు తగ్గించడానికి ఎటువంటి భేషజాలకు వెళ్లమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే మనమందరం కూడా విద్యుత్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరముంది కాబట్టి సభ్యులందరూ సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోండా ఉమామహేశ్వరరావు(విజయవాడ-సెంట్రల్): అధ్యక్షా, ఈ రాష్ట్రానికి గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు పనిచేసిన తరవాత వచ్చిన ప్రభుత్వాల కాలంలో గాడితప్పిన విద్యుత్‌వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడమే కాకుండా పూర్తిగా సంస్కరణలు తీసుకొచ్చి వేల కోట్ల రూపాయలు డిస్కంలలో పెట్టి అన్ని రకాలుగా డిస్కంలను పటిష్టం చేసి ఈ రాష్ట్రానికి అన్ని రకాలుగా సదుపాయాలు అందజేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తీసుకొన్న నిర్ణయాల వల్ల పూర్తిగా ఈ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశాయి. దానికి ప్రత్యక్ష సాక్షులుగా మనం విద్యుత్ కోతలు ఎంతగా అనుభవించామో అందరికీ తెలుసు. గ్రామాల్లో ఎక్కడా కూడా కరెంట్ లేని పరిస్థితితో గ్రామాల్లో నరకం చూశాం. గ్రామాల్లో రోజుకు 16 గంటలు, 17 గంటలు, పట్టణాల్లో 8 నుంచి 9 గంటలు కోతలు విధించగా ఏవిధంగా మనం ఇబ్బందులు పాలయ్యామో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరుతున్నాను. ఇవాళ కరెంటు ఛార్జీలు పెరిగాయని ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పారు. అలాగే పీపీఏల గురించి చెప్పారు. పీపీఏలతో ఎవరికి సంబంధం ఉంది? పచ్చకామెర్లున్న వారికి ఊరంతా పచ్చగా కనపడుతుంది. గతంలో రాజశేఖరరెడ్డిగారు, ఆ తరవాత వచ్చిన రోశయ్యగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ఇష్టారీతిన ఆరోజు ప్రైవేట్ కంపెనీలతో పలు ఒప్పందాలు కుదుర్చుకొని ఇష్టారీతిన ఈ రాష్ట్రానికి చెందిన సంపదను దోచేసి రాష్ట్ర ప్రజల మీద

28వేల కోట్ల రూపాయలను ఎఫ్ఎస్ఏ ఛార్జీల పేరుతో వినియోగదారులపై భారంవేసి, యూనిట్‌ను రూ.14 నుంచి రూ.15 వరకు ఇష్టం వచ్చినట్లు కొనడం వలన విద్యుత్ సంస్థలు తీవ్ర నష్టాలకు గురయ్యాయి. ఆ విధంగా డిస్కంలు కూలిపోయే పరిస్థితుల్లో మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ వ్యవస్థను పూర్తిగా పటిష్టం చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు తిరిగి 2014లో ముఖ్యమంత్రిగా రాబట్టి వారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలోపే 22 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు నుంచి జీరో డెఫిసిట్‌కు తీసుకొచ్చి ఇవాళ కరెంటు కోతలు రాష్ట్రంలో ఎక్కడా లేకుండా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది. ఆ విషయంలో విజ్ఞతతో ఒప్పుకోవలసిన బాధ్యత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఈరోజు అనేక విషయాల మీద ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. అసలు ఈ డిస్కంలు ఏ విధంగా రేట్లు పెంచుతాయి, రేట్లు పెంచే ముందు ప్రజాభిప్రాయసేకరణ చేస్తారని కూడా ఒకసారి ఆలోచించాలి. ఆ రోజు డిస్కంలు నష్టాలు వస్తున్నాయని అనుకున్నప్పుడు రేట్లు పెంచుకోవాలని అనుకున్నప్పుడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అనగా విశాఖపట్నంలో, కాకినాడలో, గుంటూరులో, తిరుపతిలో, హైదరాబాదులో ఈఆర్సీ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించింది. గౌరవ ప్రతిపక్షనాయకులు హైదరాబాదులో ఉంటారు కాబట్టి హైదరాబాదులో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహిస్తే వారు కానీ వారి పార్టీ శాసనసభ్యులు గానీ ఒక్క రోజైనా ఆ సమావేశానికి వెళ్లి ఈ విధంగా ధరలు ఎలా పెంచుతున్నారని గానీ, ఎందుకోసం పెంచుతున్నారని గానీ అడగాలన్న కనీస అవగాహన కూడా పెంచుకోలేని వైకాపా నాయకులు ఇవాళ పేదల పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల ఎంతో ప్రేమ కలిగినట్లు ప్రజల కష్టాల గురించి మొసలికన్నీరు కారుస్తున్నట్లు చేయడం మంచిది కాదు. కనీసం వారు ప్రత్యక్షంగా ఆ సమావేశంలో పాల్గొని అభిప్రాయం చెప్పకపోయినా జగన్మోహన్‌రెడ్డి గారు కనీసం ఒక నోట్ అయినా పంపించవచ్చు. ధరల పెరుగుదలను మా పార్టీ వ్యతిరేకిస్తుందని, మేం వ్యతిరేకిస్తున్నామని, విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు ప్రత్యామ్నాయాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఎందుకంటే వారికి విద్యుదుత్పత్తి కేంద్రాలున్నాయి కాబట్టి వారికి వాటి ధరల గురించి తెలుసు. కానీ ప్రజాభిప్రాయ సేకరణలో ఎటువంటి సూచనలూ చేయకుండా, సలహాలు ఇవ్వకుండా, ఎటువంటి అభ్యంతరాలూ తెలుపకుండా ఇవాళ ఇక్కడ రాజకీయకోణంలో ప్రభుత్వం మీద బురదజల్లే ఉద్దేశంతో వారు మాట్లాడే తీరు కరెక్ట్ కాదు.

ఇందాక వారు మాట్లాడుతూ 200యూనిట్ల గురించి వివరిస్తూ ఈ రాష్ట్రంలో 200యూనిట్లు ఎంత మంది వినియోగిస్తున్నారని అంటూ రాష్ట్రంలో అందరూ 200యూనిట్లు పైబడి వినియోగించుకుంటున్నారని అన్నారు. ఆయన ధనవంతుడు, లక్షల కోట్లకు అధిపతి కాబట్టి ఆయన లాగా రాష్ట్ర ప్రజలందరూ కూడా అలా ఉన్నారని అనుకోవడం కరెక్ట్ కాదు. ఎందుకోసమంటే మన దగ్గర ప్రభుత్వం అందించిన లెక్కలున్నాయి. వారికి కావాలంటే ప్రభుత్వం ఆ లెక్కలను అందిస్తుంది. రాష్ట్రంలోని మొత్తం కనెక్షన్లలో 200 యూనిట్లలోపు

కరెంటు వినియోగించుకుంటున్నది 1,18,000 కనెక్షన్లు. ఆ విధంగా చూస్తే రాష్ట్రంలోని 5 కోట్ల జనాభాలో విద్యుత్ వినియోగించుకుంటున్న వారిలో 86 శాతం నెలకు 200యూనిట్ల లోపు వినియోగించుకుంటున్నారు. వారికి ఈ పెంపుదల వర్తించదు. కేవలం 14శాతం వినియోగదారులకే ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుంది. ఈ విషయంలో అన్ని రకాలుగా పరిశీలించిన తరవాత సామాన్య ప్రజల మీద ఎటువంటి భారం పడకుండా ఎలా చేయాలా అని ఆలోచించి డిస్కంలు రూ.4040కోట్లు పెంపుదలకు ఈఆర్సీకి ప్రతిపాదిస్తే ఎక్కువ భారం ప్రజల మీద వేయకూడదనే ఉద్దేశంతో కేవలం 5శాతం మాత్రమే పెంపుకు ముఖ్యమంత్రిగారు అనుమతిచ్చారు. కాబట్టి ఈ విషయాన్ని సభ్యులందరూ గ్రహించాలని, జగన్మోహన్‌రెడ్డిగారిని వారి పార్టీ సభ్యులను కోరుతున్నాను. మా పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే కరెంటు కోతలు లేకుండా చేయడం జరిగింది.

...

ఈరోజు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి. అభివృద్ధి చెందాలంటే ఎట్లా చెందుతుంది? కరెంటు లేకపోతే పరిశ్రమల ఏర్పాటు కోసం ఎవ్వరూ ఈ రాష్ట్రం వైపు చూసే పరిస్థితి ఉండదు. మనిషికి నీరు, గాలి ఎంత ముఖ్యమో, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విద్యుత్ అంత ముఖ్యం. భారత ప్రభుత్వం కూడా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రధాన మంత్రిగారు దేశంలో 24x7 కరెంటు ఇచ్చే మూడు రాష్ట్రాలలో మనల్ని కూడా చేర్చారు. ఇవాళ దాని వలన ఈ రాష్ట్రం వైపు పరిశ్రమలు రావడానికి చూస్తున్నాయి. ఇవాళ పరిశ్రమలు గానీ, వ్యాపార వర్గాలు గానీ, అలాగే కమర్షియల్‌గా అందరు వ్యక్తులూ చూసేది ఒకటే. మాకు సరైన కరెంటు ఇవ్వండి. పది రూపాయలు ఎక్కువ తీసుకున్నా పరవాలేదు. కానీ, నాణ్యమైన కరెంటు సప్లై చేయాలి. ప్రజలందరూ కోరుకునేది అదే. కరెంటు కోతలు లేకుండా చూడండి చాలు. గత సంవత్సరం మార్చి వచ్చిందంటేనే కోతలు మొదలయ్యేవి. అలాగే వర్షాకాలంలో కూడా కరెంటు కోతలతో వణికిపోయినటువంటి ఆంధ్రా ప్రజలు, ఈ రోజున సమర్థుడైనటువంటి నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో, కరెంటు కోతలు లేని ఈ రాష్ట్రాన్ని చూస్తూ బ్రహ్మాండంగా అందరూ సంతోషంగా ఉన్నారు. స్వల్ప ధరల పెరుగుదల అనేది అనివార్యమైనప్పుడు ప్రజలు అర్థంచేసుకున్నారు. ప్రజలు ఇవాళ ఏమీ కూడా మాట్లాడటం లేదు. ఎందుకంటే పేద వర్గాల మీద ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అయిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అయినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, వాళ్ల మీద ఎటువంటి పరిస్థితులలో ఒక్క పైసా కూడా పెరగకూడదనే ఇవాళ అన్ని రకాలుగా ఆలోచించి, ఈ ధరల పెంపుపై ఒక సరైన నిర్ణయం తీసుకుంటే, దానిని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నారు. ఒకసారి జగన్మోహనరెడ్డిగారికి గుర్తు చేస్తున్నాను. ఆయన మాట్లాడే AAA రేటింగ్స్ గురించి చెప్పాలంటే అవన్నీ figures లో crisil ratings గురించి చెప్పారే గానీ, కష్టాలు మాత్రం అనుభవించినది మేము. ఎందుకంటే జగన్మోహన రెడ్డిగారు బెంగుళూరులోగానీ, ఊటిలోగానీ, ఢిల్లీలోగానీ ఉంటారు. ఆయన అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉండరు కాబట్టి, కరెంటు కోతల గురించి ఆయనకు తెలియదు. భూమి మీద ప్రత్యక్ష నరకం చూసింది ఈ రాష్ట్ర ప్రజలు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీ

నాయకులు అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి ఆ(విద్యుత్)శాఖని, గత పది సంవత్సరాలుగా అన్ని రకాలుగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా జగన్మోహనరెడ్డిగారు ఊరిలో లేకపోయిననూ తెలుసుకోమని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. అలాగే అధికారంలోకి వచ్చిన నెల రోజులలో కరెంటు కోతను తీసివేయడం గానీ, కరెంటు కోత లేకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కేంద్రం నుంచి ఎక్కువ రేటుకి కొనైనా సరే తక్కువ రేటుకి ప్రజలకు ఉద్దేశంతో చేసినటువంటి పనులే కానీ, అలాగే జూలై నుంచి 2015 మార్చి వరకు థర్మల్ పవర్ కార్పోరేషన్‌తో 200 మెగావాట్లు కేటాయింపులు చేసుకోవటం గానీ, అలాగే అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని, ఈ రాష్ట్రంలో నాణ్యమైన కరెంటుని ఇవ్వడం గానీ, రైతులకి ఇవాళ కరెంటుని ఉత్పత్తి చేయడం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశం. కరెంటుని ఆదా చేయడం కూడా అంతే ప్రాధాన్యత కలిగిన అంశం. ఈరోజు దాదాపు గుంటూరు జిల్లాలో 18లక్షల LED బల్బులు, అనంతపురంలో 4.50లక్షల LED బల్బులు, విశాఖపట్నంలో 80,000 LED బల్బులు. అట్లాగే రాబోయే 4సంవత్సరాలలో ఇవాళ వాడుతున్నటువంటి మోటార్‌ల వల్ల కరెంటు ఎక్కువ కాలుతుంది. ఆధునిక పరిజ్ఞానంతో తయారు కాబడి, తక్కువ కరెంటుని ఉపయోగించుకుని, పొలాలకు ఎక్కువ నీరుని అందించగలిగే మోటార్లు వచ్చాయి. దానికోసం Japan కి చెందిన Japan International Co-operation Agency (JICA) తో ఒప్పందం కుదుర్చుకొని దాదాపు 4 సంవత్సరాలలో 50,000 పంపుసెట్లని మార్చిమేసి వాటి స్థానంలో కరెంటుని ఆదా చేసే పంపుసెట్లను అమర్చుకునే కార్యక్రమంతోబాటు, రైతులకు కరెంటుని కూడా ఉచితంగా ఇస్తున్నాము. కాలిపోతున్న మోటార్ల కంటే కూడా అవి పెట్టే ఇబ్బందులు రైతులను ఎక్కువగా కాలుస్తున్నాయి. ఇవాళ ఈ latest technology తో నీళ్లని లిఫ్ట్ చేసే మోటర్స్‌కి రూ.300కోట్లు ఖర్చు అయినా సరే అత్యాధునికమైన పరిజ్ఞానంతో ఉన్నటువంటి మోటర్లని తీసుకువచ్చి రైతన్నలకి అండగా ఉండి, ఇవాళ కరెంటుని పొదుపు చేయడం, కరెంటుని ఉత్పత్తి చేయడం, అలాగే కరెంటు distribution losses ఎక్కడా లేకుండా చూడడం అన్నవి ఈ ప్రభుత్వం లక్ష్యాలుగా పెట్టుకున్నది. Distribution losses కారణంగా గతంలో చాలా ఇబ్బందులు కలిగాయి. ఎలా పడితే అలా వదిలివేయడం వల్ల విపరీతమైన distribution losses జరిగాయి. గత పది సంవత్సరాల పరిపాలనలో అన్నీ అస్తవ్యస్తం చేసినటువంటి కరెంటు వ్యవస్థను ఒక్క నెలలో కరెంటు కోత లేకుండా చేయడం అనేది ఈ రాష్ట్రంలో ఒకే ఒక్క మనిషికి సాధ్యం అయింది. అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి వల్లే కానీ, ఇంకొకరి వల్ల కాదు. (చప్పట్లు ) ఆయన గత 9 సంవత్సరాల పరిపాలనలో ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టినటువంటి వ్యవస్థని గత ప్రభుత్వాలు సర్వనాశనం చేశాయి. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన కొన్ని రోజులలోనే ఇన్ని రకాలుగా దాని మీద దృష్టి పెట్టి, అదే అధికారులు అదే వ్యవస్థ, అదే రాష్ట్రంలో మళ్లీ ఒక నెలలోనే పేద ప్రజల కష్టాలు తుడిచి, ఇవాళ కరెంటుని బ్రహ్మాండంగా సప్లై చేస్తున్నాము. పేదవాడి మీద ఇందాక జగన్మోహన రెడ్డి రాజకీయ కోణంలో ఆయన ప్రొద్దున నుంచి నేను మాట్లాడుతా అని గొడవ చేసి, తీరా మైకు ఇస్తే 20నిమిషాలు కూడా సమస్య మీద మాట్లాడకుండా కూర్చున్నారు.

(వైఎస్సార్ సీపీ నుంచి సభకు అంతరాయం)

నేను వారిని విమర్శించడం లేదు. గత ప్రభుత్వం 2014-15 విద్యుత్ చార్జీలను 22.7శాతానికి పెంచాలనీ recommend చేసింది.

( శ్రీ పి.విష్ణు కుమార్ రాజుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం ఉమా మహేశ్వర రావు గారూ...ఎస్, రాజు గారూ.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, సభా సజావుగా సాగడం గురించి నేను జగన్మోహన రెడ్డి గారితో కొన్ని సంప్రదింపులు జరిపిన తరువాత, ఒక gentlemen understanding ప్రకారం తమరి అనుమతి తీసుకొని వారికి 45నిమిషాలు కేటాయించడం జరిగింది. అధ్యక్షా, అయితే వారి (వైఎస్సార్సీపీ) తరపున ఇద్దరు మాట్లాడాలనుకున్నారు. జగన్మోహన రెడ్డిగారు వారికి కేటాయించిన సమయం ప్రకారం తమ ప్రసంగాన్ని ముగించారు. అంతేగాని, వారు ఎక్కువ సమయం కావాలనుకుంటే ఇటువంటి సందర్భంలో ఎక్కువ సమయం తీసుకోవాలంటే కూడా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి, co-operate చేయమని request చేశారు.

(వైఎస్సార్ సీపీ సభ్యులు చప్పట్లు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్త పరిచారు.)

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్)ః మాట్లాడాలనుకుంటే వారు తమ ప్రసంగాన్ని తయారు చేసుకుని 2గంటలు మాట్లాడగలరు, మాట్లాడగలిగే అవకాశం ఉంది. దానికి ఏమి సందేహం లేదు. మధ్యాహ్నం పెట్టండి, రేపు పెట్టండి, ఎల్లుండి పెట్టండి. సమస్యల మీద చర్చిద్దాం.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ బి.ఉమా మహేశ్వర రావు(విజయవాడ-సెంట్రల్) ః అధ్యక్షా, సభను ఉదయం నుంచి స్టాల్ చేసిన దాని గురించి మాట్లాడతాను. నాకైతే వేరే ఉద్దేశం లేదు.

(వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు అంతరాయం)

జగన్మోహనరెడ్డిగారిని విమర్శించాలని లేదు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం, ఈ ధరల విషయంలో గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలను 22.7 శాతం పెంచాలని నిర్ణయించి ప్రభుత్వం ప్రపోజల్ పెడితే, ఇవాళ అన్ని రకాలుగా పరిశీలన చేసి రూ.28,000కోట్లు మేరకు గతంలోనే ప్రజలపై భారాలు వేశారు కాబట్టి, మళ్ళీ పెంచితే ఇంకా ప్రజలకి ఇబ్బందులు వస్తాయి, ఇప్పటికే అనేక సమస్యలున్నాయి కాబట్టి, గత 9 నెలలుగా ఒక్క పైసా కూడా చార్జీలు పెంచకుండా ఒక నిమిషం కూడా కరెంటు కోతలు లేకుండా అన్ని రకాలుగా ఒక సమర్థమైనటువంటి పరిపాలనలో, తప్పని సరై కేవలం 5 శాతం మేరకు చార్జీలను పెంచారు. గతంలో fuel surcharge పెంపుపై ఎన్నో సార్లు మేము ధర్నాలు చేశాము. గత ప్రభుత్వంలో కిరణ్ సర్కార్ గానీ, వైఎస్.రాజశేఖర్ రెడ్డి సర్కార్ గానీ, రోశయ్య సర్కార్ గానీ బయటి ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల్ని ప్రజల మీద రుద్ది fuel surcharges, FCA Surcharges అని ఇష్టారాజ్యంగా వసూలు చేశారు.

...

ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు ప్రకటించారు, మేము చెబుతున్నాం, ఇవాళ ఫ్యూయల్ సర్ ఛార్జీలు గానీ మరే ఇతర దొడ్డిదారి వడ్డింపులు లేకుండా, సక్రమమైన మార్గంలో ఈ రాష్ట్రంలో సరైన నాణ్యత కలిగిన కరెంటును సరఫరా చేయడానికి, 24 x 7 నిరంతరం సరఫరా చేయడానికి, రైతన్నలను ఆదుకోవడం కోసం స్వల్ప పెంపుదల అనేది తప్పదు. కాబట్టి అందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నాం. అట్లాగే విద్యుత్తు ఉత్పాదనే కాదు, విద్యుత్‌ను ఆదా చేయడమే కాదు, సాంకేతిక పరంగా చాలా రకాలుగా, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ గానీ సబ్ స్టేషన్స్‌లో వచ్చే నష్టాలను గానీ, దొంగతనం గానీ, వీటన్నింటి మీద రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించింది. విద్యుత్‌ను పొదుపు చేస్తూ సామర్థ్యాన్ని పెంచాలి, అనేక రకాలుగా ఈ కరెంట్ ఛార్జీల విషయంలో అన్ని రకాలుగా ప్రభుత్వం పూర్తిగా ఆలోచించి ఈ నిర్ణయాన్ని తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే కరెంట్ ఛార్జీల పెంపు గురించి చెప్పారు. ఆ పెంపుదల ఇతర రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో తక్కువగా ఉందో లేదో జగన్మోహన్‌రెడ్డిగారు మరలా ఒకసారి చెక్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. తమిళనాడులో గానీ, కర్నాటకలో గానీ, ఎక్కడైనా సరే మొత్తం అన్ని రాష్ట్రాల కన్నా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పూర్తిగా కరెంటు ఛార్జీలు తక్కువ ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టి ఏపీఆర్ఈసీ బహిరంగ విచారణ అనంతరం రూ.4 వేల కోట్లను పెంచాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ప్రభుత్వం 5శాతం మించకుండా, రూ.974 కోట్లు మాత్రమే, అది కూడా 200 యూనిట్లు లోపు ఉన్న పేద బడుగు బలహీన వర్గాల మీద, కరెంటు ఛార్జీల భారం పడకుండా, దొడ్డి దారిన ఎఫ్ఎస్ఏ ఛార్జీలు లేకుండా, అన్ని రకాలుగా, ఎందుకంటే ఈరోజు సభ జరుగుతోంది, మేమేమి 27వ తేదీ తర్వాత ఈ పెంపును ప్రకటించొచ్చు, 27వ తేదీ తర్వాత సభ జరగనప్పుడు ఛార్జీలను పెంచితే, ఈ చర్చ కూడా ఉండేది కాదు. కానీ జరుగుతున్న విషయాలను ప్రజలకు తెలియజేయాలి, అన్ని విషయాలను

ప్రజల ముందు పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వం నిన్న ఛార్జీలను పెంచడం గురించి ఇవాళ ప్రకటన చేసి ప్రజల ముందుకు వాస్తవాలన్నింటినీ తీసుకెళ్లడం జరిగింది. అంతేగానీ 27వ తేదీ తర్వాత పెంచి, దీనిని ఇంకో రకంగా ఆలోచించాలనేది మా అభిమతం కాదు. పూర్తి పారదర్శకంగా ప్రజల తరఫున, పేదవాళ్ల తరఫున నిరంతరం పని చేసే ఈ ప్రభుత్వం, కరెంటు విషయంలో పూర్తి అవగాహన ఉన్న ఈ ప్రభుత్వం, కరెంటు ఛార్జీలను ఎటువంటి పరిస్థితుల్లో అదనంగా పెంచకుండా, దొడ్డిదారిన పెంచకుండా చూడగలిగిన నాయకత్వంతో బ్రహ్మాండంగా ఈ రాష్ట్రం ముందుకు వెడుతుంది. అభివృద్ధి జరగాలంటే నాణ్యమైన కరెంటు అందుబాటులో ఉండాలి. దాని కోసమే ఇవన్నీ చేశాము. మిగిలిన వర్గాలు ఎవరి మీద కూడా, ఏ సెక్టార్ల మీద కూడా, స్మాల్ స్కేల్ సెక్టార్ల మీద గానీ మరే ఇతర వ్యవసాయాధారిత పరిశ్రమల మీద గానీ, ఆక్వా కల్చర్ మీద గానీ, పెంచకుండా చాలా జాగ్రత్తగా అన్ని రకాలుగా చూసి పెంచిన ఈ నిర్ణయానికి ప్రజామోదం ఉంది. కానీ దురదృష్టమేమంటే ప్రతి దానిని రాజకీయం చేయాలనుకునే వాళ్లు మాత్రమే దీనిని రాజకీయం చేస్తున్నారు. కాబట్టి ఈ ఆమోదానికి, రూ.974 కోట్లు స్వల్ప పెంపుదలకు ప్రజల నుంచి పూర్తి సహకారం ఉందని తెలియజేస్తూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం అత్యంత స్వల్పంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను, ఏ కారణం చేత పెంచవలసి వచ్చిందో చాలా సవివరంగా గౌరవ ముఖ్యమంత్రి గారు సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. సహజంగా చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు, ఆయన చేపట్టిన కొన్ని సంస్కరణల ద్వారా ఈ రాష్ట్ర ప్రజలు ఏ రకంగా దీర్ఘకాలిక ప్రయోజనాలను పొందారనే విషయాలు ఒక్కొక్కసారి నాకు జ్ఞాపకం వస్తుంటాయి. ఆ పెంచే సందర్భంలో కొన్ని ఇబ్బందుల వచ్చినా, కొన్ని కష్టాలు వచ్చినా, దాని యొక్క ఫలితాలు ప్రభుత్వం మీద గానీ, ఎన్నికలకు వెళ్లే సమయంలో గానీ, కాస్త తేడాగా కనిపించినా, వారి యొక్క సంస్కరణల ఫలితాలను తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అనుభవించాయి. తద్వారా ప్రజలు కూడా వాటిని ఏ ఇబ్బంది లేకుండా అనుభవించిన చరిత్ర మనకు తెలుసు. ఒకే ఒక్క మాటను ఉదాహరణగా మీకు మనవి చేస్తాను. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా, భారతదేశంలో వాజ్‌పేయ్ గారు ప్రధానమంత్రిగా ఉండగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి మనకు ఫోర్ వే లైన్ రోడ్లు, సిక్స్ వే లైన్ హైవే రోడ్లను మనం నిర్మాణం చేసుకున్నాం. ఆనాడు ఆ రోడ్ల నిర్మాణం కోసం ప్రక్కనున్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను గానీ, లేక ప్రక్కనున్న అనేక దేవాలయాలను, ఇతరత్రా సామాజిక వర్గాల వారు ఎన్ని ఇబ్బందులు పడ్డారో మనకు తెలుసు. తర్వాత విశాలమైన రోడ్ల మీద ప్రయాణం చేస్తూ సుఖపడింది ప్రజలు, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు.

2004వ సంవత్సరం వచ్చే నాటికి ఈ రాష్ట్రానికి మిగులు కరెంటును అప్పజెప్పారు. మిగులు కరెంటును అప్పజెప్పడమే కాకుండా ఏదైతే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు

నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు, ఆనాటి కొన్ని ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కూడా, ఏవైతే ఉద్యమాలను చేశారో, ఆ ఉద్యమాల ఫలితంగా వారు అధికారంలోకి వచ్చారు. మరి అధికారంలోకి వచ్చిన తర్వాత మిగులు కరెంటుతో ప్రభుత్వాన్ని హ్యాండోవర్ చేసిన పరిస్థితులు మన కళ్లకు కనబడుతుండగా, ఆనాడు పెంచిన ఛార్జీలు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోల్ బ్యాక్ ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఎందుకంటే కష్టం ఆయనది, శ్రమ ఆయనది, ఆలోచన శక్తి ఆయనది, తద్వారా వచ్చిన ఫలితం మాత్రం వాళ్లది.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

వాళ్లే అంటున్నారు, ఆనాడు రాజశేఖరరెడ్డి గారికి నేను చెప్పాను. నీ ప్రభుత్వంలో అవినీతి వరదలై పారుతోంది, ఏరులై పారుతోంది రాజశేఖరరెడ్డి గారూ జాగ్రత్త, మీరు ఏదో అనుకొంటున్నారు, దేవుడ్ని అడ్డం పెట్టుకొని, నీ కుటుంబాలను అడ్డం పెట్టుకొని, ఈ రాష్ట్రంలో..

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడుతున్నాను. వాళ్లు గనుక రన్నింగ్ కామెంట్రీని ఆపకపోతే...

MR.SPEAKER: Surya Rao garu, confine yourself to the subject. Please don't waste your time.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, ఒక్క అక్షరాన్ని కూడా డీవియేటై మాట్లాడాలనేది నా అభిమతం కాదు. రాజశేఖరరెడ్డి గవర్నమెంటులో నేను మంత్రిని అంటున్నారు, ఎస్ నేను మంత్రిని కాదంటున్నానా? వారి క్యాబినెట్లో నేను మంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఏ రకమైన దోపిడీకి గురి చేసింది, వాళ్ల కుటుంబంలో కనీసం ఒక్క వ్యాపారం కూడా లేని ఆ రాజశేఖరరెడ్డి గారి కుమారుడికి ఇరవై ఏడు నుండి ముప్పై కంపెనీలు కేవలం అయిదు సంవత్సరాల్లో ఏ విధంగా వచ్చాయని అడుగుతున్నాను.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

వాళ్లను కామెంట్రీని మానమనండి సార్. వాళ్లు కామెంట్రీ చేయడం మానితే నేను వాళ్ల జోలికి వెళ్లను.

MR. SPEAKER: You are wasting your time.

...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): ఆనాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాల కాలం పాటు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి తన సర్వస్వాన్ని, ఆయనకున్నటువంటి మేధాశక్తిని ప్రపంచ దేశాలను, భారతదేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి 2004వ సంవత్సరం నాటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి మిగులు కరెంటును ప్రభుత్వానికి అప్పజెప్పారు. ఆ మాటే నేను చెప్పడానికి ప్రయత్నించాను. అది తప్పా?

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కె. నారాయణ స్వామి మరియు కె.సర్వేశ్వరరావు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఆనాడు కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కేవలం ఒక యూనిట్ కరెంటుకు రెండు పైసల చొప్పున కరెంటు చార్జీలను పెంచారు. కాదనడం లేదు. కేవలం రెండు పైసలు ఒక యూనిట్ కరెంటుకు చార్జీ పెంచితే అందు నిమిత్తం ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మీరు ఏడ్చి, గగ్గోలు పెట్టి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి తద్వారా వచ్చినటువంటి మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రోల్‌బ్యాక్ చేసిందా? రోల్‌బ్యాక్ చేసిందా అని నేను ఇవాళ అడుగుతున్నాను. దానికెందుకు వీళ్లు ఇంతగా గగ్గోలు పెడుతున్నారు.

అధ్యక్షా, తప్పని పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలను పెంచుతున్నట్టు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఇందాక చాలా సవివరంగా చెప్పడం జరిగింది. విద్యుత్ సరఫరాకు సంబంధించి ట్రాన్స్‌మిషన్స్, డిస్కామ్స్ మరియు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఏర్పాటై ఉంటాయి. విద్యుత్ రెగ్యులేటరీ మండలిని మరియు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను సమన్వయం చేసుకుని ఫిజికల్ స్టేటస్‌ను బలపరుస్తు ఆయా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు ఇవ్వాల్సినటువంటి రాయితీలను ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ఆయా విద్యుత్ కంపెనీలను ఫైనాన్షియల్‌గా స్టెబిలైజ్ చేయాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికుంది. అలాంటి ఈ సమయంలో కొద్ది మొత్తంగా కరెంటు చార్జీలను పెంచక తప్పని పరిస్థితి ప్రభుత్వానికి ఎదురైంది.

అధ్యక్షా, గత పది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండి, ఏ పరిస్థితిలో తిరిగి ఈనాడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారో తెలుసుకోండి. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయాంలో పంచాయతీ కార్యాలయాలకు కరెంటు సరఫరా లేదు, మండలాఫీసులకు కరెంటు సరఫరా లేదు, మండల పరిషత్ కార్యాలయాలకు కరెంటు సరఫరా లేదు, కలెక్టర్ ఆఫీసులకు కూడా చివరకు కరెంటు సరఫరా లేదు. వీటన్నింటికి ఎవరు బాధ్యులు? చంద్రబాబు నాయుడు గారు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు

స్వీకరించే నాటికి కరెంటు కష్టాలు వర్ణనాతీతం. అందుకు ఎవరు బాధ్యులో చెప్పవల్సిందిగా ప్రతిపక్షపార్టీ సభ్యులను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కె. నారాయణ స్వామి మరియు కె.సర్వేశ్వరరావు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

మిగులు కరెంటును ఆనాడు 2004వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అప్పగించిన మాట వాస్తవం కాదా? ఆనాటి నుంచి మళ్లీ 2014వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటికి 22వేల మిలియన్ యూనిట్ల కరెంట్ డెఫిసిట్‌తో ఉండేది. ఏంటి, ఈ రాష్ట్రాన్ని మీ హయాంలో ఎక్కడికి తీసుకువెళ్లారు? ఈ రాష్ట్ర ప్రగతిని మీరు ఎక్కడ తాకట్టు పెట్టారు? ఈ రాష్ట్ర సంపదను, వనరులను ఏ రకంగా ఆనాటి పాలకులు దోపిడి చేశారు? అన్ని విషయాల గురించి చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కె. నారాయణ స్వామి మరియు కె.సర్వేశ్వరరావు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, తమరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికే నేను నిల్చొని ప్రసంగిస్తాను. నా ప్రసంగానికి ప్రతిపక్షపార్టీ సభ్యులు అడ్డుతగలడం ఏ విధంగా భావ్యం కాదు. ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడే సమయంలో నేను ఒక మాట కూడా మాట్లాడలేదు. ఒకే ఒక మాట ఈ రాష్ట్ర ప్రజానీకానికి తమరి ద్వారా మనవి చేయదలిచాను.

అధ్యక్షా, సర్వ సాధారణంగా ప్రతి నిత్యం మనం ఉదయం 9.00 గంటలకు సభలో ప్రశ్నోత్తరాలను చేపట్టాల్సి ఉంటుంది. అయితే, ఈరోజు మీ దృష్టికి ప్రతిపక్షపార్టీ నుంచి ఒక వాయిదా తీర్మానంపైన చర్చ జరగాలనే అంశం వచ్చింది. పెంచిన విద్యుత్ చార్జీల పైన సభలో చర్చ జరగాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలనే అంశంపైన చర్చ జరగాలన్నదే వాయిదా తీర్మానం యొక్క సారాంశం. ఇంతకంటే ప్రాధాన్యత కల్గిన సబ్జెక్ట్ ఈరోజున లేదనే విషయాన్ని గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు చెప్పడం జరిగింది. కరెక్టే, ఎవరు కాదనలేరు.

ఆ సందర్భంగా మీరు ఒకే ఒక మాట చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ప్రశ్నోత్తరాల సమయం తరువాత విద్యుత్‌కు సంబంధించిన అంశంపైన స్టేట్‌మెంట్ ఇస్తారని, ఆ తదుపరి మాట్లాడేందుకు ప్రతిపక్షపార్టీకి సమయం కేటాయించడం జరుగుతుందని, ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయకండని, సభా సమయం వృథా కాకూడదని, తిరస్కరించిన వాయిదా తీర్మానంపైన చర్చ జరగడానికి వీలు కాదని, అదే

అంశంపైన గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చే స్టేట్‌మెంట్ తరువాత క్లారిఫికేషన్స్ నందు ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఉంటుందనే విధంగా గంట సేపు మీరు ప్రతిపక్షపార్టీ సభ్యులను కోరడం జరిగింది. కానీ, ప్రశ్నోత్తరాల సమయం అంతా వృథా అయింది. ఈనాటి ప్రశ్నోత్తరాల్లో అధికార పక్షం వైపు సభ్యుల ప్రశ్నలు మరియు ప్రతిపక్షపార్టీ సభ్యుల ప్రశ్నలు కూడా ఇమిడి ఉన్నాయి.

మీరు చెప్పిన మాట ప్రకారమే సభలో అమలుచేయడం జరిగింది. ప్రతిపక్షపార్టీ సభ్యులు ''సైకో'' అని సంబోధిస్తున్నారు.

అధ్యక్షా, ఎవరు ''సైకో''? ఏ ''సైకో'' దగ్గర మీరుండి సభను గంట సేపు నడవనీయకుండా అంతరాయం కల్గించారు? ''సైకోలు''నిజానికి మీరా? మేమా?

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కె. నారాయణ స్వామి మరియు కె.సర్వేశ్వరరావు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

MR SPEAKER: Surya Rao garu, confine yourself to the subject. Please address the Chair.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, ''సైకో'' అనే మాటను గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు సభలో ప్రస్తావించలేదా?

''సైకో'' లు మీరు. అందుకే సజావుగా సాగే ఈసభకు గంట సేపు అంతరాయం కల్గించిన మీరు నిజంగానే ''సైకోలు''. ఆ గంట సేపు నీలో ఆ ''సైకోగాడు'' ఉండటం మూలానే సభను సజావుగా జరగనీయలేదు. లేకపోతే మీ అజెండా ప్రకారమే సభ జరగాల్సి ఉండేది.

మిస్టర్ స్పీకర్: సభా సమయం వృథా చేయవద్దు సూర్యారావు గారు. సబ్జెక్ట్ పైనే మాట్లాడండి. త్వరగా మీ ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): థ్యాంక్యూ సార్, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కరెంటు చార్జీల పెంపు పైన చాలా స్పష్టంగా సభకు వివరించారు. గత ఎన్నికల సమయంలో మేం గ్రామాలకు వెళ్లినప్పుడు రెండే రెండు ప్రధాన సమస్యలను మేం ఎదుర్కొనడం జరిగింది. అందులో మొదటి అంశం త్రాగునీరైతే, రెండవ అంశం కరెంటు సరఫరా. ఆ విషయం అందరికి తెలుసు. ఇవాళ గ్రామాలకు వెళ్లితే ఎక్కడైనా ప్రజలు ఆనందంగా, సంతోషంగా ఉన్నారు. అందుకు గల కారణం ప్రభుత్వం గ్రామాల్లో నాణ్యమైన కరెంటును సరఫరా

చేయడమే. ఆ విషయం వాళ్లకు తెలుసు, వాళ్ల మనస్సుకు తెలుసు. వాళ్లకు కనబడే ఆ దేవుడికి కూడా తెలుసు. దేవుడు, దేవుడు అని ప్రతిసారి గౌరవ ప్రతిపక్షనాయకుడు సంబోధిస్తుంటారు. కానీ, దేవుడు వాళ్ల మనస్సులో లేడే? వారి బుర్రల్లో గానీ, హృదయాల్లో గానీ దేవుడు లేడే? నేను వాస్తవాలే చెబుతున్నాను.

అధ్యక్షా, గ్రామాలకు ఫోన్ చేసి కనుక్కొండి. ప్రజలే చెబుతారు. కరెంటు సరఫరా గురించి అన్ని విషయాలు చెబుతారు. అంత సక్సెస్‌ఫుల్‌గా గ్రామాలకు గానీ, నగరాలకు గానీ, పరిశ్రమలకు గానీ నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నప్పుడు తప్పని పరిస్థితుల్లో కరెంటు చార్జీలను ప్రభుత్వం పెంచాల్సి వచ్చింది. తద్వారా పేద ప్రజానీకం పైన భారం పడదు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగటున మనిషి యొక్క స్టేటస్‌ను గానీ, వ్యవస్థల యొక్క స్టేటస్‌ను గానీ, రాష్ట్ర ప్రగతిని గానీ మనం కొలవాలనుకుంటే ఆ కొలిచే సాధనం విద్యుత్ వినియోగం. అలాంటి విద్యుత్‌కు సంబంధించిన అంశాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా చర్చకు తీసుకుని రాష్ట్ర ప్రజానీకానికి తెలియజెప్పే ప్రయత్నం ప్రభుత్వం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల 69 వేల మంది రైతులకు నాణ్యమైన ఏడు గంటల కరెంటును సరఫరా చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుంది. మీరు కూడా ఆనాడు కరెంటును సరఫరా చేశారు. కాదనలేదు. కానీ, ఏ రకంగా మీరు విద్యుత్‌ను సరఫరా చేశారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో వేల మంది చిన్న, సన్నకారు రైతులు కరెంటు ఇక్కట్ల వల్ల మరణించారు. అన్ని విషయాలను గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ఇవాళ సభలో చెప్పారు. అందువల్ల ప్రభుత్వం ఈనాడు పెంచినటువంటి విద్యుత్ చార్జీల పెంపు ప్రజానీకానికి పెద్ద భారమేమి కాదు. పెంచిన విద్యుత్ చార్జీల వల్ల బలహీన వర్గాలకు గానీ, చేనేత కార్మికులకు గానీ, మత్స్యకారులకు గానీ ఏ విధంగా భారం కాదు.

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారు, దయచేసి ప్రసంగాన్ని ముగించండి. సమయం వృథా చేయకండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, రాష్ట్ర అభివృద్ధి అంతా కరెంటు పైనే ఆధారపడి ఉంటుంది. కరెంటు సరఫరా విషయంలో రాష్ట్ర ప్రజానీకం ఆనందంతో ఉంది. గడచిన ఐదారు మాసాల్లో సుమారు రూ. 4,957 కోట్లు కరెంటు కొరకు ప్రభుత్వం ఖర్చు చేసింది. యూనిట్ రేటు ఐదు రూపాయల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసి రాష్ట్రం విద్యుత్ కొరతను అధిగమించింది. తద్వారా మరో రూ.3,186 కోట్ల వ్యయంతో విద్యుత్ వ్యవస్థలకు ప్రభుత్వమే రాయితీలిచ్చి ప్రోత్సహించడం జరిగింది. ప్రజల మీద భారం వేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఇందాక ప్రతిపక్షనాయకుడు చెప్పినట్టుగానే కేవలం 200 యూనిట్లకు పైబడి కరెంటు వినియోగిస్తేనే చార్జీ కొద్ది మొత్తంలో పెరుగుతుంది. రెండు ఫ్యాన్లు, ఒక టి.వి., ఒక ఎయిర్ కూలర్ అన్ని పరికరాలను కరెంటుతో వినియోగించుకున్నప్పటికి కూడా రెండు వందల యూనిట్ల కరెంటు కాలదనే విధంగా మీరే లెక్కలేసి చెప్పారు. అందుచేత కరెంటును పొదుపు

చేసుకుంటే మంచిదని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. రెండు వందల యూనిట్లకు పైబడి కరెంటు వినియోగం ఉంటేనే రెండు, మూడు పైసలు ప్రతి యూనిట్‌కు భారం ఉంటుందని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. విద్యుత్ చార్జీల పెంపు వల్ల ఎవరికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. ప్రజలపైన భారం కూడా పెద్దగా ఉండదు. విద్యుత్ చార్జీల పెంపు వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుచేత విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోండని నేను చెబుతున్నాను. రెండు వందల యూనిట్లకు పైబడి కరెంటు వినియోగం చేసే వినియోగదారుల విషయంలో మాత్రమే కరెంటు పెంపుదల వర్తిస్తుంది. ప్రజలకిచ్చిన మాట ప్రకారంగానే ప్రజలు అన్ని సౌకర్యాలతో నివసించాలనే ఏకైక లక్ష్యంతో ఈనాటి ప్రభుత్వ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విద్యుత్ భారాన్ని కొద్దిమంది వినియోగదారులపైన మాత్రమే పడేట్టుగా చూశారు. 86% వినియోగదారులుగా ఉన్నటువంటి పేద ప్రజానీకానికి కాకుండా కేవలం మిగతా 14% వినియోగదారులకు మాత్రమే విద్యుత్ చార్జీల పెంపు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కాబట్టి ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Yes, Gowtam Reddy Garu.

SRI M.GOWTAM REDDY(Atmakur): Thank you for giving me this opportunity. It is my maiden speech in the Assembly today and I hope that all the privileges will be accorded to me. Sir, I would like to bring to the notice of the House that the discussion today is on the hike in power tariff. For the last twenty minutes, I was not sure as to whether we are discussing on the hike in power tariff or are we discussing about glorifying Sri Chandrababu Naidu Garu.

MR.SPEAKER: You are also doing the same thing. Please confine to the subject.

SRI M.GOWTAM REDDY (Atmakur): I do not want to politicize the issue. 'Power for all' is the joint initiative by the Government of India and the Government of Andhra Pradesh and it is a wonderful initiative and it should be commended. I must also say that the Hon'ble Chief Minister was hailed as one of the reformists and he has been told in many fora as CEO of the State of Andhra Pradesh.

MR.SPEAKER: Do not waste the time. Please go ahead.

SRI M.GOWTAM REDDY(Atmakur): The same Chandrababu Naidu Garu who has been in the forefront of the so called reforms has said that 'I was the one who was responsible for bringing reforms in the power sector'. Today, he is very much undermining the responsibility of the so called regulators, especially APERC. Before I go into the subject, I want to make it clear to the Chair that our party is very much against the so called hike in power tariff.

Sir, in 2014-15 just after the division, since the APERC could not be divided for the first six months, the Governor continued the governance of that authority and subsequently what happened is that every DISCOM before starting of the year go to the Regulatory Body, submit their reports for the coming year for the requirements and the needs and the demands and supply. In 2014-15, the DISCOMS have approached the APERC and submitted that they are going to procure nearly 12,000 Mus. of electricity from third party. Though APERC has not given permission, still the DISCOMS have purchased power.

Speaker Sir, we would like to know the reasons as to why there is a hike in power tariff. As far as I know, this could be the reason. Everybody knows the fact that the major consumption of power in the combined State of Andhra Pradesh was in Hyderabad and Ranga Reddy Districts. In the residuary State of Andhra Pradesh, the so called demand has now come down against the total demand. As it is, in the residuary State of Andhra Pradesh, we are actually power surplus and we are not power deficit. This point has to be clarified Sir. For the year 2015-16, of the so called saying that 'power for all', the DISCOMS are negotiating with the third party for short term power purchases at any price because these are the power contracts. For the year 2015-16, they have approached the APERC with a demand saying that against the total demand of 58,000 Mus. of power that we require, whether it is from our long term suppliers or from the IPPs. We need about 52,000 Mus.

So the gap between the demand and the supply is 5,250 Mus. Against this 5,250 Mus., the DISCOMS have gone to the APERC and have said that they are purchasing not 5,000 Mus. but 16,000 Mus. of electrical power. Sir, 16,000 Mus. of power today almost costs Rs. 9,000 to 10,000 crore. So, against the real shortfall of 5,250 Mus., you are purchasing 16,000 Mus. In that 16,000 Mus. let us absorb 5,250 Mus. We are purchasing an excess of 11,000 Mus. Over purchase of power is happening over here Sir. I will tell you the reason. The DISCOMS have gone to the APERC and said that our total demand for 2015-16 is 58,000 Mus. only. Against 58,000 Mus, we are generating 52,000 Mus. Actually our shortfall is 5,250 Mus., but we are purchasing 16,000 Mus. Sir, 5,000 Mus. is the actual demand but we are purchasing 16,000 Mus. 2,616 Mus. we are keeping it as a back up. In case of two thermal projects, Krishnapatnam Power Project and Hinduja Power Project, in case CODs (Commercial Operation Dates) are there, we will keep this as a backup. The Hon'ble Chief Minister has clarified this in his speech. Krishnapatnam Phase-I is already synchronized and and commercial operation has started. Phase-II is also synchronized. By the month end, COD will commence. So, we are getting almost 1300 Mws. from that single plant. Apart from that, we will also get power from Hinduja Power Plant which will come into operation very soon. So, we don't require this 2,663 Mus. Sir.

Now the second reason what they have said is that we require nearly 3,400 Mus. to meet our peak demand. నాకు తెలియక అడుగుతున్నాను అధ్యక్షా, when they have gone to the APERC, they have taken 29% growth for LT users and 33% for the HT users. In spite of taking all the growth and accommodating it in their final report, still they have gone back and said that we are keeping an additional bonus of 3,400 Mus. You can see the disparity Sir. About the remaining 4,000 odd Mus, the DISCOMS have already clarified to the APERC stating that we are going to pay a penalty of Rs.575 crore and it is one of the reasons for the hike in power tariff Sir. I think the House has to understand that the DISCOMS have already gone to the APERC and said that they are going to pay a penalty of Rs.575 crore. I fail to understand as to why they are paying Sir? It is because we don't use it and if we do not use it, we

have to pay a penalty of Rs.575 crore. After post division, we are all suffering and we are not able to meet the welfare demands and it is being discussed in the House. Don't you think we should be prudent when we are going for high cost power purchases. What happens to the remaining 6,000 odd Mus. Sir? The DISCOMS go to the APERC and say that in case we have surplus power we are going to sell this power in the open market. Sir, I would like to bring to the notice of the House one fact and it is very important. Sir, already they have purchased power. It was clarified to the APERC that they would be purchasing power around Rs. 5.95 to Rs.10/-. Sir, it is not prudent on our part that we have to be very conservative today in the present state of affairs.

…

Chandrababu Naidu garu said so many a time that we are suffering because the Central Government is not giving any aid. Don't you think that it is not right on our part to be conservative, when we start looking at such power purchase. I would like to point out the mistake that the Hon'ble Chief Minister at the starting of the meeting said that he will be in the forefront in bringing the reforms. I also know what happened during that time, I do not want to get into that subject Sir. Today, I am not understanding as to why you are purchasing such huge amount of power. I would ask the Government to clarify on that. Is there any necessity to purchase third party short term power at such an exorbitant cost? This is one of the reasons as to why hike in power tariff hike is being introduced. Now, we are passing this on to the common farmers and local people. Sir, I would like to explain to this House that the reason why we are purchasing this power is because of the polices followed during that time. I would like to point out to this House that the Hon'ble Chief Minister is very kind enough to explain to us as to what happened during reforms and after reforms. I would like to quote the figures, that before reforms the total generating capacity of the State of Andhra Pradesh was about 4000 and odd or 6000 mega watts. It was about 6053 megawatts before reforms. Post reforms, i.e., from 1994-2004, the total generating capacity was 4733 mega watts. Now, from 2004-2014, the total generating capacity of the State of Andhra Pradesh is about 11,362 mega watts. The House should record this. Under the guise of so called reforms,

the APSEB was divided into four sectors, i.e. Generation, transmission and distribution. There was also a mandate from the World Bank that henceforth the power that we are going to generate, the Government of Andhra Pradesh should not invest the money any more in GENCOs. They also said very categorically to privatize the Transmission and Distribution Companies. We followed the policy enunciated by the World Bank. అధ్యక్షా, మా సోదరుడు pointed out 3 points. ఆయన ఏం చెప్పారంటే డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో పిపిఎలు ఎక్కువగా చేసుకోవడం వలన, ఈరోజు మనం ఈ దుస్థితికి వచ్చామని అన్నారు. Sir, when I come to this House, I prepared myself that I should have my facts right. I am not giving a public speech. When I come to this House, I should have concrete facts. Is it not true that most of the IPPs that happened was between 1992 to 2004. Sir, all the independent power projects during that period were all gas based power projects without guarantees. That was one of the reasons as to why we are having shortfall in generation. During that period, the total APGENCO's thermal capacity that was added up was 2,253 megawatts, during reforms 710 megawatts was added during 1994-2004. After reforms 2004-2014, 4,330 mega watts of power was added to the residuary State of Andhra Pradesh. Sir, why I am bringing this report to you is that because of this shortsightedness, we continue to invest in power projects even today. We are not generating power because of lack of gas. That is one of the reasons as to why Dr.Y.S. Rajasekhar Reddy Garu had concentrated and focussed on bringing back A.P.GENCO back into the main stream. Most of the projects that he grounded before 2009 came into production. This is for the House to record. Sir, under this so called reforms, no doubt there was a generating capacity. No body is disputing with this. Where is this generation, it did not go up in A.P.GENCO. Why because most of them are thermal based power projects and usually thermal based power projects అంటే కేపిటల్ కాస్ట్ ఎక్కువగా ఉంటుంది. అందుకని ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుందని, since the promoters will not come forward because of its pollution. So focus was given more on the gas based power projects. Even today lot of the power projects don't have gas for generation. That is one of the reasons, as to why we are purchasing

this power. Today I am requesting the Government not to increase power tariff. We need not increase this third party power requirements. We have today 52,000 MUs. in the internal capacity with the capacity of both the Hinduja and the Krishnapatnam Power Projects. Apart from this, we have got the power project coming in Visakhaptnam, where one phase is given to us. We would sustain with the power that is available to us. ఈరోజు కేవలం థర్డ్‌పార్టీ పవర్ బయట నుంచి కొంటున్నాము కాబట్టే, పవర్ టారిఫ్‌ను పెంచవలసి వచ్చింది. ఇంకొకటి కూడా చెబుతున్నాను. Of course, I will not get in to the details of what they have done, and what they have not done, అనేది.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు శ్రీరామ నవమికి ముందు మంచి కానుకే ఇచ్చారు. ఇది మాత్రం చెప్పగలుగుతాను. (ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు) ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, ఎక్కువ రాజకీయ వివాదాలు కాదు గానీ, ఇవాళ పెంచిన విద్యుత్ ఛార్జీల మీద గౌరవ ముఖ్యమంత్రిగారు వివరణ ఇచ్చిన తర్వాత, శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు అదేవిధంగా సోదర సభ్యులు శ్రీ గౌతమ్‌రెడ్డిగారు కొంత డీప్‌గానే వెళ్లారు. శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు చక్కగా అబద్ధాలు చెప్పారని అన్నారు. నాకు జగన్‌మోహన్‌రెడ్డిగారి ఇల్లు తెలియదు, జగన్మోహన్‌రెడ్డిగారి ఇల్లు ఎక్కడా అని ఎవరినో అడిగాను. ఆయన ఇల్లు సత్యహరిశ్చంద్రుడుగారి ఇంటిపక్కనేనండి, ఆయన, ఆయన ఇంటిపక్కనున్నవారు బాగానే మాట్లాడుకుంటూ ఉంటారు. ఆయన హరిశ్చంద్రుడు, అంతా సత్యమే చెబుతుంటాడు అని అన్నారు. ఆయన సత్యం చెబుతాడో, ఎవరు అబద్ధాలు ఆడతారో నాకు తెలియదు గానీ, (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం) ఆగండి కాస్తా... పేదరికం గురించి ఒక్క మాట జగన్మోహన్‌రెడ్డిగారికి పేదరికం మీద సరైన అవగాహన లేదని అనుకొంటున్నాను. ఎందుకంటే, ఆయన పుట్టుకతో కోటీశ్వరుడు, పెరిగింది కోటల మధ్య, ఉంటున్నది పెద్ద పెద్ద ప్యాలెస్‌లలో కాబట్టి, 200 యూనిట్లలోపు కరెంటు వాడేవాళ్ల స్థాయి ఆయనకు తెలియకపోవచ్చు. అందుకనే ఆయన పెద్ద లెక్కలు చెబుతున్నారు. ఇవాళ పేదరికం గురించీ, పెరిగిన ధరల గురించి ఒక్కసారి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇవాళ మనం

పెంచిన 5శాతం విద్యుత్ చార్జీలు ఎవరి మీద పడుతున్నాయి, పెంచాల్సిన అవసరం ఏమిటి అనేది మనం ఒకసారి ఆలోచించాలి. గతంలో సంస్కరణలకు నాంది పలికింది చంద్రబాబునాయుడుగారే. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) నిన్న కూడా చెప్పాను, మీరు సభలో లేరు. ఏదైతే సంస్కరణల ఫలితంగా ముందు గరళం పుడుతుంది కానీ, అమృతం పుట్టలేదు. ఆరోజున పురాణాలలో కూడా ముందు గరళమే పుట్టింది. తర్వాత అమృతం పుడుతుంది. ఆ గరళం మింగటానికి ఎవరో ఒకరు కావాలి. అది శివుడిలాగ చంద్రబాబునాయుడుగారే గరళం మింగారు. అందుకే 10 సంవత్సరాలు అధికారాన్ని మేం కోల్పోయాం. కానీ అధికారంలోకి వచ్చిన నాయకులు ఏం చేశారని అడుగుతున్నాను. మీరు ధరలు పెంచలేదని అన్నారు. 10 సంవత్సరాలు మీరూ, మీ తండ్రిగారి ప్రభుత్వాలు అధికారంలో ఉంటే ఎందుకు దొడ్డిదారిన ప్రజలమీద రూ.28,000 కోట్లు భారం వేశారో సమాధానం చెబుతారా అని అడుగుతున్నాను. రెండు రూపాయలకి 48 పేజీల పేపర్‌ని ప్రింట్ చేసి ఇచ్చారు. మిగతా అన్ని పేపర్లూ అలాగే అమ్మాలని డిమాండ్ చేశారు. ఇవాళ మీ పేపర్‌ను రెండు రూపాయలకు 48 పేజీలను అమ్ముతున్నారా? అమ్మకపోతే, కారణమేమిటి? మీరు రోల్ బ్యాక్‌లోకి వస్తారా? ఒకవేళ పెంచితే కారణమేమిటి?

...

ఆరోజు వారు (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారినుద్దేశించి) చాలా వాగ్దానాలు చేశారు. పంచాయితీలకు డబ్బులు కట్టక్కరలేదన్నారు, 9 గంటలు కరెంటు ఇస్తానన్నారు. 5 గంటలు కూడా ఇవ్వలేదు. (ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా–'అబ్బా...'అన్నారు.) ఫలితంగా పంటలన్నీ ఎండిపోయాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ, ఆనాటి ప్రభుత్వం బకాయిలను డిస్కమ్‌లకు ఎందుకు కట్టలేదు? మీ ప్రభుత్వం ఉన్నంత కాలం, డిస్కమ్‌లకు చెల్లించవలసిన డబ్బును ఎందుకు చెల్లించలేదు అని అడుగుతున్నాను. ఆ డబ్బంతా ప్రజల నెత్తిన భారం వేసి (ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా–'ప్రజల మీద ఎందుకు వేస్తారు?' అన్నారు.) మోపలేదా? దానికి కారణాలేంటి? 'తాళం వేసితిని, కానీ గొళ్ళెం మరచితిని' అన్న సామెత చెప్పినట్లుగా ఉంది.. (ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా 'బుచ్చయ్య గారి...' అనబోతుండగా...) అమ్మా, రన్నింగ్ కామెంటరీలు వద్దమ్మా. రన్నింగ్ కామెంటరీలు వద్దు, దయచేసి... ఫలితాలుంటాయ్ మళ్ళీ, ఫలితాలుంటాయి దానికి.

అధ్యక్షా, డబ్బులివ్వలేదు. ఇస్తామని మాత్రం చెప్పారు. మా జిల్లాలో కడియం నర్సరీలు ఉన్నాయి. వాటికి కూడా డబ్బులు కట్టక్కరలేదు, ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారంట. బాకీలు పెరిగిపోయాయి. కరెంటు వాళ్ళు మొన్న వచ్చి ఫీజులు తీస్తామంటున్నారంట. మీరు ఎందుకు కట్టుకోలేదని అడిగితే, గత ప్రభుత్వం చెప్పింది, గానీ చేయలేదు అని అన్నారు. ఒక్కొక్క పంచాయితీ రెండున్నర, మూడు కోట్లు బాకీలు పడ్డాయి. (ప్రతిపక్ష స్థానం నుండి–'ఇప్పుడు కట్ చేస్తున్నారు కదా' అని వినిపించింది.) ఎవరు, బాకీలు... ఏంటి? రండి, నేను చూపిస్తా. నా దగ్గరే ధవళేశ్వరం పంచాయితీ ఉంటే, 2 కోట్ల 32 లక్షల రూపాయల బకాయి ఉంది. ఇవాళ

పంచాయితీలు ఏమైపోవాలి? ఈ పరిస్థితికి కారణం, ఆనాటి ప్రభుత్వం కాదా? అని అడుగుతు న్నాను.

అధ్యక్షా, ఇక వివరాల్లోకి వస్తే, ఏ.ఆర్.ఆర్. ఆమోదిత మొత్తం రూ.25,515 కోట్లు, మనకు వచ్చిన వివరణ పత్రం మీ దగ్గరే ఉంది. దానిలో పెంచిన ధరల వల్ల వచ్చే రూ.940 కోట్లు కూడా కలుపుకుంటే, మనకు లభించేది రూ.22,329కోట్లు. ఇవాళ రూ.3186కోట్లు ప్రభుత్వం సబ్సిడీ క్రింద ఇస్తోంది. రూ.3186కోట్లు సబ్సిడీ ఇచ్చి, కేవలం పైస్థాయిలో కరెంటుని ఉపయోగించుకునే వారికి మాత్రమే చార్జీలను పెంచడం ద్వారా రూ.940కోట్లు రాబట్టుకుంటుంటే, అదేదో పేదవాడికి నష్టమన్నట్లు, పోస్టర్లు తీసుకువచ్చి ప్రదర్శించడం ఎంత వరకు న్యాయం? మీరే ఆలోచించండి అధ్యక్షా. నేను గౌతమ్‌రెడ్డి గారిని ఒక్కటే అడుగుతున్నాను, డిస్కమ్‌ల పని కేవలం అమ్మకం, కొనుగోలు మాత్రమేనా అని అడుగుతున్నాను. అదేవిధంగా ట్రాన్స్‌మిషన్ కంపెనీల పని ఏమిటని అడుగుతున్నాను. వీటికి పెట్టుబడులు అవసరం లేదా? పంపిణీ కోసం వసతులు ఏర్పాటు చేసుకోవాలి కదా? దానికి రూ.11,087కోట్లు రానున్న 5సంవత్సరాలకు పెట్టుబడిగా అవసరమని ఈరోజు నిర్ధారణ అయితే, దానికి పెట్టుబడులను ఎక్కడి నుండి తేవాలి? అదేవిధంగా డిస్కమ్‌లు, సబ్‌స్టేషన్‌ల నిర్మాణం గానీ లేక ఇతర ఏర్పాట్ల కోసం దాదాపుగా రూ.18,978కోట్లు అవసరమవుతు న్నాయి. వీటన్నింటికీ డబ్బులు ఎక్కడినుండి తేవాలి? ఇవన్నీ అవసరం కాదా? రూపాయికి కొని, రూపాయిన్నరకి అమ్మారని లెక్కలేస్తారా? కేవలం జీతభత్యాలు ఇస్తే సరిపోతుందా? అభివృద్ధికి అదే కొలమానమా అని నేనడుగుతున్నాను. వీటన్నింటికీ కూడా డబ్బులు సమకూర్చుకోవలసిన అవసరముంటుంది. ఏదైతే, గత పదిసంవత్సరాల కాలంలో ఈ రంగాన్ని నెగ్లెక్ట్ చేయబట్టే, మనం ఇబ్బందుల పాలైపోయాము.

అధ్యక్షా, పి.పి.ఎ.ల గురించి మాట్లాడుతున్నారు. ఆనాడు గ్యాస్ అథారిటీస్ అయిన ఓ.ఎన్.జీ.సీ. గానీ, గెయిల్ గానీ ఆశాభావంగా చెప్పారు, గ్యాస్ ధారాళంగా దొరకబోతోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణాలు ముందుగా చేపట్టబడ్డాయి. పి.పి.ఎ.లు చేసినప్పుడు మీరే చెప్పారు. చాలా లోటుపాట్లు ఉన్నాయి, సరిచేస్తామని చెప్పారు. మీరు పదేళ్ళు అధికారంలో ఉన్నారు కదా, ఎందుకు పి.పి.ఎ.లను సరిచేయలేకపోయారు? రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు అందరూ కూడా పి.పి.ఎ.ల్లో ఏదో ఉందని మాట్లాడారు. మీ ప్రభుత్వ హయాములో ఎందుకు పి.పి.ఎ.లను తిరగదోడలేదని అడుగుతున్నాను. పోనీ, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది. మీరెందుకు గ్యాస్ అలొకేషన్ తేలేకపోయా రని నేనడుగుతున్నాను. ఆరోజున ఆరు రూపాయలకు మార్కెట్‌లో విద్యుచ్ఛక్తి దొరుకుతుంటే, రూ.13ల చిల్లరకు కొన్నారు. ఇదెక్కడి దారుణం అధ్యక్షా? రూ.13ల చిల్లరకు కరెంటు కొన్నా మని చెప్పి, దోపిడీ చేసి ప్రజల నెత్తిన మోపారే దానికి సమాధానమేమిటని నేనడుగుతున్నాను.

అధ్యక్షా, ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకతతో ముందుకెళుతోంది. క్రెడిబిలిటీతో ముందుకు వెళుతోంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా సోలార్ పవర్‌కు సంబంధించి, జపాన్ లాంటి దేశాలకు చెందిన కంపెనీలతో కేవలం యూనిట్‌ని రూ.5.25లకు మనకు వచ్చేలా అగ్రి మెంట్లు చేస్తే, అదే ప్రక్క రాష్ట్రాలు రూ.6.45లకు అగ్రిమెంట్లు చేశాయి. మరి ఆంధ్రప్రదేశ్ ఎందుకు తక్కువకు అగ్రిమెంట్ చేసుకుంది. దీని గురించి ఎందుకు మాట్లాడరు? చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కరెంటు కోతలు లేవే? ఈవేళ, సబ్‌స్టేషన్ స్థాయిలో గత పదేళ్ళుగా ఎందుకు మీటింగ్‌లు పెట్టలేదు? రైతుల సమస్యలేమిటి? వినియోగదారుల సమస్యలే మిటి? అని ఎప్పుడైనా మీటింగ్‌లు పెట్టారా? వినియోగదారుల సేవాకేంద్రాలను ఎప్పుడైనా పని చేయించారా? ఇవాళ ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్‌లు వెంటవెంటనే మారుస్తున్నారు. 400 కే.వీ. లైన్లను ఎప్పుడైనా ఆంధ్రప్రదేశ్‌లో చూశారా? చంద్రబాబు గారి వల్లే 400 కే.వీ. లైన్లు ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చాయి. 400 కే.వీ. స్టేషన్లు వచ్చాయి. అనేక ట్రాన్స్‌ఫార్మర్‌లు, లైన్లు వేసుకున్న పరిస్థితి నేడు చూస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్, ఇవాళ అగ్రగామి కావాలంటే పెట్టుబడులు పెట్టాలి. పెట్టుబడులు లేకుండా పరిశ్రమలు రావు. పరిశ్రమలు వస్తే గానీ ఉపాధి మెరుగుపడదు. రాష్ట్ర విభజన వలన జరిగిన నష్టాలను పూడ్చుకోవాలంటే, పవర్ ఉండాలి. దానికి రాజకీయ వైరుధ్యాలు అక్కరలేదు. ఇవాళ ధరలు పెరిగాయి. ఇంధనాన్ని కూడా ఒక్కరోజు కూడా గ్యాప్ రాకుండా తెప్పించగలుగు తున్నాము. ముఖ్యమంత్రి గారు చెప్పడమే కాదు, మనమూ చూశాం, బొగ్గు నిల్వలు చూశాం.

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారి గురించి, జగన్మోహన్ రెడ్డి గారు మహానేత, దివంగత నేత అని చెప్తూ ఉంటారు. రెండు సంవత్సరాలు ధారాళంగా వర్షాలు పడ్డాయి. రాజశేఖర రెడ్డి గారు ఎక్కడ కాలుమోపితే, అక్కడ పచ్చదనం అన్నారు. ఆరోజు హైడల్ స్టేషన్స్ అన్నీ కరెంటుని ఉత్పత్తి చేశాయి. అవన్నీ మేము ఏదో సాధించామని అన్నారు. మరి what about Thermal Stations? ఎందువల్ల ఆ పరిస్థితుల్ని ఉపయోగించుకోలేకపోయారు? నేను ఈ సభకు మరలా ఎన్నికై వచ్చే నాటికి, దాదాపు 39 నుండి 40 శాతం లాసెస్ ఉన్నాయి. దాన్ని చంద్రబాబుగారి హయాములో రిఫార్మ్స్ ద్వారా తగ్గించుకుంటూ వచ్చాము. ఈరోజు 12 చిల్లర శాతమున్న ఆ లాసెస్‌లను కూడా, 9 లేదా 8 శాతానికి తగ్గించే విధంగా కార్యక్రమాలు చేబడుతున్నాం. దానికి నిధులు అక్కరలేదా? తమ్ముడూ (శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డినుద్దేశిస్తూ), యూనిట్లు కొనడం, యూనిట్లు అమ్మడం, అంటూ ఏదో వ్యాపారంలాగా చూడకు. ఒక సంస్థ మనుగడకి, ఆ సంస్థ పటిష్టంగా నడవడానికి, ఈరోజు పెట్టుబడులు పెట్టాలి, సాధించాలి, ధరలు తగ్గాలి. అవేమీ చెయ్యక్కరలేదు, రోల్ బ్యాక్, రోల్ బ్యాక్ అంటే నేనందుకే అన్నాను, తమరు 'సాక్షి' (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి స్వంత దిన పత్రిక)ని రోల్ బ్యాక్ చేయండి, ముఖ్యమంత్రిగారిని మేము కూడా కోరతాం, దీన్ని గురించి కూడా ఆలోచిద్దామని. దానికీ, దీనికీ పోటీ పెడదాం. ఎందుకు మీరు సాక్షి పేపర్‌ను రూ.5లు చేశారో ఒకసారి సమాధానం చెప్పండి. (వైఎస్సార్‌సీపీ

సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది) ఎందుకంటే, మేడల్లో, ఏసీల్లో ఉండేవాడికి ఒక సామాన్యుడు ఎంత కరెంటు వాడతాడో తెలియదు. మేము ఎప్పుడూ కూడా ప్రజల మధ్య తిరుగుతున్నాము కనుక చిన్న ఇళ్ళ వాళ్ళు ఎంత వాడతారో పెద్ద ఇళ్ళ వాళ్ళు ఎంతవాడతారో ఆ పరిస్థితులన్నీ తెలుసు. ఇవాళ పరిశ్రమలను కాపాడడం కోసం కుటీర పరిశ్రమలకీ, స్థానిక పరిశ్రమలకీ మేము పెంచలేదు. రైతులకు పెంచలేదు.

...

ఇవన్నీ లెక్కచేయకుండా పేద ప్రజలకు నష్టమంటూ తప్పుడు అవగాహన కల్పించడాన్ని మేము ఖండిస్తున్నాం. ప్రగతి పథంలో ఈ రాష్ట్రం ముందుకు నడవాలన్నా, విద్యుచ్ఛక్తి రంగం 24 గంటలు నిరంతరాయంగా quality power, assured power ఇవ్వాలన్నా ఇది తప్పదు, తప్పదు, తప్పదు. కేవలం చార్జీలు పెంచింది చాలా తక్కువే. రూ.940 కోట్లు లెక్కలోది కాదు కాని రాబోయే అవసరాల కోసం, డిస్కంలను, ట్రాన్స్‌మిషన్ విధానాలను పటిష్ఠ పరచడం కోసం చార్జీలు తప్పనిసరి పరిస్థితిలో పెంచాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్(విశాఖపట్నం-సౌత్) : అధ్యక్షా, సబ్జెక్ట్‌లోకి వెళ్ళేముందు సహచర సభ్యులు గౌతం రెడ్డి గారు చెప్పిన విషయాలకు వివరణలు ఇవ్వాలనుకుంటున్నాను. ఈ వివరణలను చాలా క్లుప్తంగా రెండవ ఎక్కం మాదిరిగా ఆయనకు తెలుపుదామని అనుకుంటున్నాను.

జెన్‌కో నుంచి 100 యూనిట్ల కరెంట్‌ను కొంటే దానికి అయ్యే ఖర్చు సుమారు రూ.380. కరెంట్ రేటు సుమారు రూ.28 చొప్పున ఖర్చు అవుతుంది. సుమారు మూడు యూనిట్ల వరకు నష్టాలు కూడా వస్తాయి. స్టేట్ ట్రాన్స్‌కో దగ్గరకు తీసుకుని రావడానికి 0.9 యూనిట్లు నష్టం వస్తుంది. ట్రాన్స్‌మిషన్ ఖర్చులు రూ.13.50చొప్పున అధికంగా పెరుగుతాయి. దానిని పంపిణీ చేసేటప్పుడు సుమారు 11.6 యూనిట్లు నష్టం వస్తుంది. ఇక్కడ కూడా సుమారు రూ.79 పంపిణీ ఖర్చులు అవుతాయి. చివరకు మనం 100 యూనిట్లు రూ.380 లకు కొన్నామో దానిని గృహాలకు వెళ్ళేటప్పటికీ రూ.505 ఖర్చు అయితే, మొత్తం 16 యూనిట్లు నష్టం వస్తుంది. ఆ 16 యూనిట్లు foreseeness చేస్తే ఈ మొత్తంలో సుమారు 7,500 మెగా యునిట్లను అదనంగా కొనుగోలు చేసేవీలుందని గౌతం రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. Expenditure part per unitకి రూ.5.97 అయ్యిందో when we purchased about Rs.3.80 అయ్యేటప్పటికీ ఈ గ్యాప్ ఏదైతే ఉందో ఆ ఖర్చు సుమారు రూ.3,186 కోట్లు సబ్సిడీ అలాగే రూ.974 కోట్లు ఇప్పుడు పెంచుతున్న భారాన్ని ఆ గ్యాప్‌ను పూరిస్తుంది. ప్రభుత్వం ఏ పనైనా చేసేటప్పుడు ముందు చూపుతో చేస్తుందని తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారికి ఒక విషయాన్ని తెలియజేయాలనుకుంటున్నాను. విద్యుత్ మీద చర్చ కావాలన్నారు. మేము చర్చ చేస్తామని చెప్పాం. Precious business hours, One and Half Hour for the betterment of the State and for the betterment of our Constituencies ఒక ప్రశ్న సభలో అడగాలంటే, దానికి గాను రెండు నెలల నుంచి స్టడీ చేయాలి. దానికి గాను టాస్ వేసినపుడు మా ప్రశ్న వచ్చిందా లేదా చూసుకొని, మన ప్రశ్న వచ్చి ఉంటే, ఆ ప్రశ్నకు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకొని సభకు వస్తే just for the rigidity, Rigidity is the art enemy for the leadership. జగన్మోహన్ రెడ్డి గారిలో ఒక శత్రువు ఉన్నాడు. అది రాబోయే రోజుల్లో చెడు చేస్తుందని, దానిని ఒకసారి గమనించుకోవాలని తెలియజేస్తున్నాను. We have lost the precious hours for the last couple of days. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినపుడు సుమారు ప్రతిరోజూ రెండు కోట్ల ఇరవై లక్షల యూనిట్స్ తక్కువగా ఉండేది. ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే ఈ కొరతను భర్తీ చేయడం, పవర్‌కట్స్ లేకుండా ఇవ్వడమంటే చాలా గొప్ప విషయం. There is a saying in English 'There is a force more powerful than steam and electricity it is the will power' ఆ విల్ పవర్ ఉండే నాయకుడు ఎవరైనా సరే, ఏ దేశానికైనా ఒక ఆదర్శంగా నిలుస్తారు. అటువంటి వ్యక్తి మన రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

అటువంటి వ్యక్తి మనకు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల విద్యుచ్ఛక్తి '24 గంటలు, 7 రోజులు' అన్న నినాదం ప్రధానమంత్రి మోదీ గారు తీసుకోరాగలిగారు.

నవంబర్ నెలలో బడ్జెట్ సమావేశాలలో ఈఆర్‌సీ ముందుగా గుర్తించిన కొన్ని నగరాలకు వెళ్లి ఆ సంవత్సరంలో మనం ఎంత విద్యుత్ అమ్ముతామో, ఎంత బడ్జెట్ అవుతుందో, లోటు ఎంత వస్తుందో, సబ్సిడీ ఎంత ఇవ్వాలో, ప్రజలపై భారం ఎంత వేయాలని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తారు. దాని ప్రకారం చేస్తే ఈ రోజు మనకు సుమారు రూ.3,186 కోట్లు సబ్సిడీ, అలాగే ప్రజలపై భారం కేవలం రూ.974 కోట్లు మాత్రమే భారం వేయడం జరిగింది. ఏఆర్ఆర్ మాత్రం అదనంగా చేయమని చెప్పినా, సాహసం చేయకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని 200 యూనిట్ల కన్నా తక్కువగా ఉపయోగిస్తున్న వారిని ఇబ్బంది పెట్టకుండా 200 యూనిట్ల కన్నా ఎక్కువగా ఉపయోగిసున్న వారిపై మాత్రమే భారం వేసి, ఆ సబ్సిడీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో 200 యూనిట్లకు క్రిందకు సుమారు 118 లక్షల మంది వినియోగదారులు 86 శాతం ఉన్నారు. 200 యూనిట్లకు పైగా వినియోగించే వారు 14 శాతం మాత్రమే ఉన్నారు. అందులో సుమారు 9.5 లక్షల మందికి ఎనర్జీ చార్జీలు పెంచకుండా 12.3 లక్షల మందికి మాత్రమే ఐదు శాతం చార్జీలు ప్రభుత్వం

పెంచడం జరిగింది. గత ప్రభుత్వం 2009వ సంవత్సరం నుంచి దాదాపు పదిసార్లు సుమారు రూ.30,000కోట్లు చార్జీలు పెంచడం జరిగింది. అలాగే Fuel Sur-charges (FSC) బొగ్గు రేటు తక్కువగా ఉన్నప్పుడు బుక్ చేసుకోవడం, రెండు, మూడు సంవత్సరాలు అయిన తరువాత బుక్ చేసుకున్న కోల్ రేట్లు పెరిగాయని Fuel Sur-chargesను వినియోగదారులు భరించాలని గేమ్ ఆడి, ప్రజలందరినీ వంచించింది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం కాదా అని అడుగుతూ దానినే కిరణ్‌కుమార్ రెడ్డి గారు కూడా అనుసరించారని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. 2009వ సంవత్సరం ఎన్నికలు వచ్చేటప్పటికీ ప్రజలందరూ ఓటు వేయాలని, ఎలక్ట్రిసిటీ యూనిట్ రేటు పెంచాలని ఉన్నా, ప్రజలు తమకు ఓట్లు వేయరని పెంచలేదు. యూనిట్ రూ.14కు డిస్కం నుంచి కొని రూ.6కు గృహాలకు ఇచ్చారు.

ఉదాహరణగా ఒక కథను చెప్పదలిచాను. ఈశాన్య రాష్ట్రాలలో కోతులను పట్టడానికి ఒక తరీఖా ఉంది. కోతులను పట్టే వారు చిన్న డబ్బాలో చెనక్కాయలు వేసి ఆ డబ్బాకు కోతి చేయి దూరేంత చిన్న కన్నం పెడతారు. కోతికి చెనక్కాయలు ఇష్టం కనుక వాటిని తీసుకోడానికి చేయిని డబ్బాలో పెడుతుంది. చేతిలో కొన్ని చెనక్కాయలు తీసుకున్నప్పుడు, కోతి పిడికిలి బిగిస్తుంది. ఎప్పుడైతే పిడికిలి బిగిస్తుందో, ఆ చేయి బయటికి రాదు. చెనక్కాయలు వదలివేస్తే ఆపదలో నుంచి నేను బయటపడతానని ఆ కోతికి తెలియదు. కోతులు పట్టేవాడు ఆ విధంగా కోతులను పట్టేస్తాడు. ఆ రకంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చక్కగా గేమ్ ఆడి, ఓటు రాజకీయం చేసి రూ.14లకు కరెంటును కొని, పేద ప్రజలను వంచించిన భారమే రాష్ట్రంలో జరిగిన విపత్తులు.

...

ఎందుకంటే డిస్కమ్ దగ్గర అనేక రకాల లోన్లు ఉండిపోయి, వాటికి వడ్డీలు పెరిగిపోయి, ఆ డబ్బుని వాళ్లు చెల్లించలేని పరిస్థితిలో మళ్లీ రెగులేటరీ కమీషన్ ఛార్జీలు పెంచమని భారం వేస్తే, అది చెయ్యకుండా, మొత్తానికి రాష్ట్రాన్ని అంధకారం చేసి, కరెంటు లేకుండా చేశారు. ఇండస్ట్రీస్‌కి క్రాప్ హాలిడే ఒకవైపు, అలాగే ఇండస్ట్రియల్ హాలిడేస్ ఒకవైపు. ఈ రకంగా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక వెనుకబడిన రాష్ట్రంగా తయారు అయిపోయింది. భారతదేశంలో పవర్ మీద నడిచే ఇండస్ట్రీస్‌లలో అనేక ఇండస్ట్రీస్, సుమారు 2000 పరిశ్రమలు మన రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోతున్నాయి. ఇవి దేనివల్ల వెనక్కి వెళ్లిపోయాయి. Only one power system సరిగ్గా లేదని. అలాగే రూ.1,40,000కోట్ల విదేశీ పెట్టుబడులను మనం కోల్పోయాం. కేవలం అంధకార రాష్ట్రంగా చెయ్యడం వల్ల మాత్రమే సుమారు 2000 ఇండస్ట్రీస్ పక్క రాష్ట్రం చెన్నైకి, ముంబైకి తరలివెళ్లిపోయాయి. అదేవిధంగా 2013 జూన్ నాటికి రాష్ట్రంలో 20,000 చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉంటే వాళ్లకి పవర్ లేకపోవడం వల్ల సుమారు రూ.1250కోట్లు రుణభారం వారిపై పడిందని డైరెక్ట్‌గా రిజర్వు బ్యాంకు ఒక నివేదిక ఇవ్వడం జరిగింది. అంటే కాంగ్రెస్ పరిపాలనా సమయంలో పవర్ ఇండస్ట్రీ సరిగ్గా నడపలేకపోవడం వల్ల రాష్ట్రం ఎంత అభివృద్ధిని కోల్పోయిందో ఒకసారి

తెలుసుకోవాలి. ఈరోజు మన రాష్ట్రంలో అనేక కార్లు తిరుగుతున్నాయి. ఒక్కొక్కరూ బెంజ్ కార్లలోకానీ, వోక్స్ వ్యాగన్స్‌లోకానీ, టొరాక్స్ కానీ ఇవన్నీ కూడా తిరుగుతున్నాయి. కానీ రాష్ట్రంలో ఒక్క కార్ల కంపెనీ ఉందా? ఎందుకు లేవు? విశాఖపట్నంలో అతి పెద్ద వోక్స్ కంపెనీ రావలసింది అది వెనక్కి వెళ్లిపోయింది. అలాగే బెంజ్ రావలసింది అది కూడా వెనక్కి వెళ్లిపోయింది. అలాగే నిస్సాన్, రినాల్డ్ ఇవన్నీ వెనక్కి వెళ్లిపోయాయి. ఏమంటే వాళ్లు ఒకటే చెప్పారు. ఇక్కడ పవర్ లేదు. ఎనర్జీ ఉంటేనే మేము రాగలుగుతాం, ల్యాండ్ ఇచ్చినంతమాత్రాన మేము రాలేము. అంటే ఒక పవర్ ఇండస్ట్రీని సరిగ్గా నడకపోయినందువల్ల ఇన్నీ ఇండస్ట్రీస్ పక్కదారిన వెళ్లిపోతుంటే 10 సంవత్సరాలలో మేము అది చేశాం, ఇది చేశాం అని అంటారు కదా, ఏంచేశారని సూటిగా ప్రశ్నిస్తున్నాం. అదేవిధంగా ఇప్పుడు విశాఖలో 5,000కోట్ల అణు విద్యుత్ పరికరాల యూనిట్ గత ప్రభుత్వంలో ముందుకు వచ్చింది. దానికి సకాలంలో ల్యాండ్ ఇవ్వకపోవడం వల్ల, ఇచ్చినా పవర్ సప్లై 24x7 ఇస్తారో, లేదో తెలియక అది కాస్తా చైనాకు వెళ్లిపోయింది. అలాగే కర్నూలులో కూడా సుమారు రూ.12,000కోట్లతో Solar Premium Module యూనిట్ పెడతామని చెప్పి ఎస్‌బిర్లా వాళ్లు వస్తే, చేతకాక దానిని కూడా వదిలేసుకున్నారు. అది మహారాష్ట్రకు తరలి వెళ్లిపోయింది. అలాగే బిర్లాసూర్యా వాళ్లు రూ.22,000 కోట్లతో యూనిట్ పెడతామని వస్తే దానిని కూడా చివరికీ రాష్ట్రం వదులుకోవడం జరిగింది. ఇలాగే ప్రతి విషయంలో కూడా వీళ్ల అలసత్వం వల్ల ఎంప్లాయిమెంట్‌ను, ఇండస్ట్రీస్‌ను మన రాష్ట్రం కోల్పోయింది.

MR.SPEAKER: Yes, please.

Sri Vasupalli Ganesh Kumar(Visakhapatnam-South): Concluding sir. 9 సంవత్సరాలు మా చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల వల్లనే, రాష్ట్రంలో విద్యుత్ అనేది ఇప్పటికీ ఉందని తెలియజేస్తున్నాను. ఆ రోజులలో రిజర్వాయర్లలో నీరు లేకపోయిన కానీ, తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 1000 మెగావాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చెయ్యడం జరిగింది. ఎందుకంటే ఈ రిజర్వాయర్ నుంచి వచ్చే విద్యుత్ ఉత్పత్తికి కేవలం 50 పైసలు మాత్రమే ఖర్చు అవుతుంది. కానీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వచ్చిన తరువాత అన్నీ ప్రాజెక్టులు కూడా గలగలా నీటితో నిండాయని చెప్పుకున్నారు. అది వాస్తవం కాదా? కానీ వాళ్లు 200 మెగావాట్లను మాత్రమే ఉత్పత్తి చెయ్యగలిగారు. అంటే 800 మెగావాట్ల లాస్ వచ్చింది. ఎందుకంటే 50 పైసలకు చాలా తక్కువ ఖర్చుతో వచ్చేస్తోందని, జగన్ ఈశాన్య రాష్ట్రాలలో పెట్టుకున్న కొన్ని కంపెనీలు ఉన్నాయి కదా, అక్కడి నుంచి కొనడం అవ్వదని, దీని ఉత్పత్తిని తగ్గించి, జగన్ పవర్ ఇండస్ట్రీస్ ఉన్న రాష్ట్రాల నుంచి ఎక్కువ రేటుకి కొనుక్కుని తీసుకురావడం జరిగింది. ఈ రకంగా కరెంటు కష్టాలకు జగన్ విద్యుత్ సామ్రాజ్యం ఒక ముఖ్య కారణం అయ్యింది. అసలు మేము రేట్లు పెంచలేదు అని అంటున్నారు. Fuel surcharges పేరిట రేట్లు పెంచి రూ.30,000 కోట్ల భారం ప్రజలపై వేశారు. Fuel surcharges ఏమిటంటే... ఒకసారి వాటి వివరాలను మీముందు పెడతాం. For the Finance Year 2008-09, రూ.16,039 కోట్లు అదనంగా భారం పెట్టారు. Finance Year 2009-10, రూ.1400 కోట్లు,

Finance Year 2010-11, రూ.2,068 కోట్లు, Finance Year 2011-12, రూ.3,957 కోట్లు, Finance Year 2012-13, రూ.3,655 కోట్లు, అంటే సుమారు రూ. 12,710 కోట్ల భారాన్ని రూ.30,000 కోట్లు కాకుండా అదనంగా వేశారు. అలాగే tariff increase చెయ్యలేదని అన్నారు. Tariff increase చూస్తే 2010-11సంవత్సరానికి 6 శాతం పెంచారు. ఇప్పుడు కేవలం మేము పెంచేది ఏమిటంటే upper sector కి, above the horizon level ఉండే వారికి 5 శాతం పెంచితే వీరు 2010-11సంవత్సరానికి 6 శాతం పెంచారు, 2011-12 సంవత్సరానికి 9 శాతం పెంచారు, 2012-13 సంవత్సరానికి 21 శాతం పెంచారు, 2013-14 సంవత్సరానికి 18 శాతం పెంచారు. మొత్తం చూసుకుంటే 6 సంవత్సరాలకీ 14 శాతం అని చెప్పి సభ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ రకంగా రిఫామ్స్ తీసుకుని రాకపోవడం వల్ల Foreseeness లేకపోవడం వల్ల ఇటువంటి భారాన్ని రాష్ట్రంపై మోపడం జరిగింది. ఈ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు వచ్చిన తరువాత  రాష్ట్రం ముందుకు వెళుతుందని ప్రజలందరికీ ఒక నమ్మకం కలిగింది. బిజినెస్ సెక్టార్‌కి ఒక నమ్మకం కలిగింది. ఎడిసన్ “I  will make current so cheap, that only rich can effort the candles” అని అన్నారు. ఆ రకమైన రోజు రాబోతోంది. 24x7 చంద్రబాబునాయుడిగారి అధికారంలో, తప్పకుండా రోజూ పేద ప్రజలకీ ఒక క్యాండిల్ కొనుక్కునే ఖర్చు కన్నా, తక్కువ ఖర్చుకి ఈ ప్రభుత్వం కరెంటు ఇవ్వబోతోంది అని సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః గౌతమ్ రెడ్డిగారూ,

శ్రీ ఎం.గౌతమ్ రెడ్డి(ఆత్మకూరు)ః అధ్యక్షా, థాంక్యూ.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమకు మాట్లాడే అవకాశమివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఈ సభ 2.00 వరకూ జరుగుతుంది. 2.00 తరువాత జరిపే అవకాశం మీకు లేదు. ఇటువంటి రకరకాలైన కట్టడుల మధ్య సభ జరుపుతున్నారు కాబట్టి, మేము ఇంతసేపు సహనంగా ఎదురుచూశాం. చంద్రబాబునాయుడిగారి మనసులో మార్పు వస్తుందేమో అని. చంద్రబాబునాయుడుగారు గత ఎన్నికల ముందు  అయితే ఛార్జీలు తగ్గిస్తామని ప్రజలకు చెప్పారో (ఈనాడు దినపత్రికలోని ప్రచురితమైన వార్త నకలు ప్రతిని గౌరవ సభాపతికి, సభకూ చూపిస్తూ) ‘సర్కారుపై తిరగబడండి, వచ్చిన వెంటనే ఛార్జీలు తగ్గిస్తాను అని‘ ఎన్నికలకు ముందు ప్రజల ముందుకు వెళ్లి చెప్పాడో, ఆ తరువాత ఈరోజు మాట మారుస్తున్నారో, మరలా చంద్రబాబునాయుడిగారికి

కాస్తో, కూస్తో జ్ఞానోదయం అవుతుందిదేమో అని ఎదురుచూశాం. కానీ ఈరోజు సభ చూసిన తరువాత సభలో చంద్రబాబునాయుడుగారు ఛార్జీలు పెంచడం, దానిని చాలా అద్భుతమైన పెంపుదలగా కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించారు. ఇటువంటి వాఖ్యానాలు చూస్తున్నప్పుడు, దారుణమైన పరిస్థితిలో ఉన్న వ్యవస్థను, పరిపాలనా సాగిస్తున్న తీరును చూస్తే ఎటువంటి పరిస్థితిలోను ఈ ప్రభుత్వానికి, పరిపాలనకు మేము మద్దతు ఇచ్చే అవకాశం ఉండదు. కాబట్టి We are staging a walk out. ఈ పెంచిన ఛార్జీలను వెంటనే roll back చెయ్యాలి. We are staging a walk out.

(ఆ సందర్భంగా సభలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బయటికి వెళ్లిపోయారు)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి)ః అధ్యక్షా, నిజంగా ప్రతిపక్షనాయకులకీ క్లాస్ పెట్టవలసిందే. ఎందుచేత అంటే ఆయన ఎప్పుడు లేస్తాడో తెలియదు, ఎందుకు వాకౌట్ చేస్తాడో తెలియదు. బహుశా ఇది లోటస్‌పాండ్ కాదు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి. ఇష్టం వచ్చినట్టు లేవడానికి. చంద్రబాబునాయుడుగారు రిప్లై చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఆయన అడిగిన పాయింట్స్‌కి క్లారిఫికేషన్ చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారో వినకుండా, అతనే ఊహించుకోవడం కరెక్ట్ కాదు. ఆయన లేవనెత్తిన పాయింట్స్ చూస్తే ఆయనకి ఏవిధమైన అవగాహన లేదని తెలిసిపోతోంది. ఈయన adviser sick అయ్యారు, కాబట్టి ఆయన కూడా subject లో sick అయ్యారు. అందుచేత ఈయనకి సబ్జెక్ట్ లేదు, ఏమీ లేదు.

.....

ఈయనకు అసలు పార్లమెంటరీ ప్రొసీజర్ తెలియదు. పార్లమెంటరీ సిస్టం తెలియదు. పాపం విష్ణు కుమార్ రాజు గారు మాట్లాడడానికి రెడీగా ఉన్నారు. కాని ఈయన లేచి వాకౌట్ చేస్తామని చెబుతారు. ముఖ్యమంత్రి గారి రిప్లైని భరించలేని స్థితిలో ఉన్నారు. ఈ రాష్ట్ర శ్రేయస్సు కొరకు, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు ఒక మంచి కార్యక్రమం జరుగుతోంది. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారంటే ఆయనకు ఒంట బట్టదు. డైజెస్ట్ కావడం లేదు. ఈయనకు ఎంత సేపూ బయటకెళ్లి రచ్చ చేయాలి, లేకపోతే హౌస్‌లో ఉన్నంత సేపూ రచ్చ చేయాలనే తాపత్రయం తప్ప ప్రజల సమస్యలు కాని, రాష్ట్ర సమస్యలు కాని ఆయనకు అక్కర్లేదు. ఆయనకు తగినట్లుగా ఆయన వందిమాగధులు కూడా అట్లాగే వున్నారు. కనీసం వారికైనా పాఠాలు చెబుతామంటే వారు కూడా పాఠాలు నేర్చుకునే పరిస్థితుల్లో లేరు ఇటువంటి అపోజిషన్‌ను గత 32 సంవత్సరాలలో నేను కానీ, ఎవరు కానీ చూసి వుండరు. కొత్త విధానం ఇది. జనరల్‌గా స్పీకర్ గారి పర్మిషన్‌తోనే అందరం లోపలకొస్తాం. మీరు సమన్ చేస్తే మేం వస్తాం. అదేవిధంగా వాకౌట్ చేసి వెళ్లిపోయేటప్పుడు కూడా గౌరవ ప్రదంగా వాకౌట్ ఎందుకు చేస్తున్నారో చెప్పి వెళ్లిపోవాలి. మొన్నొకసారి చూశాం. ఎట్లానో నమస్కారం పెట్టుకుంటూ

వెళ్లిపోతుంటారు. ఎవ్వరికీ అర్థం కాదు. అందుకేనేమో గొల్లపల్లి సూర్యారావు గారు సైకో అన్నారు. సైకోల, బిహేవియర్ ఎప్పుడు ఎట్లా వుంటుందో మనకర్థం కాదు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, చాలా సందర్భాలలో ప్రస్తావించాలనుకున్నాను. మన ముఖ్యమంత్రి గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, పది సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడుగా దేశంలోనే ఒక ప్రముఖ వ్యక్తిగా అందరితోనూ గౌరవించబడిన వ్యక్తి. గతంలో కూడా ఎంతో సీనియారిటీ ఉన్నప్పటికీ ఆయనకంటే చిన్నవాళ్లు, తక్కువ అనుభవమున్నవారు ముఖ్యమంత్రులైనా సరే సభ అంటే గౌరవ ప్రథంగా భావించేవారు. ఆ స్థానంలో ఎవరున్నా సరే గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉంది. ఈ సెషన్‌లో కాని గత సెషన్‌లో కాని నేను చూస్తున్నదేమంటే స్పీకర్‌గా మీకు కాని, ముఖ్యమంత్రి గారికి కాని కనీస గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా ఉన్నారు. ముఖ్యమంత్రి గారిని ఒక్కరోజున కూడా గౌరవ ముఖ్యమంత్రి గారని పిలిచిన పదం ఆయన నోటి నుండి ఇంతవరకు వినలేదు. ఎంత దౌర్భాగ్యమంటే ఆయన ఏది మాట్లాడితే అదే జరగాలనే ఒక నియంతలాగా వ్యవహరించడం చాలా దారుణం. అటువంటి ప్రతిపక్షనాయకుడు మన సభలో ఉన్నందుకు చాలా బాధపడుతున్నాం. ఎప్పటికైనా సరే సభలో మీకు కాని ముఖ్యమంత్రి గారికి కాని ఎవరైనా సరే గౌరవించాల్సిన సంప్రదాయం ప్రతి ఒకరికీ ఉంది. ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

ఆ స్థానంలో ఎవరున్నా సరే ఆ స్థానాన్ని గౌరవించాల్సిన అవసరముంది. ఆయనకు అలా గౌరవించే ఆలోచన అసలు లేదు. వస్తుందని చూశాను. ఈ రోజు కూడా ఏకవచనంతో సంబోధించడం చూస్తుంటే ఆరకంగా చేయడం నాకు చాలా బాధేస్తుంది. ఇటువంటి ప్రతి పక్షం మన రాష్ట్రంలో ఉండడం మన దౌర్భాగ్యంగా భావించాలి. ఈరోజు సభముందున్న సబ్జెక్ట్ ఎంతో ముఖ్యమైన సబ్జెక్టు. ఐదున్నర కోట్ల మంది ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్న సబ్జెక్ట్. ఎంత విచిత్రమంటే ఆయనకు ఎప్పుడు అవకాశముంటే అప్పుడు లేచి వాకౌట్ చేసి వెళ్లిపోతామంటాడు. ఎందుకు అడుగుతున్నాడో ఎందుకు వెళ్లిపోతున్నాడో తెలియదు. ఆయన ఇష్టానుసారంగా ఈ సభ నడపాలని మొత్తం సభా సమయమంతా వృథా చేస్తున్నాడు. ఇది మంచి విధానం కాని, సంప్రదాయం కానే కాదని ప్రతిపక్షనాయకునికి చెబుతూ ఇకనైనా సరే ఈ సభలో సభానాయకుడైన ముఖ్యమంత్రి గారిని, స్పీకర్ గారిని గౌరవించే విధంగా వ్యవహరించాలని ఒక సూచన చేస్తున్నాను.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, ప్రొద్దుట తొమ్మిది గంటల నుండి పదిన్నర గంటల వరకు సభా సమయమంతా వృథా అయిపోయింది. ఇది చూసిన తరువాత సభ సరిగా నడవడం లేదన్న బాధతో గౌరవ ప్రతిపక్షనాయకుని దగ్గరకు నేను వెళ్లడం

జరిగింది. అక్కడ కొన్ని సంప్రదింపులు జరిపిన తరువాత వచ్చిన ఒక డిగ్నిఫైడ్ అండర్ స్టాండింగ్ ఏమంటే అటు అధికార పక్షం కాని, ఇటు ప్రతిపక్షం కాని........ మధ్యలో ఉన్న మేం ఏమీ చేయం కదా అధ్యక్షా? మా మెంబర్లు కూడా తక్కువగా ఉన్నాం. మా సంఖ్య చాలా తక్కువగా ఉంది. చంద్రబాబు నాయుడు గారు ఏమైనా కొంచెం మా వైపు చూస్తే ఒక మెంబర్ ఎక్కువవుతాడు. రెండు పక్షాల మధ్య వ్యక్తిగత దూషణలుండకూడదన్న అండర్‌స్టాండింగ్‌కు రావడం జరిగింది. ఇప్పుడు అలవాటైనది కాస్తా నెమ్మదిగా తగ్గుతుంది. ఇంకా మనకు మిగిలింది మూడు నాలుగు రోజులే కాబట్టి ఈ నాలుగు రోజులూ సభ సజావుగా జరగాలన్న సదుద్దేశంతో మేం వారితో మాట్లాడడం జరిగింది. దాని ప్రకారమే వారు టైమ్ కూడా 45 నిమిషాలే తీసుకున్నారు. అంతా బాగుంది. కాని మరి ఎందుకు వాకౌట్ చేశారో నాకయితే అర్థం కాలేదు. నేను మొట్టమొదటిసారి ఈ సభకు వచ్చాను కాబట్టి నాకు అంతా కొత్త. అంతా బాగుంది అనుకుంటున్న తరుణంలో ఎందుకు వాకౌట్ చేశారో? వెంటనే నాకు స్పాంటేనియస్ రియాక్షన్ ఏమనిపించిందంటే ఒకవేళ ఎవరైనా మాట్లాడితే వారి సభ్యుల్ని కంట్రోల్ చేయలేమనిపించిందేమోని నేను అనుకుంటున్నాను. మరి ఎందుకు వెళ్లారో నాకు అర్థం కాలేదు. రేపు వాళ్లు మళ్లీ సభకు వచ్చినపుడు సభా సంప్రదాయాలను పాటిస్తూ సభ సజావుగా నడవడానికి సహకరిస్తారని ఆశిస్తున్నాను.

పవర్ టారిఫ్ ఇన్‌క్రీజ్ విషయానికొస్తే అంతకు ముందు ఐదు సంవత్సరాలవండి, పది సంవత్సరాలవండి మరచిపోలేని కరెంటు ఇబ్బందులుండేవి. సిటీలలో నాలుగు గంటల పవర్‌కట్ ఉంటే పల్లెటూర్లలో పది గంటలు, పన్నెండు గంటలుండేది. అట్లాగే మా విశాఖపట్నంలో కూడా ఇండస్ట్రీస్‌కు పవర్‌సప్లై చేయలేక పవర్ హాలిడే ఇచ్చేవారు. ఇండస్ట్రీలకు వారంలో ఆదివారం సెలవు రోజు కాగా మిగిలిన ఆరు రోజుల్లోనూ మూడు రోజులు పవర్ హాలిడే ఇచ్చేవారు. అటువంటి దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు మనకు రాష్ట్ర విభజన అనేది ఒక గుదిబండగా మారిపోయి ఈ రాష్ట్రం అన్యాయమైపోయిందనడంలో ఏమాత్రం సందేహం లేదు. అటువంటి సమయంలో అటు కేంద్ర ప్రభుత్వం ఇటు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని చూసి ఆనందపడి 24X7 పవర్‌సప్లై కింద ఒక పైలట్ ప్రాజెక్టును మూడు రాష్ట్రాలలో చేపట్టాలని భావించి అందులో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా చేర్చి ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోదీ గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పట్ల తనకున్న ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 24X7 పవర్ సప్లై పథకానికి సహాయసహకారాలు అందించడంలో ఏ మాత్రం వెనుకంజవేయడం లేదు. ఎందుకంటే ఈ 24X7 పవర్‌సప్లై పథకం బైఫర్‌కేషన్ బిల్లులో లేనప్పటికీ కేంద్రం తనంతకుతానే ఈ రాష్ట్రానికి అందించిన ఘనతగా చెప్పవచ్చును. దానికి తోడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేపడుతున్న కార్యక్రమాలను చూసి కేంద్ర ప్రభుత్వం వారు చాలా ముగ్ధులై తప్పని సరిగా కేంద్రం నుంచి అందించవలసిన అన్ని సహాయసహకారాలను అందిస్తామని కూడా ఇటీవల చెప్పడం జరిగింది. అట్లాగే 6500

మెగావాట్ల పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలపడం, దానికి కావలసిన నిధుల్లో రూ.15 వేల కోట్ల వరకు మనకు వస్తాయని కూడా మేం భావిస్తున్నాము. గతంలో ఉన్న పవర్‌కట్ బాధలు మనకు తెలిసిన నేపథ్యంలో ప్రస్తుతం మనకు త్వరలో రాబోతున్న 24/7 పవర్‌సప్లై పథకాన్ని కూడా దృష్టిలో పెట్టుకొన్నప్పటికీ పవర్ టారిఫ్ పెంపును రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో చేస్తున్నది కాబట్టి మేం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నాము. అట్లాగే ఈ భారాన్ని అందరి మీదా వేయలేదు. దానిని ప్రజలందరూ క్రిస్టల్ క్లియర్‌గా గమనించాలని నేను కోరుతున్నాను. 14.69 లక్షల మంది వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. 200 లోపు యూనిట్ల విద్యుత్‌ను వినియోగించుకునే 118 లక్షల గృహ వినియోగదారులపై ఏ మాత్రం భారం పడడం లేదు. ఓవరాల్‌గా చూస్తే ఈ పెంపు వలన 86 శాతం వినియోగదారులపై ఏలాంటి భారం పడడం లేదు. పెంపు భారం పడేది కేవలం 14 శాతం వినియోగదారులకు మాత్రమే. మనకున్న లెక్కల ప్రకారం చూసినట్లయితే మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఒక కోటి 55 లక్షల మంది యూజర్స్ ఉన్నారు.

...

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1.55కోట్ల విద్యుత్ వినియోగదారులున్నారు. అందులో 1.33కోట్ల వినియోగదారులకు పెంచిన భారం పడడంలేదు. తరవాత 22లక్షల వినియోగదారులలో 9.5లక్షల వినియోగదారులకు విద్యుత్ ఛార్జీల పెంపు భారం వేయడంలేదు. కేవలం 12.30 లక్షల వినియోగదారుల మాత్రమే 5శాతం పెరుగుదల భారం పడింది. ఇందులో మనం హర్షించాల్సిన విషయమేమంటే దేవాలయాలకు, చర్చిలకు ఇతర ప్రార్థనా మందిరాలకు ఏవిధమైన పెంపుదల లేదు కాబట్టి మనం హర్షించాలి. ఇంకా మున్సిపాలిటీలలో 2016 మార్చి లోపు సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడీ దీపాలను మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. 14శాతం వినియోగదారులకు మాత్రమే ఛార్జీల పెంపుదల ఉంది కాబట్టి పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారికి మాత్రం కొంచెం దిగులు ఉన్న మాట వాస్తవం. వారు విద్యుత్ ఛార్జీల పెంపుదల గురించి ఏమైనా వినతిపత్రం ఇచ్చినచో వారి విన్నపం సరైనదైనచో ముఖ్యమంత్రి గారు పరిశీలించాలని కోరుతున్నాను. గుంటూరులో 18 లక్షల వీధిదీపాలు, అనంతపురంలో 4.5 లక్షల వీధి దీపాలు మార్చి ఎల్ఈడీ దీపాలు ఏర్పాటుచేస్తే విశాఖపట్నంలో కేవలం 80వేలు మాత్రమే మార్చారు. విశాఖపట్నం విషయంలో ఎపుడూ చిన్నచూపే ఉంది. నేను హాస్యానికి అనడం లేదు, వాస్తవం. అధ్యక్షా, ఈ విషయాన్ని పరిశీలించమని ముఖ్యమంత్రిగారికి చెప్పండి. విశాఖపట్నంలో రాష్ట్ర రాజధాని ఏర్పాటుకావలసి ఉంది.

అదేవిధంగా ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. రాష్ట్ర రాజధాని ప్లాన్‌లు తయారైన తరవాత శాసనసభ్యులతో కూడిన కమిటీకి ఆ ప్లాన్‌లు చూపించే అవకాశం కల్పించాలని మిమ్ములను, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకు ముందు కూడా ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. మూడు శాతం స్థలం ప్రజాప్రతినిధులకు కేటాయించమని చెప్పాను. వారికి

ఆ విషయం గుర్తుందో లేదో నాకు తెలియదు. చాలా మంది శాసనసభ్యులు ఈ విషయంలో ఆతృతగా ఉన్నారు. ప్రణాళికలు తయారైనపుడు శాసనసభ్యులందరికీ స్థలం కేటాయించేటట్లు చూడాల్సిన బాధ్యత మీదే. అధికారపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు గానీ మీరు మాట్లాడడంలేదు. ప్రజాప్రతినిధులకు న్యాయబద్ధంగా రావాల్సిన విధంగా చూడాల్సిన అవసరముంది. త్వరలో రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఉంది కాబట్టి తరవాత ప్లాన్ మార్చడానికి ఇబ్బంది కావున ఈ అంశంలో కొంచెం ఇబ్బంది అవుతుంది కాబట్టి ముఖ్యమంత్రిగారికి సవినయంగా తెలియజేస్తున్నాను. 24X7 విద్యుత్‌ను రాష్ట్రంలో అందిస్తున్నారు కాబట్టి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తారు. హైదరాబాద్‌లో నేను టూరిజం హోటల్‌లో ఉంటున్నాను కాబట్టి ఇక్కడ విద్యుత్ కోతలు ఎలా ఉన్నాయో తెలిసింది. మొన్న నేను లిఫ్ట్‌లో ఉండగా విద్యుత్ పోవడంతో చాలా ఇబ్బంది పడ్డాను. మూడు అంతస్తులు ఎక్కాలంటే నా శరీరానికి చాలా కష్టం. 15 నిమిషాలు లిఫ్ట్ ఓపెన్ కాలేదు. అటువంటిది మన రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి కొద్ది మొత్తం విద్యుత్ ఛార్జీ పెంచిన విషయంలో సభనుంచి వాకౌటు చేయాల్సిన అవసరం లేదు.

We are supporting this Bill as far as the increase of power tariff is concerned. But however, if there are any representations and if the representations are genuine in nature as far as the industrialists are concerned, I request the Hon'ble Chief Minister Sir, to kindly examine them and if there is a genuine thing, kindly respond to that because I have not gone through whatever is there in the internet. I would try my best to get the tariff increase in the internet, but unfortunately, I could not trace it out. Because I have also received the number of telephone calls from various industrialists saying that only 14% of the State people are to take this burden, and in view of that I request the Hon'ble Chief Minister to kindly look into that, in case, such situation arises. Thank you very much Sir for giving me this opportunity.

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, ఇంతవరకు జరిగిన చర్చ సారాంశాన్ని ఒక పాయింట్‌లో చెప్పాలని ఆశపడుతున్నాను. ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగారికి కనీసం వారి వయసును గానీ, వారి పరిపాలనానుభవాన్ని గానీ, వారి సుదీర్ఘమైన రాజకీయ జీవితాన్ని చూసి గానీ విలువ ఇవ్వకుండా రాజీనామా గురించి మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. ఆ మాట మమ్మల్ని అందరినీ చాలా బాధకు గురి చేసింది. ఆ విధంగా మాట్లాడే నైతిక హక్కు గానీ, అర్హత గానీ, వారి పేరు గురించి కనీసం ఉచ్చరించడానికి కూడా అర్హతలేని ఒక నాయకుడు ఆ మాట మాట్లాడడం చాలా బాధాకరం, దారుణం. ఇవాళ రాష్ట్రం ఆర్థికంగా అన్ని రంగాలలో అనగా వ్యవసాయంలో గానీ, పరిశ్రమల రంగంలో గానీ, సర్వీసు సెక్టార్‌లో గానీ ముందుకు

వెళుతుంది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యుత్ రంగానికి సమాంతరంగా ఇదే జగన్మోహన్‌రెడ్డిగారు రూ.60వేల కోట్లు పెట్టుబడితో 10,000మె.వా. సామర్థ్యం గలిగిన సొంత విద్యుదుత్పత్తి కేంద్రాలు పెట్టుకోవడం గురించి ఈ సందర్భంలో మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇది చాలా తీవ్రమైన విషయం. సండూర్ పవర్ గానీ, సరస్వతీ పవర్ గానీ, పినాకిల్ గ్రీన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌ఆర్ఎస్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విజయ గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్, ఎక్సెస్ హైడ్రో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఆర్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ లాంటి సంస్థలన్నీ రవీంద్రనాథ్‌రెడ్డి గాని, షర్మిల గానీ, అనిల్ గానీ జగన్ గారి బినామీలుగా పెద్దఎత్తున ఏర్పాటుచేసిన పవర్ ప్రాజెక్టుల వలన రాష్ట్రంలోని మొత్తం విద్యుత్ రంగం కుప్పకూల్చి, నాశనం చేసి, దోపిడీ చేసి రాష్ట్రాభివృద్ధిని 20సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారు. సిక్కిం రాష్ట్రంలో తీస్తా నదిపై పవర్ ప్రాజెక్ట్‌కు బిడ్డింగ్‌కు పిలిచినపుడు వీరి పవర్ ప్రాజెక్ట్ అయిన ఎథెనా ఎనర్జీ పవర్ ప్రాజెక్ట్ ఎపిజెన్‌కోను ఏ విధంగా మోసం చేసినదో ఆ విషయాన్ని కూడా ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముంది. తీస్తా నదిపై పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎథెనా పవర్ ప్రాజెక్ట్ 26 శాతం వాటా ఇచ్చింది. ఎందుకంటే ఆపరేషన్, నిర్వహణను, 26శాతం వాటాను జెన్‌కోకు అప్పగించి ప్రీ బిడ్‌లో అర్హత పొందగానే జెన్‌కోను ప్రాజెక్ట్ నుంచి తప్పించి జెన్‌కోకు వేల కోట్ల రూపాయల నష్టానికి గురిచేసి దారుణంగా దెబ్బతీశారు. అందువల్ల ఆరోజు రాజశేఖరరెడ్డిగారు పద్నాలుగు రూపాయలకు విద్యుత్ కొనవలసి వచ్చింది. అపుడు యాభై పైసలకే దొరికే విద్యుత్‌ను పద్నాలుగు రూపాయలకు కొనిపించారు. యాభై పైసలు ఎక్కడ, పద్నాలుగు రూపాయలు ఎక్కడ? ఆ విధంగా వారు విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి నాశనం చేసినందువలన రాష్ట్ర ఆర్థికాభివృద్ధి దెబ్బతిని మొత్తంగా రాష్ట్ర ప్రగతిని, అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకున్నారని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. కెవిపి కుమారుడు గానీ, అనిల్ గానీ వీరు పెట్టుబడులు పెట్టిన బిజెఆర్ కంపెనీకి విటిపిఎస్, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లలో మరమ్మతు పనుల్నీ కాంట్రాక్టుకు తీసుకొని జెన్‌కోకు రూ.5000కోట్ల నష్టాన్ని కలిగించారు. మరోవైపు కమీషన్ల కోసం ఎంత దారుణంగా ప్రవర్తించారంటే అసలు చెప్పడానికి కూడా వీలులేని విధంగా యూనిట్‌ను రూ.14లకు కొని నష్టం కలిగించారు.

…

వ్యవసాయంలో సబ్సిడీకి సంబంధించినంత వరకు టి.డి.పి ప్రభుత్వం ఉన్నప్పుడు 7 శాతం సబ్సిడి ఇస్తే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 4 శాతం మాత్రమే ఇచ్చింది. గ్రిడ్ యొక్క capacityని పెంచడానికి ప్రయత్నం చేయకుండా ఆ విధంగా విద్యుచ్ఛక్తి రంగాన్ని దెబ్బతీశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుచ్ఛక్తి రంగంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంస్కరణలను తీసుకువస్తూ, అడ్మినిస్ట్రేటివ్‌పరంగా గానీ, researchపరంగా గానీ, transmission loss తగ్గించటంలో గానీ, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ పెంచడంలో గానీ, తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి coal allotment విషయంలో గానీ,coal linkages లోగానీ, అన్నింట్లో కూడా అనూహ్యమైన సంస్కరణలు తీసుకువచ్చి విద్యుచ్ఛక్తి రంగాన్ని గాడిలో పెట్టి, ఇవాళ ఇంత పెద్ద ఎత్తున వారు విద్యుచ్ఛక్తి రంగాన్ని అభివృద్ధి చేస్తుంటే, వాళ్లు మాట్లాడిన మాటలు చాలా

బాధకరంగా ఉన్నాయి. ప్రజలకి ఈ విషయాలన్ని తెలియచేసి, వారికి జ్ఞానోదయం కలుగచేసి, ప్రతిపక్షం పార్టీని ప్రజలు తిరస్కరించే విధంగా, ప్రజలు వాళ్లని ప్రశ్నించే విధంగా, మీ ద్వారా ప్రజలకు తెలియజెయ్యాలని ఈ సమయాన్ని తీసుకున్నాను. ధన్యవాదములు అధ్యక్షా.

(శ్రీ కామినేని శ్రీనివాస్‌గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాస్‌గారూ.

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః అధ్యక్షా, ప్రజలు మనల్ని గెలిపించి, చట్ట సభలలోకి వెళ్లి మీరు మాకు న్యాయం చేయమని పంపిస్తే, ఈ రకమైన వీళ్ళ(వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశిస్తూ) ప్రవర్తనను మనం ఏ రకంగా మార్చాలని అందరం కూర్చొని ఆలోచించాలి. ఎందుకంటే, మేము చట్ట సభలలో పనికిరాము. ఇవాళ at least T.V. ద్వారా బయట చూస్తాము. వాళ్లకి కూడా తెలిసి వస్తుందని చెబుతున్నాను. సభలో మాట్లాడమని మనల్ని పంపిస్తే, వీళ్ళు మాత్రం ఎలా ప్రవర్తిస్తున్నారో చూడండి. న్యూట్రల్‌గా, పద్ధతిగా ఆలోచించాలి. కానీ, వాళ్ళ ప్రవర్తన ఏంటి? ప్రతీ విషయాన్నీ రాజకీయం చేయడం. ఇవాళ వీళ్ళ ప్రవర్తన మీకు అర్థం కావటం లేదా? ప్రజల దృష్టిలో రాజకీయ నాయకులంటే individual గా చంద్రబాబు నాయుడు గారు, నరేంద్ర మోది గారు. ఈరోజు రాజకీయ వ్యవస్థను చాలా తక్కువగా చూస్తారు. ఈ ప్రవర్తనలోనే ఇంకా దిగజారిపోతుంది. ప్రక్క అసెంబ్లీలో జరిగిన దాని కంటే ఎక్కువగా చేయాలని చూపించడం కోసం చేసినట్టు ఉంది. స్పీకర్ వ్యవస్థకి, స్పీకర్ గారి ఛైర్‌కి ఒక విలువ ఉంది. వాళ్లు మాట్లాడిన భాష, వాళ్లు ప్రవర్తించే తీరుని గమనించారు. మీ మీద వ్యతిరేకత ఉంటే ఉండవచ్చు. కానీ, దానికి కూడా ఒక limit ఉండాలి. ఈ ప్రవర్తన వల్ల ప్రజలు ఏమనుకుంటారో కూడా ఆలోచించడం లేదు.

వారం రోజుల క్రితం ఎక్కువ కోపంగా మాట్లాడి, ఇంటికి వెళ్లగానే మా శ్రీమతి గారు ఏమిటండి మీ ప్రవర్తన అని అడిగింది. నిజంగా నేనూ ఆలోచించాను. నాకు వయస్సు 67 ఏళ్ళున్నప్పటికీ, బీపీ లేదు. ఆరోజు అలా మాట్లాడినందుకు నా గుండె కొట్టుకుంటుంది. నేను అందరితో నవ్వుతూనే మాట్లాడతాను. నాకు కోపం ఉండదు. అలాంటి నన్ను కూడా పూర్తిగా పాడు చేసేశాడు. (సభలో నవ్వులు వినిపించాయి) వెనకాల ఉన్న వాళ్ళనే కాదు, బయట దూరంగా ఉన్న వాళ్లని కూడా పాడుచేయడం కరెక్టు కాదు. తాను తప్పులు చేస్తూ, ఒక రాజకీయ పార్టీగా ఉండి సొంత పేపర్ నడుపుకుంటూ, ఇన్నేళ్ళలో ఆ పేపరు ఎప్పుడైనా ఆయనకు వ్యతిరేకంగా ఒక మాట అయినా ప్రచురించగలదా? అలాగే ఆ చానల్‌లోనైనా ఆయనకు వ్యతిరేకంగా చెప్పగలదా? ఆ Channel ను Enforcement Director (ED) మూసేస్తుందేమోనని, వేరే చానల్‌లో, వేరే పేపరులో పెట్టుబడులు పెట్టారు. ఇవాళ, ఈ రాష్ట్రంలో ఎప్పటినుంచో విలువలతో ఉన్న 'ఈనాడు' పేపర్ గురించి మాట్లాడితే గెజిట్... నీ పేపరు గురించి

మాట్లాడేవాళ్లు లేరనా? ఈనాడు గురించి ప్రతిసారి 'మీ గెజిట్..., మీ గెజిట్...! ఇవాళ 'ఈనాడు' పత్రిక అంటే ఒక విలువ ఉంది. వాళ్ల నాన్నగారు పాదయాత్ర చేసినప్పుడు చాలా బాగా చెప్పారు. ఈనాడు ఎప్పుడూ వార్తను వార్తగానే చెబుతుంది. అలాంటిది ఆయన మాట్లాడే విధానం, మనందరం ఈ సభలో ఉండి, విలువలు కాపాడాల్సిన మీరు ఏ రకంగా చేస్తున్నారో కానీ ఈ విలువలను కాపాడాలి. ఇవాళ ఈ కరెంటుని పెంచడం అంటే దీని మీద మూడు సెషన్స్.... ప్రతి పది రోజులకీ ఒకసారి క్యాబినెట్‌లో... పవర్ అంశం మీద ఏరోజు పొజిషన్‌ను ఆరోజు చెప్పవలసిందే, regular గా వచ్చి చెప్పవలసిందే. అంతా చేయబట్టి, ఈరోజు రాష్ట్రంలో ఉన్న శ్రీ వెంకయ్యనాయుడి గారితో కలిసి పీయూష్ గోయల్ గారిని కలిసినప్పుడు, వారు మన ముఖ్యమంత్రిగారిని పొగిడాడు. అలాంటి వ్యక్తిని నేను చూడలేదు. అందుకనే మనకు అంత preference ఇస్తున్నారు.(చప్పట్లు చరిచారు). దీనిని పాడు చేయడం కోసం, ఈ రాష్ట్రం అంటే వీళ్లకు ప్రేమ ఉందో లేకపోతే అధికారంలోకి వస్తాం. మొత్తం నాశనం చేయాలనే ఉందో నాకు అర్థం కావడం లేదు. దయచేసి జరిగే మంచిని మంచిగా చూడమని కోరుతున్నాను. పెంచిన విద్యుత్ చార్జీలను మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారూ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, విచిత్రమైన పరిస్థితి. దాని గురించి విష్ణుకుమార్ రాజుగారు చెప్పాలి. (సభలో నవ్వులు) నిన్న కూడా నా దగ్గరకి వచ్చారు. వచ్చిన తర్వాత నేను అన్నాను ఎప్పుడూ కూడా opposition ఉండాలనే కోరుకుంటున్నాను. opposition లో ఉండిన వాళ్లు కూడా సమస్యలను అధ్యయనం చేసుకొని, సబ్జెక్టు అర్థం చేసుకొని వచ్చి, ఏదైనా విమర్శ రూపేణా రాజకీయ లబ్దికోసం విమర్శించినప్పటికీ, అందులో ఏదైనా మంచి ఉంటే అవి కూడా అమలు చేయాలనే నా ఆలోచన. గతంలో నేను opposition లో ఉన్నప్పుడు సభ రాత్రి 11గంటలు,12 గంటలు, ఒంటి గంట, రెండు గంటల వరకు కూడా జరిపించాము. కారణం ఏమిటంటే ప్రజల విశ్వాసాన్ని పెంచుకోవాలి. రెండవది చర్చల ద్వారా మనకు మంచి పాయింట్స్ వస్తే, అవి కూడా ప్రజలకు ఉపయోగపడితే, చాలా బాగుంటుందనే ఉద్దేశంతో మనం చేశాము. ఇక్కడ ఈరోజు విచిత్రమైన పరిస్థితి మీరు చూశారు. first time MLA లను చూశారు. ఎవరికి కూడా సబ్జెక్టు అర్థం చేసుకోవాలన్న ఆలోచన లేదు, నేర్చుకోవాలని అంతకంటే లేదు. ఇప్పుడు మీరు (శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు) తీసుకువచ్చామని అన్నారు. మీరు మధ్యలో కొంచెం irritate అయ్యి interfere అయితే నేను చాలా ఆలోచిస్తున్నాను. ఎందుకు రాజుగారు ఇంత interfere అయ్యి irritate అవుతున్నాడని. మళ్లీ ఇప్పుడు మీకు అర్థమైంది. ఆయన ఎందుకు వచ్చాడో, ఎందుకు చెప్పాడో, ఎందుకు పోయాడో మీకే అర్థం కాలేదు. అదే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకానికి ఉంది, ఇక్కడ ఉండే వాళ్లందరికీ ఉంది. అది ఆయన యదార్థమైనటువంటి వైఖరి. ఒకొక్కసారి బాధ, ఆవేదన కూడా ఉంటుంది. ఎందుకంటే అందరికంటే సీనియర్ మెంబర్‌గా ఉండి, ఇక్కడ ఓపికగా మీరు చేప్పే

విమర్శ, సద్విమర్శగా తీసుకొని ఉంటే ఎప్పటికప్పుడు ఓపికగా ఉంటే, అక్కడ ఉండే బెంచ్‌లలో ఉండే వ్యక్తులు ప్రవర్తించే తీరు, వాళ్ల బాడి లాంగ్వేజ్ ఇక్కడకి వచ్చి వాళ్లు ప్రవర్తించే తీరు చూసినప్పుడు బాధ కలుగుతుంది, humiliation ఉంటుంది. కానీ, ప్రజల కోసం ఇవన్నీ చేయాలి. కాబట్టి సమన్వయంతో తప్ప వేరే మార్గం లేదు. ఈ రోజు మీరు కూడా చాలా మంది అసెంబ్లీలో ఉన్నారు. నేను ఇప్పటికి 7వ సారి అసెంబ్లీకి వచ్చాను. అదేమాదిరి చాలా మంది సీనియర్ మెంబర్స్ ఉన్నారు. సభా సంప్రదాయం ఏంటి? సభలో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, దాని గురించి ఉదయం నుంచి పోరాడారు. మా సభ్యులు చాలా మంది condemn చేశారు. దగ్గర దగ్గర రెండున్నర గంటలు, మూడు గంటలు 9గంటల నుంచి 11.15గంటలు వరకు రెండు సార్లు వాయిదా వేయించారు. ప్రతిపక్షం పార్టీ నుంచి ఇద్దరు సభ్యులు మాట్లాడాలని మీరే చెప్పారు, వారికి సమయం కూడా కేటాయించారు. ఈ ప్రక్క సభ్యులు మాట్లాడారు. సభ్యులు మాట్లాడిన తరువాత, సమాధానం విని ఇంకా వారికి ఏమైనా disagreement ఉంటే, వాళ్లు walkout చేసే స్వేచ్ఛ వారికి ఉంది. లేకపోతే మళ్లీ అడిగి సమాధానాన్ని రాబట్టే అవకాశం కూడా ఉంది. అలాంటిది లేకుండా మేము మాట్లాడాం కాబట్టి నేను వెళ్లిపోతాను అని మన మీద విమర్శ చేసి వెళ్లిపోవడం అనేది ఎంతవరకు సబబో, రాష్ట్రంలో ఉండే ప్రజానీకం ఆలోచించుకోవాలి. ఈరోజు ఇక్కడ ప్రతిపక్షం ఉన్నా, లేకపోయినా మనం ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం పనిచేసేది, ఇక్కడ ఉండే బీజేపి, తెలుగుదేశం ఇద్దరం కలిసి పనిచేసేది కేవలం ప్రజల కోసం పనిచేస్తున్నాం తప్ప opposition గురించి కాదు.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు.)

opposition కూడా ఒక ప్రతిపక్షంగా ఉండి, ప్రధాన ప్రతిపక్షంగా వాళ్ల పాత్ర పోషించినప్పుడు మనం ఈ హౌస్ ద్వారా ఒక జవాబుదారీ administration ఇవ్వాలనే ఆలోచన. మొన్న కూడా మా సెక్రటరీస్‌తో చాలా స్పష్టంగా చెప్పాను. మీరు అసెంబ్లీ అంటే ఆషామాషీగా తీసుకొవద్దండి. ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ అనేది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా ఎప్పుటికప్పుడు prepareగా ఉండాలనీ, ఆ విషయంలో ఎప్పుడూ సీరియస్‌గా ఉండమని మొన్న నేను వారితో సమావేశమైనప్పుడు చెప్పడం జరిగింది. ఏది ఏమైనా మనం సమాధానం ప్రజలకు చెప్పాల్సింది ఉంది. ఈ రోజు కొంతమంది ఒకటి, రెండు క్వశ్చన్ కూడా raise చేశారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, పవర్ విషయంలోనే కాదు, అన్ని విషయాలలో హేతుబద్ధత లేదు. కానీ, ఈ రోజు దీనిని సరిచేయవలసింది, మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, అన్ని రాష్ట్రాలతో సమానంగా పైకి వచ్చేవరకు level playing field create చేసి చేయూతనివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని మనం request చేస్తున్నాం. ఆ సందర్భంగా మీరు ఒకసారి చూస్తే పవర్ సెక్టార్‌లోని ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికగా 58, 42శాతం ఉంది. పెన్షన్స్‌లో జనాభాను ఒక ప్రాతిపదికగా తీసుకున్నారు.

...

ఇంకోప్రక్క ఆదాయం, ఇక్కడ తెలంగాణలో ఎక్కువ వచ్చినా అక్కడ తక్కువ వచ్చినా దానికి రాబోయే రోజుల్లో ఏమి చేయాలో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అదేమాదిరిగా మిగిలిన అన్ని వ్యవస్థల గురించి కూడా చట్టంలో చాలా వరకు పొందుపరచారు. పవర్ విషయంలో ఈ చట్టంలో పొందుపరచిన అంశాలను చూసినట్లయితే, కన్జంప్షన్ బేసిస్ మీద అని పెట్టారు. అంటే తెలంగాణలో 54 శాతం కన్జంప్షన్ ఉంది, ఆంధ్రప్రదేశ్‌లో 46 శాతం కన్జంప్షన్ ఉందని, అది కూడా పాత రికార్డులను తీసుకొని ఈ రేషియోలో ఉండే పవర్‌ని షేర్ చేసుకోవాలని పెట్టారు. వాస్తవంగా ఆలోచిస్తే అది డిఫరెంట్‌గా ఉంది. ఈ సంవత్సరం మీరు చూస్తే పోస్ట్ బైఫర్‌కేషన్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 50.5 శాతం కరెంటును వాడారు. 49.5 శాతం కరెంటును తెలంగాణాలో వాడారు. అంటే 46 శాతమని పెట్టినా మనం 50.5 శాతం వాడుకునే పరిస్థితి వచ్చింది. దీనికి ఒక కారణం ఉంది. కృష్ణ పట్నం, హిందూజా మాకు కూడా కావాలని తెలంగాణ వాళ్లు అడగటం, అదే మాదిరిగా హైడల్ పవర్ ఏదైతే ఉందో, హైడల్‌లో కూడా 54:46 రేషియోలో రావడం, అదే మాదిరిగా థర్మల్ కూడా అదే రేషియోలో వచ్చే పరిస్థితి ఉంది. దీని పైన డిస్కషన్ కూడా జరిగింది. అయితే నేను ఆరోజున ఒక మాట చెప్పాను. రెగ్యులేటరీ కమీషన్ ఏదైతే ఉందో, అది యాక్సెప్ట్ చేస్తే దాని ప్రకారం నేను ఒప్పుకుంటున్నాను. ఒక వేళ ఇంకా కృష్ణపట్నం, హిందూజా నుండి కూడా ఇవ్వాల్సి వస్తే దాని గురించి కూడా చర్చ చేద్దాం. అమికబుల్‌గా చట్టంలో ఏదైతే ఉందో, దాని స్ఫూర్తితో ముందుకు పోదామని చాలా స్పష్టంగా చెప్పాను. నిన్నా మొన్నా తెలంగాణ ముఖ్యమంత్రి గారు చెప్పింది చూసినట్లయితే, మాకు కృష్ణపట్నం కరెంట్ అవసరం లేదు, ఆంధ్రప్రదేశ్ కరెంట్ అవసరం లేదని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అంటే ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది, చట్టంలో ఏదైతే పెట్టారో దానిని అమలు చేయడానికి. ఎందుకంటే అనేక సందర్భాల్లో నేను చెప్పాను. గొడవులు పడితే, విద్వేషాలను రెచ్చగొట్టుకుంటే జరిగేదేముండదు. సంయమనంతో రెండు రాష్ట్రాలూ సామరస్యంగా పరిష్కారం చేసుకుంటే మనం అభివృద్ధి పైన శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుంది. దీనికి నేను సిద్ధంగా ఉన్నానని పదేపదే చెప్పినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా నేను రిక్వెస్ట్ చేశాను. ఇలాంటి సందర్భంలో మీరు చొరవ తీసుకోండి, బీజేపీ నాయకులు ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత మొన్ననే కేంద్రం నుండి ఒక అధికారిని పంపించారు. వారు కూడా డిస్కస్ చేసినా, ఇక్కడ సరైన స్పందన లేదని పేపర్లో చూశాము. ఇవన్నీ జరుగుతున్నాయి. అక్కడికి కూడా ఇద్దరు చీఫ్ సెక్రటరీలను పిలిపించి మాట్లాడారు. నేను మళ్లీ మళ్లీ ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చట్టంలో పెట్టిన ప్రతీ ఒక్క దానికి, ఏదైతే ఆరోజు చట్టంలో పొందుపరచారో, రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు రావడానికి వీల్లేదు. విభజన జరిగింది ఇది వాస్తవం. విభజన తర్వాత కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. నేను మొదటి నుంచీ అడిగేదేమంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరైన న్యాయం జరగలేదు, హేతుబద్ధత లేదు. ఆదాయం లేదు కాబట్టి కేంద్రమే ముందుకొచ్చి లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ వచ్చే వరకు చేయూతనివ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడు కూడా ఆ స్టాండ్‌పైనే

ఉన్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సమస్యలన్నీ సామరస్యంగా పరిష్కరించడానికి తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరొక్కసారి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల ఇవన్నీ వస్తున్నాయి కాబట్టి ఏ విధంగా ఉంటుందో తెలియదు కాబట్టి మనం ముందుగా రూ.6 చొప్పున కరెంటును కొన్నాము. అది కొన్న తర్వాత కేంద్రం పైన కొంత ప్రెజర్ పెట్టి ఎక్కువగా బొగ్గును తెచ్చుకున్నాం. ఇంకో ప్రక్క ఇంపోర్ట్ కోల్‌ను కూడా తెచ్చుకున్నాం. మన పిఎల్ఎఫ్ పెంచుకున్నాం, సమస్యను కొంత వరకు పరిష్కారం చేసుకున్నాం. అదే మాదిరిగా జూన్ నుంచి మళ్లీ కరెంటును కొనడం కోసం రిజర్వ్ చేసుకున్నాం. ఏదైతే జూన్ నుంచి రిజర్వ్ చేసుకున్నది మే వరకు ఒక ఆప్షన్ ఉంది. మీకు కూడా అదే పరిస్థితి ఉంటే మనకు ఏదైనా గానీ ఇబ్బందులు ఉంటే, ఆరోజు కరెంటును మనం కొనే పరిస్థితి ఉంటుంది. లేకపోతే మే చివర్న క్యాన్సిల్ చేసుకునే పరిస్థితి ఉంటుంది. నేను మా డిపార్ట్‌మెంటుకు ఎప్పుడో చెప్పాను. అది మనం క్యాన్సిల్ చేసుకుందాం, మనకు అవసరం లేదు, మనకు ఉండే కరెంటే సరిపోతుందని చాలా స్పష్టంగా ఆదేశాలను ఇచ్చాను. దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పరంగా నేను ఒక్కటే చెబుతున్నాను, ఎక్కడ కాంపిటీషన్ ఉంటే, ఎక్కడ తక్కువ ధరకు వస్తే అక్కడికి వెళతాం తప్ప, ఒక్క పైసా కూడా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే సమస్యే లేదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విషయాన్ని వీళ్లు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. నేను ఈ విధంగా ప్రతి ఒక్కటీ చాలా స్పష్టంగా ముందుకు పోయినప్పుడు, వీళ్లు ఈ విషయాలను మాట్లాడకుండా, ఆ విధంగా మాట్లాడటం బాధాకరం. ఈరోజు ఇంకో ప్రక్కన చూస్తే రూ.10 లకు కొనబోతున్నారని ఒక రూమర్‌ని క్రియేట్ చేశారు. అంటే ఏదో ఒక రూమర్‌ని వేస్తే ప్రజలు నమ్ముతారనే అభిప్రాయంతో పోవడం. 2008వ సంవత్సరంలో ఒక యూనిట్‌కు రూ.13 పెట్టి కొన్నారు. ఒక యూనిట్‌ను పదమూడు, పద్నాలుగు రూపాయలు పెట్టి కొని, రూ.5 వేల కోట్లను అదనంగా ఖర్చు పెట్టారంటే ఏ ఉద్దేశంతో ఖర్చు పెట్టారో మీరు ఆలోచించుకోవాలి. మీరు చేసిన తప్పుడు పనులను నేను చేయను. అది నా జీవితంలో ఎప్పుడూ జరగదు. ఈ సంస్కరణలను ఎందుకు తీసుకొచ్చామంటే, సమర్థతను పెంచాలనుకున్నాం, ప్రస్తుతం ఉన్న కాంపిటేటివ్ వరల్డ్‌లో ఏ విధంగా ముందుకు పోవాలనే ముందు చూపుతో ముందుకు పోతున్నాం తప్ప ఎక్కడా అటువంటి కార్యక్రమాలు జరిగే సమస్యే లేదని మీకు తెలియజేసుకొంటున్నాను.

అదే మాదిరిగా ఈరోజు మీరు చూస్తే 2008-09లో ఆరోజు మా తండ్రి గారు ఏమీ పెంచలేదని మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. ఆరోజు మీరు చూస్తే ఎఫ్ఎస్ఏ దాదాపు రూ.1639 కోట్లు వేశారు. ఇంకో ప్రక్కన చూస్తే రూ.4902 కోట్లను అప్పు కూడా చేసి మొత్తం కలిపి రూ.6,541 కోట్ల నష్టం తీసుకొచ్చే పరిస్థితికి వచ్చారు. ఈ విధంగా ఎప్పటికప్పుడు కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వీటన్నింటినీ భరించాలి కాబట్టి ఎఫ్ఎస్ఏ రూపేణా పెద్దయెత్తున విధించే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు వారు

మాట్లాడుతూ, 200 యూనిట్లను వాడే వారు ఎవరున్నారని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది డొమెస్టిక్ కన్స్యూమర్స్ గానీ మిగిలిన వాళ్లు గానీ ఉంటే, అందులో ఒక లక్షా పద్దెనిమిది వేల మంది 200 యూనిట్లు కంటే తక్కువ వాడే వాళ్లు ఉన్నారు. 50 యూనిట్ల లోపు వాడేవారు 63 లక్షల 30 వేల మంది ఉన్నారు. 50 యూనిట్ల నుండి 100 యూనిట్లను వాడే వారు 35 లక్షల 86 వేల మంది ఉన్నారు. 100 యూనిట్ల నుండి 200 యూనిట్లు వాడే వారు 18 లక్షల 80 వేల మంది ఉన్నారు. 200 యూనిట్లు లోపల విద్యుత్‌ను ఉపయోగించే వారు దాదాపు 6 లక్షల 60 వేల మంది ఉన్నారు.

మరోప్రక్కన చూస్తే కరెంట్ అంతా ఉచితంగా వస్తుంది, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని మాట్లాడుతున్నారు. అంటే ఏదోవిధంగా వక్రీకరించి మాట్లాడాలని తప్ప వాస్తవాలను తెలుసుకోవాలనే ధ్యాస ప్రతిపక్షానికి ఉందోలేదో నాకర్థం కావడంలేదు. ఎన్‌టిపీసీ ద్వారా నిన్న కేంద్ర ప్రభుత్వం 304 మెగావాట్లను అనౌన్స్ చేశారు. ఇది కూడా రూ.5.50 పైసల నుండి రూ.6 లు పడుతుంది. ఆ విషయాలను తెలుసుకొని మాట్లాడితే కొంత సబబుగా ఉంటుంది. ఈ విషయం కూడా మీరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంకోప్రక్క 200 యూనిట్లు అంటే చాలా సింపుల్‌గా ఇది ఎక్కడ సరిపోతుంది, అందరూ 200 యూనిట్ల కంటే ఎక్కువ వాడతారని మాట్లాడుతున్నారు. 200 యూనిట్లు తక్కువతో 3 ట్యూబ్‌లైట్లు, రెండు ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక ఫ్రిజ్, ఒక మిక్సీ, ఒక గ్రైండర్ ఇవన్నీ వాడుకునే పరిస్థితి ఉంది. ఇన్ని వాడుకునే వాళ్లకు ఒక్క పైసా కూడా పడకుండా ఈరోజున ఈ టారిఫ్ నుంచి, ఛార్జీల పెంపు నుంచి పూర్తిగా మినహాయింపును ఇచ్చామంటే, ఇది పేదవారి కోసం కాదా అధ్యక్షా? మొత్తం చూస్తే 14 శాతం ప్రజలకు మాత్రమే కరెంట్ ఛార్జీ పెరిగింది. వారికి కూడా పెంచాలనే ఉద్దేశం నాకు లేదు. కానీ ఈరోజు మనం గుర్తు పెట్టుకోవాల్సింది, విధిలేని పరిస్థితుల్లో రూ.940 కోట్లను పెంచాము. అది కూడా పెంచకుండా ఉంటే చాలా సంతోషం. మనకు ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయి. అదేమాదిరిగా అభివృద్ధి జరగాలి, వెల్ఫేర్ జరగాలి, వాటన్నింటినీ బ్యాలెన్స్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే వీటిని పెంచామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకోప్రక్క జూన్ 2015 నుంచి 02.05.2016 వరకు కాంపిటేటివ్ బిడ్డింగ్ గైడ్‌లైన్స్ ప్రకారం నార్త్ ఇండియా నుంచి కొంత పవర్ వస్తుంది. దానిని కూడా ఒక 2400 మెగావాట్లు తక్కువ రేటుకు వస్తుందనుకుంటే, నాలుగు రూపాయల కంటే తక్కువ అనుకున్నప్పుడు, ఆ బిడ్డింగ్‌లో కూడా పార్టిసిపేట్ చేయమన్నాం. అది వస్తే నా ఉద్దేశం ఒక్కటే, ఎక్కడ నుంచి వచ్చినా తక్కువ ధరతో కరెంటును కొనాలి, మనం ఉత్పత్తి చేసేది కూడా తక్కువ ధరకు ఉత్పత్తి చేయాలి. ఎక్కడా కూడా తెఫ్ట్ లేకుండా, ఎక్కడికక్కడ టెక్నికల్ లాసెస్‌ని తగ్గించి, వినియోగదారుడికి సరసమైన ధరకు విద్యుత్‌ను అందించాలనేది మా ప్రభుత్వం యొక్క

ఉద్దేశం. దానికి ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా రోల్ బ్యాక్ గురించి మాట్లాడారు. నాకు ఒక్కోసారి ఆశ్చర్యమేస్తోంది. రోల్ బ్యాక్ గురించి మాట్లాడుతున్న వ్యక్తులు 2004 కంటే ముందు రాజశేఖరరెడ్డి గారు కూడా ఇదే మాటను వాడారు. బయట కూడా ఇదే చెప్పారు. నా ప్రభుత్వం వస్తూనే కరెంట్ ఛార్జీలను రోల్ బ్యాక్ చేస్తానని చెప్పి 2004 తర్వాత ఏమైయ్యిందని అడుగుతున్నాను. అంతకు ముందు తొమ్మిది గంటలు వ్యవసాయానికి కరెంట్‌ను ఇచ్చే పరిస్థితి నుండి ఏడు గంటలకు తగ్గించి రెండు గంటలు పొదుపు చేసుకొని దాని ద్వారా ఏదో సబ్సిడీనిచ్చామని గొప్పలు చెప్పుకున్నారు తప్ప, వీళ్లు పెద్దగా ఇచ్చింది ఏమి లేదు.

...

వీళ్ల హయాంలో కరెంటు సంస్కరణలు చేసింది కూడా చాలా తక్కువేనని నేను మీకు తెలియజేస్తున్నాను. కొత్తగా ఒక ఎమ్మెల్యే సభకు వచ్చారు. ఇంకా పూర్తిగా తెలియనట్టుగా ఉంది. పి.పి.ఏ.ల గురించి మాట్లాడుతున్నారు. గౌతమ్ రెడ్డి గారు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూర్ నియోజకవర్గం నుంచి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరఫున కొత్తగా ఎమ్మెల్యేగా సభకు వచ్చారు. ఉన్నత విద్యనభ్యసించి ఎమ్మెల్యేగా ఎన్నికైనారు కానీ, ఇంకా చదువుకోవాల్సింది చాలా ఉంది.

అధ్యక్షా, శ్రీ గౌతమ్ రెడ్డి గారు పి.పి.ఏ.ల గురించి మాట్లాడారు. పి.పి.ఏ.ల విషయానికొస్తే, 2004వ సంవత్సరానికంటే ముందు మొత్తం 999 మెగావాట్ల విద్యుత్‌ను ఆరోజున ఇవ్వడం జరిగింది. ఆనాడు పి.పి.ఏ.లను చాలా సందర్భాల్లో చర్చించిన తరువాత ఒక పద్ధతి ప్రకారం ఇవ్వడం జరిగింది. వీళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత చేసింది చాలా మంది సభ్యులకు ఇక్కడ గానీ, రాష్ట్ర ప్రజానీకం గానీ మరచిపోయి ఉండొచ్చు. మొత్తం పి.పి.ఏ.లను సమీక్ష చేస్తామని వీళ్లు అధికారంలో ఉన్నప్పుడు చెప్పారు. అందు నిమిత్తం రోశయ్య కమిటీని ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ, ఆ రోశయ్య కమిటీ ఒకసారి కూడా కూర్చొని మాట్లాడలేదు. మధ్యలో ఏమి జరిగిందో కూడా తెలియదు. కానీ, పి.పి.ఏ.లను మాత్రం మార్చలేదు. అదే విధంగా పి.పి.ఏ.లను ఆనాటి ప్రభుత్వం తగ్గించలేదు. ఆ పి.పి.ఏ.లు అట్లాగే కొనసాగే పరిస్థితికి వచ్చింది. అది ఆ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన ఘనకార్యం. వీళ్లు గొప్పగా చెప్పుకునే ఆ నాయకుడు వ్యవహరించిన తీరు అని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, 2004వ సంవత్సరం తరువాత 2,500 మెగావాట్ల విద్యుత్‌ను వీళ్లిచ్చారు. ఆనాడు కూడా గ్యాస్ కొరత ఉండేది. ఓల్డ్ పి.పి.ఏ.లకు 500 మెగావాట్ల విద్యుత్‌కు సరిపడ గ్యాస్ వచ్చేది. మిగిలిన దానికి గ్యాస్ వచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ విషయాన్ని కూడా మనం గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. ఆ విషయం తెలియకుండా, ఈరోజున గ్యాస్ వస్తోంది, గ్యాస్ వస్తే

మళ్లీ కరెంటు కష్టాలొస్తాయి, ఉత్పత్తి నిలిచిపోతుందనే విధంగా అవగాహన లేకుండా ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. 2008వ సంవత్సరంలో, ఆనాడు కేంద్రంలో యు.పి.ఏ.1 ప్రభుత్వం ప్రజలకు చాలా హామీలిచ్చి మీరు పి.పి.ఏలను ఏర్పాటుచేసుకోండి, మీకు గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుందంటే చాలా మంది ముందుకు వచ్చి 4,160 మెగావాట్ల విద్యుత్ కోసం గ్యాస్ బేస్డ్ యూనిట్స్‌నన్నింటిని ఓపెన్ చేశారు. తీరా చూస్తే, వాటికి కూడా గ్యాస్ లేదు. ఒరిజినల్‌గా నేను ఇంతకు ముందు చెప్పిందేమిటంటే దగ్గరదగ్గరగా 2,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి 2004వ సంవత్సరం తరువాత జరిగింది. అంతకుముందు వచ్చింది 999 మెగావాట్ల విద్యుత్ లేదా ఒక వెయ్యి మెగావాట్ల విద్యుత్ అనుకుంటే, మొత్తం కలిపి ఏడు వేల మెగావాట్ల విద్యుత్‌కు గాను కేవలం 500 మెగావాట్ల విద్యుత్‌కు సరిపడ గ్యాస్ లభ్యమైంది. మిగిలిన యూనిట్లన్నీ గ్యాస్ కొరత కారణంగా Non suffered assetsగా మారే పరిస్థితికి వచ్చింది. ఆ విధంగా ఆనాటి ప్రభుత్వం దూరదృష్టి లేకుండా వ్యవహరించిందని నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు ప్రతిపక్షపార్టీ సభ్యులు గానీ, ప్రతిపక్షనాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు గానీ మాట్లాడేటప్పుడు ఒకే విషయాన్ని ప్రస్తావించారు. కోల్ ధర తగ్గిపోయిందని చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ ధర తగ్గిందని, కరెంటు చార్జీలు ఎందుకు పెంచుతున్నారనే విధంగా వారు మాట్లాడటం జరిగింది. కానీ, నా దగ్గర అందుకు సంబంధించిన లెక్కలన్నీ ఉన్నాయి. అన్ని వాస్తవాలూ తెలుసుకునే మళ్లీ ప్రతిపక్షం వాళ్లు వాకౌట్ చేసి సభ నుంచి బయటకు వెళ్లిపోయే పరిస్థితికి వచ్చారు. నా దగ్గర చాలా వివరాలున్నాయి. ఆ వివరాల గురించి సభకు వివరించదలిచాను.

అధ్యక్షా, 2004-05వ సంవత్సరంలో మహానది కోల్‌ఫీల్డ్‌లో మెట్రిక్ టన్ను బొగ్గు ధర రూ.585/- లు ఉంటే, ఈనాడు అదే బొగ్గు మెట్రిక్ టన్ను రూ.1,068/- లకు పెరిగింది. అదే సింగరేణి కాలరీస్‌లో బొగ్గు మెట్రిక్‌టన్ను రూ.851/- లు ఉండేది. 2005-06వ సంవత్సరంలో మహానది కోల్‌ఫీల్డ్‌లో రూ.667/- లు మెట్రిక్ టన్ను బొగ్గు ధర ఉండగా, సింగరేణి కాలరీస్ నందు రూ.845/- లు ఉండేది. 2006-07వ సంవత్సరంలో మహానది కోల్ ఫీల్డ్ నందు మెట్రిక్ టన్ను బొగ్గు ధర రూ.599/- లు ఉండగా, సింగరేణి కాలరీస్ నందు రూ.847/- లు ఉండేది. 2007-08వ సంవత్సరంలో మెట్రిక్ టన్ను బొగ్గు ధర రూ. 669/- లు మహానది కోల్‌ఫీల్డ్ నందు ఉండగా, రూ. 910/- లు సింగరేణి కాలరీస్ నందు ధర ఉండేది. 2008-09వ సంవత్సరంలో మహానది కోల్‌ఫీల్డ్ నందు మెట్రిక్ టన్ను బొగ్గు ధర రూ. 705/- లు ఉండగా, సింగరేణి కాలరీస్ నందు రూ.910/- లు ఉండేది. ఆ రేటు 2013-14వ సంవత్సరంలో మహానది కోల్‌ఫీల్డ్ నందు మెట్రిక్ టన్ను బొగ్గు ధర రూ. 1,017/- లు ఉండగా, సింగరేణి కాలరీస్ నందు రూ. 1,064/- లు. అదే విధంగా 2014-15వ సంవత్సరంలో మహానది కోల్‌ఫీల్డ్ నందు మెట్రిక్ టన్ను బొగ్గు

ధర రూ. 1,068/- లు కాగా, సింగరేణి కాలరీస్ నందు రూ.1,064/- లు మెట్రిక్ టన్ను బొగ్గు ధర ఉండేది. అంటే ప్రతి సంవత్సరం స్టడీగా పెరిగిందే కానీ ఎక్కడ తగ్గిన దాఖలాలు లేవు.

అధ్యక్షా, కోల్ ట్రాన్స్‌పోర్టేషన్ ధరలు కూడా పెరిగాయి. 2004-05లో విజయవాడకు మహానది కోల్‌ఫీల్డ్ నుండి కోల్ ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు రూ.716/- లు ఖర్చు చేస్తే, ఈనాడు ఆ ధర రూ.1,554/- లు మెట్రిక్ టన్ను బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ కొరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ విధంగా 117% మేరకు కోల్ ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పెరిగాయి. ఆర్.టి.పి.పి.కి వచ్చే కోల్ రూ.561/- ల నుంచి రూ.1,288/- లకు పెరిగింది. అక్కడ 125% మేరకు కోల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంక్రీజ్ అయింది. ఇలాంటివన్ని చూసినప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఇప్పుడు ల్యాండింగ్ కాస్ట్ విషయంలోకొస్తే, మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి మనకు విజయవాడకు వచ్చేది మెట్రిక్ టన్ను బొగ్గు ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు రూ.1,304/- లు 2004వ సంవత్సరంలో ఉండగా, 2015వ సంవత్సరానికి వచ్చేసరికి రూ.2,622/- లకు పెరిగింది. అదే విధంగా సింగరేణి కాలరీస్ నుంచి వై.ఎస్.ఆర్.కడప జిల్లాలోని ముద్దనూరులోని ఆర్.టి.పి.పి.కి వచ్చే బొగ్గు మెట్రిక్ టన్నుకు రూ.1,412/- లు 2004వ సంవత్సరంలో ఉండగా ఇప్పుడు రూ. 2,332/- లకు పెరిగింది. అంటే, వీళ్లు ఎక్కడ కూడా వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేయలేదు. ఆర్గ్యుమెంట్ చేసే ప్రసక్తే వాళ్లకు ఎక్కడా కల్గలేదు. అందుకే ఈ విషయాలను వాస్తవ పరిస్థితులను సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొన్నీ మధ్య విశాఖపట్టణానికి హుద్ హుద్ తుఫాన్ వల్ల తీవ్ర నష్టం జరిగింది. కరెంటు విషయానికొస్తే పెద్దయెత్తున నష్టం వాటిల్లింది. 400/220 కె.వి. సబ్ స్టేషన్ ఒకటి హుద్ హుద్ తుఫాన్ వల్ల నష్టపోయింది. 220 కె.వి. సబ్ స్టేషన్స్ మొత్తం 8 పోయాయి. 132 కె.వి. సబ్ స్టేషన్స్ 24 హుద్ హుద్ వల్ల డ్యామేజ్ అయ్యాయి. 33 కె.వి. సబ్ స్టేషన్స్ 324 డ్యామేజ్ అయినాయి. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ మొత్తం 24,993 కాగా, 80,000 కరెంటు పోల్స్ హుద్ హుద్ తుఫాన్ వల్ల పడిపోయి డ్యామేజ్ జరిగింది. అదే విధంగా number of service connection దెబ్బతిన్నాయి. సుమారు 25 లక్షల సర్వీస్ కనెక్షన్స్ దెబ్బతింటే, మూడు రోజుల నుంచి ఐదు రోజుల లోపల, మాగ్జిమమ్ పదిహేను రోజుల లోపల 15 వేల సిబ్బందిని ఏర్పాటుచేసి పూర్తిగా రెక్టిఫై చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కింది. ఈ సందర్భంగా సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, వీళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాల్లో 87 హెచ్.పి. టవర్స్ ఒకసారి కుప్పకూలితే, రెక్టిఫై చేయడానికి 21 రోజుల సమయం పట్టింది. ఒక చిన్న పని చేయడానికి ఎంత సమయం ఆనాడు పట్టిందో ఇదొక ఉదాహరణగా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఆనాడు మా పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎంత విద్యుత్ అవసరమో అంత విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది. ఇందాకే నేను అంకెను చెప్పడం జరిగింది. మళ్లీ వాటి జోలికి పోవాల్సిన పరిస్థితి లేదు. అన్ని విధాలుగా ఆలోచించి 1999వ సంవత్సరం నుంచి 2001వ సంవత్సరం మధ్య కాలంలో ప్రపంచ బ్యాంక్ ఒక మిలియన్ డాలర్ రుణం క్రింద ఇచ్చింది. అందులో సాఫ్ట్ లోన్ క్రింద 5% వడ్డీ తో ఇవ్వడం జరిగింది. డి.ఎఫ్.ఐ.డి. క్రింద వంద కోట్లు రాగా అందులో కూడా పూర్తిగా గ్రాంట్ క్రింద తీసుకురావడం జరిగింది. ఇప్పుడు జైకాగా పిలువబడే ఓ.ఇ.సి.ఎఫ్. నుంచైతే సాఫ్ట్ లోన్ క్రింద 1.30% ఇంట్రెస్ట్‌తో రూ.300.00 కోట్లు రావడం జరిగింది. అదే విధంగా భారత ప్రభుత్వం ఎ.పి.డి.ఆర్.పి. క్రింద రూ.200.00 కోట్లు ఇచ్చారు. ఆ మొత్తం పూర్తిగా గ్రాంట్ క్రింద ఇచ్చే పరిస్థితి ఉండేది. అంటే ఆరోజున మేం చేసిన పనుల వల్ల కొంత వరకు విద్యుత్ సంస్థలకు లాభాలొచ్చాయి. అయితే వీళ్లు చేసిన పనులు ఎంత దారుణంగా ఉన్నాయంటే, చెప్పనలవికావు. ఇందాక నేను చెప్పిన వాస్తవాలు కాకుండా, ఈనాడు డిస్కమ్స్ అన్నీ క్యుములేటివ్ లాస్ వచ్చిన కారణంగా ఆ మొత్తం రూ. 17,200.00 కోట్లు ఉంది. ఈరోజున Financial Restructuring Plan కొరకు పోయినట్లైతే అన్నింటిని bailout చేయాలంటే చాలా కష్టం. ఒక ప్యాకేజీ క్రింద తీసుకున్నట్లైతే ప్రతి సంవత్సరం రూ.1,100.00 కోట్లు అదనంగా ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఆరోజున మిగులు బడ్జెట్‌తో పాటు మిగులు కరెంటుతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అప్పగిస్తే, ఈరోజున రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి, రాష్ట్రాన్ని అప్రతిష్టపాలుచేయడం వల్ల అన్నింటినీ మనం మళ్లీ restructuring చేసుకునే పరిస్థితికి వచ్చాం. అప్పులపైన ఇంట్రెస్ట్‌ను చెల్లిస్తూ, మళ్లీ అదనంగా సంపాదించి ఆ ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చే పరిస్థితి ప్రస్తుతం నెలకొని ఉంది. రాష్ట్ర విభజన కారణంగా మన రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులు కూడా మీకు తెలుసు.

అధ్యక్షా, డిస్కమ్స్ ద్వారా ఈ నెలలో సుమారుగా 150 మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను రాష్ట్రవ్యాప్తంగా వినియోగించడం జరిగింది. ఇది చాలా ఎక్కువ. అంటే రోజు రోజుకు కరెంటు వినియోగం పెరుగుతోంది. కాబట్టి దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవల్సిన అవసరముంది. రోజుకు 150 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగినా, నెలకు దగ్గరదగ్గర 6,750 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించే పరిస్థితికి మనం రావడం జరిగింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ఇదొక రికార్డ్.

అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం విద్యుత్ చార్జీలను కొద్ది మొత్తంలో పెంచక తప్పలేదు. ఏ మాత్రం వెసులుబాటుంటే ఆ కొద్ది మొత్తం కూడా పెంచే పరిస్థితి ఉండేది కాదు. అయితే విద్యుత్ సరఫరా విషయంలో మాత్రం ఎక్కడ కూడా కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. నేను పదే పదే ఆ విషయమే చెప్పాను. ఈరోజున కేవలం 14% వినియోగదారులకు మాత్రమే విద్యుత్ చార్జీల పెంపు వర్తిస్తుంది. తద్వారా రాష్ట్రానికి రూ.940.00 కోట్ల మేరకు ఆదాయం సమకూరుతుంది. నాణ్యమైన విద్యుత్‌ను, రిలయబుల్ కరెంటును వినియోగదారులకు

అందివ్వాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం ముందుకుపోతోంది. అదే విధంగా వినియోగదారులకు మెరుగైన సేవలనందించాల్సిన అవసరముంది. అందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో రాబోయే ఐదు సంవత్సరాల్లో విద్యుత్ సరఫరా 24X7 కార్యక్రమం క్రింద దగ్గరదగ్గర రూ. 54,332.00 కోట్లు ఖర్చు చేసి, భారత ప్రభుత్వం రూ.15,718.00 కోట్లు గ్రాంట్ క్రింద రాష్ట్రానికి ఇవ్వడానికి ఒప్పుకుంది. మిగితావన్నీ చూస్తే, మనకుండే అవసరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీ గానీ, ఈ.ఆర్.సి.గానీ, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ గానీ, బ్యాంకులు గానీ, ఇంటర్నేషనల్ ఏజెన్సీస్ గానీ, అన్నింటినీ పోగు చేసుకుని కాస్ట్ ఎఫెక్టివ్‌తో లోన్ తీసుకుని వచ్చి, తక్కువ వడ్డీతో ఎక్కడ నుండి లోన్ వస్తే అక్కడి నుండి రుణాన్ని తీసుకుని వచ్చి రాష్ట్రంలో ఎప్పుడు కూడా కరెంటు కొరత లేకుండా చేయడానికి గాను ఈ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

...

వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నూటికి నూరుపాళ్లు సరఫరా చేస్తామని రైతులందరికీ హామీ ఇస్తున్నాను. ఇళ్లకు గానీ, పరిశ్రమలకు గానీ, వాణిజ్యావసరాలకు గానీ, ఎక్కడా విద్యుత్ లోటు లేకుండా చేసే బాధ్యత ఈప్రభుత్వం తీసుకుంటోంది. నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తాం. మెరుగైన సేవలందిస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఎనర్జీ సేవింగ్ చేయాల్సి ఉంది. మనం ఒక యూనిట్ విద్యుత్‌ను ఆదా చేయగలిగితే, రెండు యూనిట్ల విద్యుత్‌ను తయారుచేసినట్లౌతుంది. దీనివలన పర్యావరణం కూడా బ్యాలెన్స్ చేసిన పరిస్థితి వస్తుంది. రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ పిలుపు ఇస్తున్నాను. విద్యుత్‌ను పొదుపు చేయండి. విద్యుత్‌ను ఆదాచేసే సేవింగ్ డివైజెస్ (ఆదాచేసే విద్యుత్ పరికరాలు) వాడండి. అందులో ఎల్ఈడీ బల్బ్‌ల వినియోగం ఒకటి. ఇప్పుడే గౌరవసభ్యులు రాజు గారు అడిగారు విశాఖపట్నంలో వాడుతున్నారన్నారు. అది కరెక్ట్ కాదు. విశాఖపట్నంలో వీధి లైట్స్ పెట్టాం. అనంతపురం , గుంటూరు , శ్రీకాకుళం జిల్లాలలోని గృహ విద్యుత్ వినియోగదారులకు ఎల్ఈడీ బల్బులిచ్చాం. అదేవిధంగా విశాఖపట్నంలో కూడా త్వరలో ఇస్తాం. 2015-16వ సంవత్సరానికల్లా మీ జిల్లాలో ప్రతిఒక్క ఇంటికీ ఎల్ఈడీ బల్బులు ఇచ్చే ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇస్తున్నాను.

మరోప్రక్క పరిశ్రమల గురించి చెప్పారు. నేను మాట్లాడతాను. ఏమాత్రం న్యాయం ఉన్నా ఆ పరిశ్రమను రివైజ్ చేయాలనుకుంటే అందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఎనర్జీ పొదుపు ఎంత అవసరమో విద్యుత్ నష్టాల్ని కూడా నివారించుకోవలిసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలోనే ఒక మంచి రాష్ట్రంగా తయారౌతుంది. ఎక్కడా విద్యుత్ చౌర్యం లేదు. శ్రీకాకుళం నుండి పశ్చిమగోదావరి జిల్లా వరకు ఏదైతే, విశాఖపట్నం హెడ్‌క్వార్టర్‌గా ఈస్టరన్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఉందో వారు చాలాచేస్తారు.

దేశంలోనే విద్యుత్ చౌర్యంలో కానీ, టెక్నికల్ లాసెస్‌లో కాని లోయస్ట్ ఇన్ ది కంట్రీగా ఉంది. అందుకు నేను గర్వపడుతున్నాను. మనస్ఫూర్తిగా వారందరికీ అభినందనలు తెలియజేసుకుంటున్నాను. మిగిలిన తిరుపతి డివిజన్‌లో చిన్నచిన్న లోపాలున్నాయి అక్కడ కూడా మనం మోటివేట్ చేయాల్సిన అవసరం ఉంది. మోటివేట్‌చేసి విద్యుత్ చౌర్యాన్ని పూర్తిగా నివారించగలిగితే మనకు ఎంతో ఆదా అవుతుంది. ఇంకొక నాలుగైదు శాతం తగ్గిపోయే పరిస్థితి వస్తుంది. విద్యుత్ చౌర్యం విషయంలో చూస్తే ఈరోజు 11.05శాతంతో ఫిబ్రవరి నెలలో మన రాష్ట్రం ఉంది. మనకంటే ముందున్న కేరళ తప్ప మరే రాష్ట్రం లేదు. ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడా కూడా కమర్షియల్ లాసెస్ లేకుండా, దొంగతనం లేకుండా, మనం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యుత్ ధరలు పెరగకుండా ఉండాలంటే, మీరు కూడా సహకరించాలి. మీ పక్కనున్న వారెవరు తప్పు చేసినా దానివల్ల మీకే నష్టం వస్తుంది. కాబట్టి పూర్తిగా సహకరించమని వారిని కూడా కోరుతున్నాను.

రెండవది టెక్నికల్ లాసెస్, లైన్ లాసెస్ వస్తున్నాయి. 133, 440 కేవీస్, 220, 11కేవీస్ గానీ, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ, ఇవన్నీ వస్తాయి. వీటన్నింటినీ వర్కౌట్ చేస్తున్నాం. కన్సల్‌టెంట్స్‌ను పెట్టుకున్నాం. అవసరమైతే కాస్ట్ ఎఫెక్టివ్‌గా మనం రూ.10ల కాస్ట్ ఎనర్జీ సేవింగ్స్‌కు రూ.20.00లు ఖర్చు చేయలేం. రూ.10.00ల ఎనర్జీ సేవింగ్‌కు రూ.5.00లు ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ ఎనర్జీ సేవ్ చేస్తూ, టెక్నికల్ లాసెస్ పూర్తిగా అరికట్టి, కమర్షియల్ లాసెస్‌ను అరికట్టి మిగులు కరెంట్ ఉత్పత్తి చేసి ఈరాష్ట్రంలో శాశ్వతంగా కరెంట్ కొరత లేకుండా, ఎవరన్నా కంపెనీలు పెట్టాలన్నా, విద్యుత్ వినియోగం చేయాలన్నా నూటికి నూరు శాతం రిలయబుల్ కరెంట్ ఇవ్వాలనేది ఈరాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం. తప్పకుండా ఈ లక్ష్యసాధనలో ముందుకు పోదాం. ఒకప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన ప్రభుత్వం మళ్లీ ఈ సంస్కరణలను అన్ని విధాల ముందుకు తీసుకుపోయి అన్ని విధాలుగా పేదవానికి న్యాయం జరగాలి, వినియోగదారునికి న్యాయం జరగాలి. అదే తెలుగుదేశంపార్టీ ఆశయం. అది సాధించేవరకు ముందుకు పోతామని మరొక్కసారి రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఏ పరిస్థితుల్లో చేశామనేది మీరు అర్థం చేసుకోండి. ఒకప్రక్క సంక్షేమానికి, మరోప్రక్క అభివృద్ధికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది. ఈరెండూ జరగాలంటే పవర్ అనేది చాలా క్రూషియల్. పవర్ సెక్టార్‌కు చాలా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా ప్రాధాన్యతనిచ్చి ముందుకు పోతున్నాం కాబట్టి పూర్తిగా సహకరించమని రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరినీ, ప్రతిఒక్క వినియోగదారున్ని కోరుతున్నాను. ఈరోజు మేము చేసే పనిని ప్రతిఒక్కరూ ఆలోచించి నిండుమనసుతో సహకరించమని మరొక్కసారి అందరికీ విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

MR.SPEAKER: Now, let us take up the Demands.

Yes, Minister for Agriculture, Agri – processing, Marketing and Warehousing, Animal Husbandry and Fisheries.

SRI PRATHIPATI PULLA RAO (Minister for Agriculture, Agri – processing, Marketing and Warehousing, Animal Husbandry and Fisheries): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7,361,81,17,000/- under Demand No. XXVII(27) – Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs.1038,80,65,000/- under Demand No. XXVIII(28) – Animal Husbandry and Fisheries".

SRI PALLE RAGHUNATHA REDDY: (Minister for Information & Public Relations, Information Technology & Communications, NRI Affairs, Telugu Language & Culture and Minority Welfare & Empowerment): On behalf of Minister for Environment and Forests, Science and Technology and Co-operation, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.120,49,75,000/- under Demand No. XXX (30) – Co-operation".

SMT PARITALA SUNITHAMMA (Minister for Price Monitoring, Consumer Affairs, Food and Civil Supplies): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2,513,58,64,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration".

SRI PALLE RAGHUNATHA REDDY: (Minister for Information & Public Relations, Information Technology & Communications, NRI Affairs, Telugu Language & Culture and Minority Welfare & Empowerment): On behalf of Minister for Human Resources Development, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14,962,22,85,000/- under Demand No. XII (12) – School Education".

"That the Government be granted a sum not exceeding Rs.2,666,91,04,000/- under Demand No. XIII (13) – Higher Education".

"That the Government be granted a sum not exceeding Rs.743,26,95,000/- under Demand No. XIV (14) – Technical Education".

SRI KINJARAPU ATCHANNAIDU (Minister for Labour and Employment, Factories, Youth and Sports, Skill Development and Entrepreneurship) I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.107,31,16,000/- under Demand No. XV (15) – Sports and Youth Services".

SRI KAMINENI SRINIVAS (Minister for Health and Medical Education) I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5,728,22,93,000/- under Demand No. XVI (16) – Medical and Health".

MR.SPEAKER: All the Demands are moved. Cut Motion Nos.81 to 136 are deemed to have been moved.

**(Ref. Annexure 1)**

Now, the House is adjourned to meet again at 9.00AM on tomorrow.

(The House then adjourned at 2.48 P.M to meet again at 9.00 a.m. on Wednesday, the 25th March 2015.)

* * *